PUBLISHED SIMULTANEOUSLY FROM VISAKHAPATNAM & HYDERABAD



ఆంధ్రపత్రిక

FOUNDER DESODDHARAKA K NAGESWARA RAO

ANDHRA PATRIKA Regd. H/VJ No 49 విజయవాడ — మంగళవారం — 15-4-86 — సంపుటం : 73 — సంచిక : 13 — పుటలు : 8 — వెల : 70 పైసలు — + + +

ఉదయం

32/185



50 మంది ప్రాణాలు తీసిన కుంభ దేహ; మరో 40 మందికి గాయాలు

హరిద్వార్, ఏప్రిల్ 14 ఇప్పటి పంజాబ్ ప్రాంతంలో ఈ ఉదయం జరిగిన తొక్కిసలాటలో కనీసం 50 మంది యాత్రికులు చనిపోయారు వారిలో కనీసం 36గురు మహిళలు కూడా ఉన్నారు. వీరుగాక మరో 40 మందికి పైగా తీవ్రగాయాలు తగిలాయి రమారమి 20 లక్షలమంది యాత్రికులు పవిత్ర గంగానదిలో మహాకుంభ పండర్వంగా స్నానాలకు వెళ్ళే సమయంలో ఈ తొక్కిసలాట జరిగింది

ఈ విషాద సంఘటనలో చనిపోయిన వారి సంఖ్య చాలా ఎక్కువ లని అనధికార వర్గాలు చెప్తున్నాయి. లక్షలాది యాత్రికులు మహాకుంభ పర్వదిన పండర్వంగా గంగానదిలో పుణ్యస్నానం చేయుటకు వెడుతుండగా ఈ దుర్ఘటన జరిగింది.

ముఖ్యస్నాన ఘట్టమైన హర్‌కీపౌరీలో బ్రహ్మకుండ్ దగ్గర స్వల్పంగా తొక్కిసలాట జరిగింది.

స్థానిక ఆస్పత్రుల్లోని వైద్యులు ప్రాణాపాయస్థితి నుంచి తప్పించే మందులు పెథిడిన్ అమర్చిన అంబులెన్సు వైద్య అత్యవసర వర్తమానాలు పంపారు

అధికారిక వర్గాల కథనం ప్రకారం 50 మంది దాకా చనిపోయారని చెప్తున్నా. అనధికార వర్గాల ప్రకారం చనిపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందనుకుంటున్నారు ఆస్పత్రికి వెళ్ళే ముందు మేలా అధికారి శ్రీ ఎ కె మిశ్రా పి టి ఐ తో మాట్లాడుతూ తొక్కిసలాటలో కొంత మంది ప్రజలు చనిపోయారని తయపడుతున్నామని, వివరాలు ఇంకా అందవలసి ఉందని చెప్పారు

సెథిడిన్ అమర్చిన అంబులెన్సులు, మైకులు అమర్చిన పోలీసు జీపులు, తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి వెంటనే వెళ్ళాయి

పోలీసులు మైకుల్లో వీధులవెంట వెడుతూ వారికి దారి ఇవ్వమంటూ ప్రకటన చేశారు గాయపడినవారి ప్రాణరక్షణకై మందులు తక్షణమే పంపాలంటూ ఆస్పత్రివర్గాలు కంట్రోల్ టవర్‌కు చెప్పటానికి అదేపనిగా ప్రయత్నం చేస్తున్నాయి.

చనిపోయిన వారిలో పిల్లలుకూడ ఉన్నారు తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని పోలీసులు కాపలాకాస్తూ జన ప్రవాహాన్ని క్రమబద్ధం చేస్తున్నారు

వాలా మృతదేహాలు గుర్తించడం కోసం హర్‌మిలాప్ ప్రభుత్వఆస్పత్రిలో ఉన్నాయి.

ప్రభుత్వ, పోలీసు ఉన్నతాధికారులు ప్రమాదస్థలికి, ఆస్పత్రికి వెంటనే తరలి వెళ్ళారు, ఆస్పత్రివర్గాల కథనంప్రకారం 40 మందికిపైగా గాయాలు తగిలాయని, వారిలో కొందరిస్థితి ప్రమాదంగాఉందని తెలిసింది.

తొక్కిసలాటలో చనిపోయిన 50 మందిలో కనీసం 25 మందిని వారి బంధువులు గుర్తించారని హర్‌మిలాప్ ఆస్పత్రి అత్యవసర వైద్య అధికారి శ్రీ కె ఎల్. షా చెప్పారు

తొక్కిసలాటలో గాయపడి, చికిత్స పొందుతున్న ఆస్పత్రివద్ద ప్రజలు ఎక్కువగా గుమిగూడడంలో చికిత్స చేస్తున్న వైద్యులకు మొదట్లో కొన్ని సమస్యలు ఎదురయ్యాయని ఆయన చెప్పారు

ఈ తొక్కిసలాటలో చనిపోయిన వ్యక్తుల సమీప బంధువులకు రూ 20 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది గాయపడిన ఒక్కొక్కరికి రు 5 వేలు చొప్పున ఇస్తారని అధికార ప్రకటనద్వారా తెలిసింది.

46 గురు యాత్రికులు చనిపోయారని 33 మందికి తొక్కిసలాటలో గాయాలుతగిలాయని. గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వీర్‌బహదూర్‌సింగ్ జరిగినసంఘటన పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు, మేలా సందర్భంగా అన్నిరకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నా తొక్కిసలాట జరగిదంపట్ల ఆయన తీవ్రవ్యథ చెందారు.

కనికరమే లేని కేంద్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 రాష్ట్రంలో దుర్భిక్ష నివారణకు సహాయాన్ని అర్థిస్తూ చేసిన విన్నపాలను కేంద్రం పెడచెవిని పెడుతున్నా, ప్రజలు దుర్భిక్షం గురించి మరిచిపోయేలా రాష్ట్రప్రభుత్వం చర్యలు గైకొంటుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి కేంద్రానికి రెండు వినతిపత్రాలు సమర్పించిందనీ, ప్రధాని దుర్భిక్ష ప్రాంతాలలో గంట, రెండు గంటలు ఎర్రబస్సులో పర్యటించవలసిందిగా ఈ నెల 8వ తేదీన పెలెక్స్ సందేశం పంపినా, దాని ఆలనా పాలనా లేదని శ్రీ రామారావు తమ నివాసంలో నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు

రాష్ట్రం అసాధారణ దుర్భిక్షాన్ని ఎదుర్కొంటోందని కేంద్రానికి పదే పదే చెప్పినా, కేంద్రం తోడ్పడాలనుకు విచారం, అసంతృప్తి వ్యక్తం చేశారు.

1979 నుండి రాష్ట్రం దుర్భిక్షాన్ని ఎదుర్కొంటోందని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ బూటాసింగ్‌కు స్పష్టం చేశామని ఆయన చెప్పారు.

ఇటీవల ప్రధాని వచ్చినపుడు కూడా మనవాదాలు చెప్పాం

ప్రధాని ఈనెల 11న విశాఖ కార్యక్రమం పెట్టుకున్నప్పుడు ఒకటి, రెండు గంటలు దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించవలసిందిగా కోరినా, ప్రధాని కార్యక్రమంలో చేర్చలేదని ముఖ్యమంత్రి అన్నారు

ప్రధాని సందర్శించిన గిరిజన ప్రాంతాలుకూడా దుర్భిక్షానికి గురైనవి అక్కడ మంచినీటి ఎద్దడి ఆయన చూశారు చెట్లు ఎండిపోయాయని ఆయన అన్నారు, అయినా మనకు ఏమీ యివ్వలేదు. కర్నాటకకు రు. 50 కోట్లు ప్రకటించారు రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం పాతరవేయక పోవడం విచారం కలిగించింది దేశ జనాభా 70 కోట్లలో మనం కూడా వున్నాం వాడు మగాడు విని, మనకు సహాయం అందజేయాలి కానీ అలాజరగలేదు, అని శ్రీ రామారావు అన్నారు

రాష్ట్రంఇంతకడువు పరిస్థితిఎదుర్కొంటున్నప్పుడు కేంద్రంసహాయం చేయాలి శ్రీ రాజీవ్ ఒక గొప్పదేశానికి ప్రధాని దుర్భిక్షం ప్రధాన సమస్య వారినుంచి ఎంతో ఆశించాము, దుర్భిక్ష ప్రాంతాలు చూపించే అవకాశం మాకు కలిగించలేదు. అని ఆయన విచారం వ్యక్తం చేశారు

మార్చి నుండి జూన్ వరకు దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కోగానికి 326 కోట్ల రూపాయలు అవసరమని మేమువమర్పించిన రెండవ మహజరులో విన్నవించినా కేంద్ర బృందం ఇంతవరకు రాష్ట్ర పర్యటనకు రాలేదు. ఈ నెల 11న హుడా దుర్భిక్ష నివారణకు సహాయం చేయాలని ప్రధానికి మరో మహజరు సమర్పించడం జరిగింది అని ముఖ్యమంత్రి చెప్పారు

ఇందులో రాజకీయం వుందని మీరు భావిస్తున్నారా అని అడగ్గా "ఏదోవుంది" మనరాష్ట్రం విషయంలో ఇలా ఎందుకు జరుగుతుందా అనిఅనిపిస్తోంది, గుజరాత్ కర్నాటక పట్ల ఒకరీతి, మనపట్ల మరో రీతిగా కేంద్రం వ్యవహరిస్తోందా అని ఆయన అన్నారు

ఇదిలా వుండగా కేంద్రమంత్రులు రాష్ట్రంలోపర్యటిస్తూ,రాష్ట్రప్రభుత్వంపై నిందా ప్రచారానికి దిగడాన్ని శ్రీ రామారావు తీవ్రంగా విమర్శించాడు

రాష్ట్రంపట్ల కేంద్రం అనుసరిస్తున్న విధానం గురించి ప్రజలకు స్పష్టం చేయవలసి వుందని ఆయ అన్నారు.

ఏదిఏమైనా దుర్భిక్షాన్ని రాష్ట్ర ప్రభుత్వం తగుచర్యలు తీసుకుంటుందన్నారు.

స్వెట్లానా మనస్సు మళ్లీ మారిందా?

జోసెఫ్ స్టాలిన్ కుమార్తె స్వెట్లానా అల్లిలుయేవా 1967లో పాశ్చాత్య దేశాలకి మారిపోయి ఒక సంచలనం సృష్టించారు

1984లో ఆమె తిరిగి రష్యా దేశానికి వెళ్ళిపోయారు పాశ్చాత్య దేశాలలో తమకి కావలిసినంత స్వేచ్ఛ లేదంటూ, ఆమె తమ స్వంత రాష్ట్రమయిన జార్జియా రాజధాని టిబిలిసీలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఆమెతోటాటు ఇద్దరు సంతానమూకూడా ఈ నగరంలోనే ఉంటున్నారు.

ఇటీవలే శ్రీమతి స్వెట్లానా అల్లిలుయేవా మళ్ళీ అమెరికాకి వెళ్ళిపోదామని అనుకుంటున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి

ఆమె కుమార్తె ఓల్గా ఇంగ్లాండులో ఒక స్కూలులో చేరేందుకు అనుమతి కోరవడింది ఓల్గా 1982-84 కాలంలో ఒక క్వేకర్ క్రయిస్తవ కాలేజిలో చదువుకుంది

ఓల్గా తన చదువుకి స్కూలుకి మెడ చుట్టూ పెద్ద స్కార్ఫ్ వేసుకుని వెళ్ళి టీచరులకి చిరాకు కలిగించేది

ఎన్‌కౌంటర్ల కేసుపై మేజిస్ట్రేట్ దర్యాప్తు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 ఆంధ్రప్రదేశ్‌లో గతఏడాది పోలీసుల ఎదురు కాల్పులలో మరణించిన 17 మందికి సంబంధించి కేసును మేజిస్ట్రేట్‌చేత సత్వరం పరిష్కరించాలని సుప్రీంకోర్టు నేడు ఆదేశించింది

మృతుల కుటుంబాల తరఫున ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌ను డివిజన్‌బెంచి కొట్టివేసింది

డివిజన్‌బెంచిలో న్యాయమూర్తులు శ్రీ ఇ.ఎస్ వెంకటరామయ్య, శ్రీ సవ్యసాచిముఖర్జీ వున్నారు

కరీంనగర్, వరంగల్ నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో గత ఏడాది జనవరి 21 నుండి మే 28 పర్యంతకాలంలో జరిగిన 9 ప్రత్యేక సంఘటనలలో 17 మంది పేద వ్యవసాయ దారులు దారుణంగా హత్య చేయబడ్డారని పిటిషన్ దారులు ఆరోపించారు

అయితే మృతులు నక్సలైట్లనీ, పోలీసుల ఎదురుకాల్పులలో మరణించారనీ పోలీసుల వాదం

మేజిస్ట్రేట్ ఎదుట పిటిషన్ దాఖలు చేసుకోవచ్చునని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు

ఈ విషయంలో ఐ పి సి, లేదా ఇతర చట్టం క్రింద నేరం జరిగినట్లు మేజిస్ట్రేట్ భావించినట్లయితే, చట్టంప్రకారం ఆయన చర్యలు తీసుకోవాలి అని వారు పేర్కొన్నారు.

న్యాయదర్యాప్తుకు ఉత్తర్వు

హరిద్వార్, ఏప్రిల్ 14, నేటి ఉదయం ఇక్కడ కనీసం 50 మంది మృతికి, మరో 30 మందికి అయిగాయపడటకు దారితీసిన తొక్కిసలాట సంఘటన గురించి, ఒక హైకోర్టు న్యాయమూర్తి లేదా రిటైర్డు న్యాయమూర్తి ఆధిపత్యంలో, న్యాయ దర్యాప్తు సంహార్ని ఏర్పాటుచేస్తూ ఉత్తర్వు చేశారు

పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటు హోదాలోనుండి సీనియర్ అధికారులు, ఒక ఆల్ డివిజనల్ మేజిస్ట్రేటు సస్పెండు చేయబడ్డారని, నేడిచ్చిన పత్రికా విలేఖరులకు యూ పి ముఖ్యమంత్రి శ్రీ వీర్ బహదూర్‌సింగ్ తెలియచేశారు

ఈ సంఘటన సందర్భంగా సంబంధిత అధికారుల సందరినీ శిక్షించటం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఉదయం గం 6.10 వేళ తొక్కిసలాట జరిగింది వేలాదిమంది స్నాన ఘట్టాలకు వెడుతూవున్న సమయంలో జరిగిందిలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు

తొక్కిసలాట జరిగిన ఆ సమయంలో ఆ ప్రాంతం చుట్టూ 2 ప్లేటూన్ల పోలీస్ సిబ్బందిని విధులలో నియుక్తంచేయటం జరిగింది, ప్రమాదస్థలం చేరటకు పోలీసులకు, తదితర సహాయ కార్యకర్తలకు, బాలానేవుప్పందని ఆ ప్రాంతంలో చికిత్సపొందుతున్నవాడు తమకు చెప్పారని ముఖ్యమంత్రి వివరించారు.

న్యాయదర్శి, పోలీసు యూ అలక్ష్యం, విధివిస్మరణ ఆరోపణలన్నిటి గురించీ పరిశీలించబడుతుందని శ్రీ వీర్‌బహదూర్ సింగ్ చెప్పారు

అనుమతులను, ప్రమాద స్థలాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి 46 గురి మరణం గురించి గట్టిగా ధృవీకరించాడు 27మంది మృతులు ఎవరయిందీ గుర్తించబడింది

ఖుస్రుతో లారీ ఢీ: ఇద్దరు మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 మెదక్ జిల్లాలోని నర్సాపూర్ రోడ్డులో నేటి మధ్యాహ్నం అదుపుతప్పిన లారీ ఒక సెట్‌పిన్ బస్సును ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలయినట్లు తెలిసింది ఈప్రమాదంలో కొందరు వ్యక్తులు తీవ్రమైన గాయాలకు లోనైనట్లుకూడా తొలి వార్తలబట్టి తెలియవచ్చింది

కలకత్తా, ఏప్రిల్ 14 వృద్ధ కాంగ్రెస్ నాయకుడు శ్రీ అతుల్యఘోష్ ఇంకా "మగతగానే వున్నారని డాక్టర్లు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ఆయన ఆరోగ్యంగురించి నేడు తెలుసుకున్నారు.

'గంగ'పై చర్చలకు అధికారుల హాజరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 - తెలుగు గంగ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ వాదనలో "వస్తు" వుందని ఎదారి శ్రీ రాజీవ్‌గాంధీ అంగీకరించిందుకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు హర్షం ప్రకటించారు

కేంద్రం త్వరలో ఏర్పాటు చేయనున్న సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు హాజరు కాగలరని ఆయన నేడిక్కడ తమ నివాసంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఈ ప్రాజెక్టు ఇప్పటికి మూడేళ్ళు వెనుకబడిందనీ, కనుక కేంద్రం వెంటనే ఆమోదించాలన్నారు మన వాదంలో వస్తు వుందని తేలింది గనుక కేంద్రం వెంటనే ఆమోదం యివ్వాలన్నారు.

రాష్ట్రంలో ఈ ఏడాది బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద నిర్మించే 14 వేల పక్కా ఇళ్ళే గాక ఆదరంగా పేనేత కార్మికులకు 10 వేలు రజకులు, కమ్మరి, కుమ్మరి తదితర బలహీన వర్గాలకు మరో 20 వేల ఇళ్లు నిర్మించ నున్నట్లు శ్రీ రామారావు చెప్పారు

విషాదాన్ని మరపించే వివాహాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 : షెనాయ్ వాయిద్యం జోరుగా వినిపిస్తోంది. పెళ్ళి దుస్తుల్లో అయిదు ఇంటలు కనిపిస్తున్నాయి. ఇన్ని ఇంటలకు ఒకేసారి పెళ్ళిళ్ళు చేసే వారెవరై ఉంటారు? అని కాస్త ముందుకు పాగితే అక్కడ యుద్ధంలో చనిపోయిన వారి భార్యల సంఘం బ్యానర్ కనిపించింది. ఇది వివాహ ఉత్సవ కార్యక్రమమైనా, దీనికి ఒక ప్రత్యేకత ఉంది. అన్ని వివాహాలు విన్నంగా సామూహిక వివాహాలు సమాజానికి చిందుదనం తెచ్చేవిధంగా జరుగుతున్నాయి.

అయిదు ఇంటలకు వివాహం జరుగుతున్న అందరికీ ఒకే పద్ధతిలో ఒకరి ఆధిపత్యం వహించటం లేదు కాని, ఒకేచోట నిర్వహించడం ప్రశంసించదగ్గ విషయమే!

ఢిల్లీలోని గ్రేటర్ కైలాస్ లైన్స్ క్లబ్ ఒక వివాహానికి ఆధ్వర్యం వహిస్తే, మిగతా వాటిని ఉత్తర ఢిల్లీ ఇన్నర్‌వీల్ క్లబ్ జరిపించింది నిక్కు ఇంటకు వారి సంప్రదాయాల ప్రకారం వివాహం జరగ్గా, మిగతా నాలుగు ఇంటల వివాహాలు హిందూ సాంప్రదాయం ప్రకారం జరిగాయి.

ఏటా వైశాఖి రోజున, ఇందిరాగాంధీ జన్మదినమైన నవంబర్ 19వ తేదీన మాజీ సైనికుల, అంగవికలురైన సైనికుల, దేశం కోసం ప్రాణార్పించిన వారి కుమార్తెలకు, ఈ సంఘం సామూహిక వివాహాలు జరిపిస్తుంటాడు

యుద్ధంలో చనిపోయిన వారి భార్యల సంఘం, వితంతువులకు, వారి పిల్లలకు పునరావాసం కల్పించటంలో ప్రశంసనీయమైన కృషి చేస్తోంది దీనికి దేశమంతటా కేంద్రాలు ఉన్నాయి, వారికి గృహ వసతి, భోజన సౌకర్యం, విద్యనేర్పటం ద్వారా వితంతువులు స్వతంత్ర జీవనాన్ని గడుపుతూ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనే నైతంగా వారిని తయారు చేస్తున్నారు.

శ్రీమతి మోహినిగిరి మదిలో మెదిలిన ఆలోచన ఫలితమే ఈ సంఘం ఏర్పాటు. ఈమె ఈ సంఘానికి అధ్యక్షురాలు ఈమె 1971 యుద్ధ సమయంలో ఆస్పత్రుల్లో చేరిన క్షతగాత్రులైన సైనికులకు సపర్యలుచేసి మన్ననలు పొందారు, ప్రతిరోజు 20 నుంచి 30 మంది దాకా సైనికులు ఆమె ఒడిలో చనిపోయేవారని, వారంతా ఒకే కోర్కెను అడిగేవారని, వారి మరణానంతరం వారి కుటుంబాల సంరక్షణ చూడమనేదే వారి కోర్కె అని శ్రీమతి మోహినిగిరి జ్ఞాపకం చేసుకున్నారు.

అప్పటి నుంచి విరామం లేకుండా పని చేస్తున్నానంటూ శ్రీమతి గిరి తన విజయగాథను వివరించారు ఉత్తరప్రదేశ్‌లో హరిద్వార్, హర్యానాలో రోహతక్, కేరళలో, హిమాచల్‌ప్రదేశ్‌లో 12 కేంద్రాలు వితంతువుల పునరావాసానికి గాను పని చేస్తున్నాయని ఆమె చెప్పారు.

ఈ వివాహాలు జరిగిన స్థలం, యుద్ధంలో చనిపోయిన వారి 32 మంది కుమార్తెలు నివసించే షహీద్ భవనం, అక్కడ వాడు అనేక విషయాలు నేర్చుకుంటున్నారు. సంవత్సరంపాటు సర్టిఫికేట్ ఉపాధ్యాయుణ్ణి. 16 మంది కట్టుపనిలోను, ఏడుగురు అందగత్తెలను తయారుచేయుటలోను శిక్షణ పొందుతున్నారు

మెదడువాపు: వేలాదిమృతి

లాగోస్, ఏప్రిల్ 14 నైజీరియాలో ఒక విధమైన మెదడువాపువ్యాధి (సెరిబ్రోస్పయినల్ మెనింజైటిస్) వలన 8600 మందికి ఎయిగా జనం మరణించారని స్థానిక పత్రికావార్తలు తెల్పాయి

ఈ మహామారి వంటివ్యాధి ఉత్తర నైజీరియాలోని 10 రాష్ట్రాలలోనూ 8 రాష్ట్రాలకు వ్యాపించింది, కాటోతున్న రాజధాని అబూజాకు కూడా యీ మెనింజైటిస్ వ్యాధి వ్యాపించింది

కడూనా అనే పేరుగల రాష్ట్రంలో 350 మంది వయిగా మృతిచెందారు. ఇంగా వందలాది మంది యీ వ్యాధికి గురియినారు

గత కొలది కాలంలో నైజీరియా దేశంలో సుమారు 10 లక్షమంది ప్రజలకు, యీ వ్యాధినిరోధక టీకాలు వేశారు

మంచినీటి పథకాల నత్తనడక

నెల్లూరు, ఏప్రిల్ 14 నెల్లూరుజిల్లా కోట పంచాయతి సమితిలో చేరిన ఎలమాల గ్రామంలో కేంద్ర సహాయ పథకం క్రింద 55,000 రూపాయల ఆర్థిక సహాయంతో నిర్మించిన "అంగన వాడి భవనానికి" రెవిన్యూ మంత్రి శ్రీ యన్, శ్రీనివాసులురెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

జాతీయ గ్రామీణ ఉపాధివథకం క్రింద 45 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన "పంచాయతి కార్యాలయం" భవనానికి - పంచాయతీరాజ్ చెంటడు అధ్యక్షులు శ్రీ యన్ చంద్రశేఖరరావు ప్రారంభోత్సవం చేశారు జిహిరంగ సభకు కోట సమితి అధ్యక్షులు - శ్రీ ఎద్దుల వేణుగోపాలరెడ్డి అధ్యక్షత వహించారు వల్లమాల గ్రామ సర్పంచ్ శ్రీ పి రంగారెడ్డి స్వాగతం పలికారు

వల్లమాల, వల్లపేడు గ్రామాల సమిష్టి ప్రయోజనార్థము 1984 సంవత్సరం అక్టోబరు నెలలో మంజూరు అయిన రక్షిత నీటి పథకము యింకను ప్రారంభింపబడలేదని, దానిని వెంటనే ప్రారంభింపచేయించాలని సర్పంచ్ కోరారు

గూడూరు శాసనసభ్యులు శ్రీ బల్లి దుర్గాప్రసాద్ ప్రసంగించారు పంచాయతి రాజ్ చెంటడు అధ్యక్షులు శ్రీ యన్ చంద్రశేఖరరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ శ్రీ ఎల్లారి శ్రీనివాసులురెడ్డి ప్రసంగించారు జిల్లా కలెక్టరు శ్రీ జన్నత్‌హుసేన్ నెల్లూరు జిల్లా ప్రగతి పథం కార్యక్రమంలో ముందంజ వేసిందన్నారు

రెవిన్యూమంత్రి శ్రీ శ్రీనివాసులు

(మిగతా 7 వ పేజీలో)

ఈ క్షణాగ్రత

విజయవాడ, ఏప్రిల్ 14

విజయవాడ	98.6
గుంటూరు	100.0

విశాఖ జిల్లా అటవీ కలప రవాణా కుంభకోణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 14 విశాఖ జిల్లా నర్సీపట్నం అటవీ ప్రాంతంలో అనధికార రీత్యా చెట్లని నరికి దొంగ రవాణా చేస్తున్నారని పోలీస్‌వారు రవాణా చేస్తూవుంటే అటవీశాఖ ఉద్యోగులు పట్టుకొన్న వ్యవహారంలో మెజిస్ట్రీరియల్ అధికారాలు కల్గిన డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ దర్యాప్తు చేసి, ఒక పోలీస్ సబ్ - ఇన్‌స్పెక్టర్, ఒక కానిస్టేబుల్‌తో సహా 9 మందిని ప్రాసిక్యూట్ చేయవలసిందిగా ఉత్తర్వులు జారీచేశారు. ఈ కలపదొంగ రవాణా కుంభకోణంలో విశాఖ (ఆపన్)జిల్లా పోలీస్‌సూపరింటెండెంటు శ్రీ వి రాజా పంచాక్షరయ్యా నర్సీపట్నం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ బోయారెడ్డి, సబ్‌ఇన్స్‌పెక్టర్ శ్రీ టి. రామారావు కానిస్టేబుల్ చంద్రారావు మొదలగు వారికి సంబంధం వున్నట్లు స్థానిక పత్రికలలో వార్తలు వెలువడ్డాయి,

ఈ కుంభకోణంలో పోలీస్ అధికార్లకి మద్దతు ఇస్తున్న అటవీ ఉద్యోగులు కొందరు, పెద్దపెద్ద పోలీస్ అధికార్లనికూడా లక్ష్యపెట్టకుండా దొంగ రవాణా సాగిస్తున్న లారీని అటకాయించి పట్టుకున్న చిన్న చిన్న అటవీ ఉద్యోగులు కొందరు వుండడం గమనించదగినవుంది

రేంజి ఆఫీసర్ ధాఖలుచేసిన ఛార్జి షీటు ప్రకారం ఫిబ్రవరి 23 రాత్రి ఒక లారీలో వరిఅయిన ఎర్రిటు లేకుండా కలప రవాణా అవుతూ వుండగా, అడ్డుకొయించడం జరిగింది కాని లారీ డ్రయివరు లారీలో వస్తున్న కానిస్టేబుల్ అదే క్షణమే లారీ లారీ తెస్తున్నానని ఉన్నత పోలీస్ అధికార్ల కోసం ఈ కలపరవాణా చేయబడుతున్నందున ఎర్రిటు లేకుండా రవాణా అవడానికి కారణమని అన్ని ఏర్పాట్లు జరిగాయని కనుక ఎవరూ లారీని అడ్డుకొయించరని కానిస్టేబుల్ తనతో చెప్పినట్లు లారీ డ్రయివర్ సమాధానం చెప్పినట్లు తెలిసింది

ఈ కుంభకోణం అంతా బయటపడ్డాక, నర్సీపట్నంలో ఒక విశ్రమించిన పత్రికా విలేఖరుల సమావేశం జరిగింది ఈ పనులకు ఒకఫారెస్టుకంట్రాక్టర్ వచ్చి, ఈ దొంగ రవాణాతో పోలీసు వారికి ఎటువంటి సంబంధం లేదని, ఈ అవకతవకం చేసినది తానే కనుక, తననే శిక్షించ వలసిందిగా విలేఖర్లకి తెలియచేశాడు ఈ పత్రికావిలేఖర్ల సమావేశం నర్సీపట్నం డి ఎస్ పి శ్రీ బోయారెడ్డి ఆధ్వర్యాన జరిగిందని కొందరు చెప్పారు. నర్సీపట్నం డి ఎస్ పి స్వయంగా తర్జించుకొని పట్టుకున్న వారిని వదలివేయవలసిందిగా పారెస్టురేంజి ఆఫీసర్‌ని ఆడిగినట్లు కూడా తెలుస్తోంది కాని పారెస్టురేంజి ఆఫీసర్ అందుకు నిరాకరించాడు, దారాకాండ రిజర్వు పారెస్టునుంచి కలపదొంగదాటుగారవాణా చేయడానికి ఈ లారీని పోలీస్‌వారుఖరీదు చేసినట్లు దర్యాప్తులో వెల్లడి అయింది ఈ లారీలో దొంగవరకుని ఎవరూ అడ్డుకుండా నిరోధించుకు పోవడానికి తన పోలీస్‌అధికారాన్ని సబ్-ఇన్‌స్పెక్టర్ వినియోగిస్తూ అధ్వర్యం వహించినట్లు కూడా దర్యాప్తులో తెలిసింది

ఫిబ్రవరి 24 తెల్లవారుజామున కె డి పేటరేంజి పారెస్టు ఆఫీసర్ లారీని పరిశీలిస్తుండగా, నర్సీపట్నం డి ఎస్ పి కొంతమంది కానిస్టేబుల్సు వెంటపెట్టుకు వచ్చి లారీనివిడుదలచేయించడానికి చాలా ప్రయత్నించినట్లు తెలిసింది. కాంట్రాక్టర్ చిరంజీవులనాయుడు అనే వ్యక్తి 19 మంది కార్మికుల్ని ఇచ్చినట్లు వారి సాయంతో కానిస్టేబుల్ చంద్రారావు దొంగ సరుకు లారీకిఎత్తినట్లు కూడా దర్యాప్తులోవెల్లడి అయింది ప్రాసిక్యూట్ చేయబడిన నిందితులు విశాఖపట్నం జిల్లాజడ్జికోర్టులో లిఖిత ధాఖలు చేశారు.

కిల్లాడాస్కోప్

ఈ సంవత్సరం మీకు మూడింతల ఆదాయం ఒక వంతు ఖర్చు అని రాసివుంది బహుశా, మీరు రాజకీయాల్లో చేరతారేమో!

ఇద్దరిని బలిగొన్న ప్రతీకార జ్వాల

ఒంగోలు, ఏప్రిల్ 14 . ఎన్నో ఏండ్ల క్రితం తన గడుంబాన్నిగ్రామంలో నుండి వెళ్ళేసిన వ్యక్తులపై ప్రతీకారం తీర్చుకోలేక యి, ఒకరిని బలిగొని, చివరికి తాను కూడా గ్రామస్థుల చేతిలో బలైపోయి ఒక యువతరి ఉదంతం తెలిసింది

టంగుటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొంజేటి గ్రామంలో గురువారం నాడు రాత్రి కొంజేటి శ్రీను అనే ఇరవై రెండేళ్ళ యువకుడు, అదే గ్రామానికి చెందిన మంగల సుబ్రహ్మణ్యం అనే 60 ఏండ్ల వృద్ధుని గతంలో తమ పటుంబాన్ని పలంపంది వెళ్ళేశాడనే కారణంపై కత్తితో పొడిచి చంపి, ప్రక్కనేవున్న ఆయన భార్య శేకలు వేయుచుండగా ఆమెనుకూడ కత్తిపోట్లకు గురిచేసి, ఇంటలో వారి కేకలకు గ్రామస్థులు పోగవుచుండగా శ్రీను సుబ్రహ్మణ్యం ఇంటపైకి ఎక్కి వారిపై పెంటలు విరాడని, కోపోద్రిక్తులయిన కొందరు గ్రామస్థులు శ్రీనుపై రాళ్ళు విసిరగా అతను క్రిందకు పడిపోయాడని, ఇదే అదునుగా భావించి కొందరు గ్రామస్థులు శ్రీనుపై దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మరణించాడని తెలిసింది

ఉగాది పర్వదినాన శ్రీను ఇంట ఒక శుభకార్యం జరుగుతుండడంతో, గ్రామంలోని తమ కులానికి చెందిన కుటుంబాల వారి నందరిని ఆహ్వానించాడని, మూడు కుటుంబాలవాళ్ళు రాకపోవడంతో, తమను వెలవేసిన ఆ మూడు కుటుంబాలవారిపై శ్రీను కక్షగట్టి, వాళ్ళందరిని తంపి జైలుకు వెళ్లాలనన్నాడని తెలిపింది

గురువారం రాత్రి సుబ్రహ్మణ్యం దంపతులను కత్తితో పొడిచి, తాను తప్పుకొనే అవకాశం ఉండికూడా తప్పించుకోలేదని, గ్రామస్థుల రాళ్ళ వానతో ఇంటిపైనుండి క్రిందపడిన శ్రీను తనను కొంతసేపైన తర్వాత చంపమని, ఈలోపం మరో ఇద్దరు మిగిలారు, వారిని చంపుతానని అంటూ ప్రాణాలు విడిచాడని గ్రామస్థులు తెలిపారు, ఈ సంఘటనతో తీవ్ర మనస్తాపానికి గురయిన శ్రీను తండ్రి సుబ్బారావు ఆత్మహత్యప్రయత్నంచేయగా గ్రామస్థులు వారించినట

దారిద్ర్యంవల్లనే దావాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 14 - ప్రస్తుత ఆర్థిక పరిస్థితివల్లనే దేశంలో దావాల సంఖ్య అమితంగా వుంటున్నదని, 70 కోట్లమందికి పని చూపగలిగితే వాటి సంఖ్య తగ్గవచ్చునని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ శ్రీ ఏ. ఎ. చౌదరి అభిప్రాయపడ్డాడు

ఆదివారం సాయంత్రం విజయవాడ న్యాయవాదుల సంఘం వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ, బ్రిటిషువాళ్ళు వెళ్ళినా ఇంకా సంపూర్ణంగా న్యాయం స్థాపింపబడలేదని ఆయన అన్నారు.

ప్రపంచంలో ఏ కోర్టుకు లేనంతటి న్యాయపరిధి మన సుప్రీం కోర్టుకు వున్నదని, దాదాపు కోట్ల మందికి ఒక్క సుప్రీంకోర్టు వుంటే ఎందరు జడ్జీలు కావాలని ఆయన ప్రశ్నించాడు. సంక్లిష్టమైనవిధానాలవలన కోర్టుల్లో వికాయిశేషుల సంఖ్య పెరుగుతున్నదని, అప్పీలేట్ కోర్టులకు అపారమైన అధికారాలు ఇవ్వడంకూడా అందుకు కారణమని ఆయనఅన్నాడు ప్రస్తుత విధానాలు పురాతనమైనవని, ప్రస్తుత కాలానికి తగినవి కావని ఆయన చెప్పాడు

బ్రిటిష్వాళ్లు, కోర్టుల పనితీరుమీద పత్రికలు బాగా వ్రాయాలని ఆయన సూచించాడు ప్రజల్లో చైతన్యం బాగా పెరిగిందని, వారి సమస్యల పరిష్కారానికి తగిన వ్యవస్థమాత్రం ఏర్పడలేదని జస్టిస్చౌదరి చెప్పాడు

శ్రీమతి జస్టిస్ అమరేశ్వరి ప్రసంగిస్తూ కాలం మారుతున్నా విలువలు మారడం లేదని అన్నారు పెరిగిపోతున్న దావాల సంఖ్య పరిష్కారానికి ప్రముఖుల సలహాలు పొందాలని ఆమె సూచించారు. న్యాయవాదులు పేదలకు సహాయపడటంలో ప్రధానపాత్ర వహించాలని, సేవాభావంతో పని చేయాలని ఆమె కోరారు.

జస్టిస్ రఘుపతి స్వర్గీయ పి వెంకట సుబ్బయ్యచౌదరి చిత్ర పటాన్ని ఆవిష్కరించారు

అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించాడు

కార్యదర్శి శ్రీ జలీల్ స్వాగతం పలికారు, జిల్లా జడ్జి శ్రీ మోహనరావు కూడా పాల్గొన్నారు

బంతిలా హోలీ

విజయవాడ, ఏప్రిల్ 14 నిన్న అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో విజయవాడలో హెలిస్కోప్, పైనాక్యులర్‌లతో హోలీ తోకచుక్క ఆకాశంలో దక్షిణంవైపున బంతిలా గుండ్రంగా దర్శనమిచ్చింది గాంధీపర్వతం వద్ద హెలిస్కోప్‌ద్వారా వివరంగా కనిపించిన ఈ తోకచుక్క మామూలుకంటికి చివరంగాకనిపించడంజరగలేదు గాంధీపర్వతమంతా విద్యుద్దీపాలంకరణతో తోలిల్లింది. నగరంలో పలువురు మిద్దెలమండి రేడియో వ్యాఖ్యానంద్వారా హోలీ ఉనికిని గ్రహించడానికి ప్రయత్నించారు

రాజోలు పార్కులో టివి

రాజోలు, ఏప్రియల్ 14 . ఇక్కడి పంచాయతీ పార్కులో ఉగాదినాడు టీ.వి ప్రారంభించబడినది. నేటి టీ వి యుగంలో ఏ పంచాయతీలోనూ లేని టివి కేంద్రం ప్రారంభించిన ఉన్నత స్థానం ఈ పంచాయతీ పార్కుకొందింది ప్రజల విశాలాలతో ఈ టివి సెట్టు నెలకొల్పబడుట విశేషం గ్రామ సర్పంచ్ శ్రీ పొన్నాడ హనుమంతరావు అతిథులకు స్వాగతమివ్వగా, బి. డి. ఒ శ్రీ యమ్. నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.

బుర్గంపూర్‌లో ఇంటర్ ఇనిస్టిట్యూట్ టోర్నమెంటు బహుమతి ప్రదానం సందర్భంగా కార్యదర్శి శ్రీ కె వి రమణారావు తన నివేదిక చదువుతున్నారు

చల్లపల్లిఫ్యాక్టరీ స్వాధీనం: అఖిలపక్షకమిటీకిడిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోడానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించేందుకు అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేయాలని బి. జె. పి కార్యదర్శి, శాసన సభ్యుడు శ్రీ ఏ. నరేంద్ర, పార్టీ నాయకుడు శ్రీ వి రామారావు డిమాండ్ చేశారు.

బొమ్మిలి, పీఠాపురం ఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకోవాలని మంత్రివర్గం నిర్ణయించిన తర్వాత కూడా స్వాధీనం చేసుకోకుండా కేవలం యాజమాన్యాలను మాత్రమే ప్రభుత్వం తీసుకోవడం గురించి కూడా పరిశీలన జరగాలని వారు విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు. స్వాధీనం పేరులో చల్లపల్లి ఫ్యాక్టరీ యాజమాన్యానికి పెద్దమొత్తంలో నష్టపరిహారం ఇవ్వడానికి మాత్రమే తమ పార్టీ వ్యతిరేకమని, రైతులకు, కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించుకు వ్యతిరేకం కాదని వారు స్పష్టం చేశారు

బొమ్మిలి, పీఠాపురం ఫ్యాక్టరీలవిషయంలో చేసినట్లుగా కేవలం యాజమాన్యాన్ని మాత్రమే స్వాధీనం చేసుకొని రైతులు కార్మికుల బకాయిలు చెల్లించాలని తాము కోరుతున్నామని, సహకారరంగంలోగాని మరే వద్ధతిపైగాని వెంటనే అక్కడ కొత్తగా మిల్లును ప్రారంభించాలని వారు అన్నారు

తాము ఏదో మాట్లాడామన్న నెపంతో చల్లపల్లి మిల్లును ముఖ్యమంత్రి అర్థాంతరంగా తనపనంహరించుకోవడం ఆశ్చర్యం కలిగించిందని, అసలు ఆ మిల్లుపై సభలో జరిగిన చర్చలో ఎవరు ఏమి మాట్లాడారో ప్రజలు తెలుసుకునేందుకు వివరాలను ప్రచురించాలని శ్రీ నరేంద్ర డిమాండ్ చేశారు

బి జె పి నిందిస్తూ ముఖ్యమంత్రి ప్రచారం చేపట్టడం పవిత్రంగా వుందని పి పి, ఐ. సి, పి ఎమ్ కూడా అధికార పార్టీ వాదనను సమర్థిస్తూ బి. జె. పి ని నిందించడం ఆశ్చర్యకరమని ఆయన పేర్కొన్నారు. మిల్లునుపెంట్టు కమిటీకి ఎంపాలని పి. పి ఎం నాయకుడు శ్రీ రామరెడ్డి కోరగా పెంట్టు కమిటీకి సంపనసపరంలేదని. మిల్లును ఉపసంహరించుకోవాలని పి, పి ఐ నాయకుడు శ్రీ రాజేశ్వరరావు అన్నారని ఆయన తెలిపాడు

ఈ వ్యవహారం వెనుక గూడుపుఠాణీ వుందని సి పి ఐ సభ్యుడు శ్రీ విఠల్‌రెడ్డికూడా అన్నారని ఆయన చెప్పాడు చల్లపల్లిరాజాకు తమకుని బి పి వారు సంబంధం అంటగట్టారని అంటూ ముఖ్యమంత్రి మిల్లును ఉపసంహరించుకున్నారని. అయితే అసెంబ్లీరికార్డు ప్రకారంచూస్తే తాము అన్నమాటలు మరోవిధంగా ఉన్నట్లు విదితమవుతోందని ఆయన పేర్కొన్నాడు

"ఈ ప్రభుత్వానికి, చక్కెరఫ్యాక్టరీ యాజమాన్యానికి సంబంధ బాంధవ్యాలు ఉన్నట్లుగా తేలుతూంది, అయినాలోగుట్టు పెరుమాళ్ళకెరుక మాకుమాత్రం తెలియదు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇంత ఆర్థికభారాన్ని మోయకుండా మాత్రమే స్వాధీనం చేసుకోవాలని చెప్పినట్లు రికార్డులలోవుందని ఆయన చదివి వినిపించారు. ఫ్యాక్టరీబుక్‌వాల్యూ రూ.20 లక్షలు మాత్రమేఅని బిల్లులో పేర్కొని యాజమాన్యానికిమాత్రం కోటి 59లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించ తలపెట్టారని, అన్ని పద్దుల కింద కలిపి మొత్తం 11 కోట్ల 30లక్షలరూపాయలు చెల్లించాలని పేర్కొన్నారని శ్రీనరేంద్ర వివరించారు

బిల్లును చక్కెర పరిశ్రమల మంత్రి ప్రతిపాదించ వలసి ఉండగా ఆ రోజున ఆయనను కాదని తప్పించి హోమ్ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావుతో ప్రతిపాదింపచేసినట్లు తమకు తెలిసిందని చెప్పాడు ఇటువంటి పద్ధతి సరయినది కాదని, బిల్లు ప్రవేశ పెట్టాలని మంత్రి వర్గం నిర్ణయించిన తరువాత మంత్రులతో సంప్రదించకుండా ముఖ్యమంత్రి ఏకపక్షంగా ఉపసంహరించుకోవడం సహచరులను అవమానించినట్లు కాదా అని ఆయన ప్రశ్నించాడు

గత సంవత్సరం శాసనసభ సమావేశాలలో ఈ ఫ్యాక్టరీకి సంబంధించిన ఒక ప్రశ్నకు మంత్రి వరూక్ సమాధానమిస్తూ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడానికి 3 కోట్లు మాత్రమే చాలని జవాబుఇచ్చారని, రికార్డులలో దీనిని ధృవపర్చుకోవచ్చునని వివరించాడు,

నాచారం మూలకు పట్టణ అస్తుల పట్టం నుంచి మినహాయించు తీసుకోడానికి, రామకృష్ణ స్టూడియో నిర్మాణంలో అవకతవకలకు విధించిన జరిమానాలను తగ్గించుకోవడానికి సంబంధించి ముఖ్యమంత్రి ఎదుటే ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయని అయితే అయన మూలనున వాటను చేయడంగాని జరిమానాను పూర్తిగా చెల్లించడంగాని ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించాడు

చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకోడానికి సంబంధించి కేంద్ర రాష్ట్రప్రభుత్వాధి మధ్యజరిగిన ఉత్తరప్రత్యుత్తరాలను కూడా ప్రచురించాలని ఆయన డిమాండ్ చేశారు.

కుంభమేలాలో కిటకిట

హరిద్వార్, ఏప్రిల్ 14 మహాకుంభ స్నానాలకు నేపాల్, భూటాన్ సహా దేశం నలుమూలలమండిలక్షలసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు నిన్న వైశాఖి పర్వదిన సందర్భంగా వారు పవిత్ర గంగాస్నానాలాచరించి మావ్వాదేవీ, దండి దేవీ మున్నగు స్థానిక ప్రసిద్ధ దేవాలయాలన్నింటిలో కిటకిటలాడిపోతున్నారు

స్నానఘట్టాలవద్ద భక్తులు భజనలు చేసుకుంటూ నదిలో స్నానా లాచరిస్తున్నారు,

వైశాఖ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లోకూడా పవిత్రస్నానాలు సాగాయి కాశ్మీర్‌లోని డాల్ సరస్సు ఒడ్డునవున్న మొఘల్ తోటలన్నిటిని ప్రజల సౌకర్యార్థం తెరిచారు

వేసవిని ఆహ్వానిస్తూ కాశ్మీర్‌లోని అన్ని తరగతుల ప్రజలు వైశాఖ ఉత్సవాన్ని జరుపుకున్నారు.

వళ్ళీపు జెంగాలులో అనేకమంది భక్తులు ప్రత్యేకించి శ్రీలు శివాలయాల్లో ప్రార్థనలు జరుపుకున్నారు

వైశాఖ, మహా కుంభమేళా సందర్భముగా దేవాలయాలు, గురుద్వారాలు, ఆశ్రమాలు ఎంతో శోభయమానంగా అలంకరించారు

ఇదేరోజున శిక్కుల 10వ మత గురువు గురుగోవిందసింగ్ దేశానికి ప్రత్యేకించి శిక్కువర్గానికి ఎదురైన పరాభవాన్ను ఎదుర్కొనేందుకు 5గురు శిక్కులతో కూడిన "పంచ్ ప్యారే"ను ఏర్పాటు చేశారు

ఇది యిలా వుండిగా కుంభమేళా సందర్భంగా పవిత్ర స్నానాలాచరించేందుకు యాత్రికులు కోట్లాదిగా హరిద్వార్‌కు చేరుకుంటున్నారు

హర్‌కి పైరి ప్రాంతంలో వున్నఅన్ని స్నాన ఘట్టాల వద్ద మెటల్ డిటెక్టర్లను ఏర్పాటుచేశారు.

హృషీకేశ్‌లోను, హరిద్వార్, లచ్‌మన్‌జూలా మధ్య వున్న అన్ని పెద్ద స్నానఘట్టాల వద్ద పోలీసులకు చెందిన 200 మంది ఈతగాళ్ళను ఏర్పాటు చేశారు

భారత్ సేవాగ్రాం సంఘ తదితర సంస్థల వాలంటీర్లు కాషాయి వస్త్రాలు ధరించి స్నానఘట్టాల వద్ద భక్తులకు సహకరిస్తున్నారు

వివిధ సంప్రదాయాలకు చెందిన సాధువులు, పెద్దామలు ఆశీర్వాదాలు స్వీకరించేందుకు భక్తులు ఉవ్విళ్ళూరుతున్నారు

నిన్న ధార్మిక సమావేశాలు, ఊరేగింపులు, లంగర్లు, అన్నదానాలు భారీగా జరిగాయి

నాగాసాధు దీక్షలు

నాగ (నగ్న) సాధు దీక్షను తీసుకునేందుకు 5 వేలమంది, సాధువులు హరిద్వార్‌కు చేరుకున్నారు. కుంభమేళా సందర్భంగా తీసుకోబడే ఈ దీక్ష తీసుకుంటున్నప్పుడు పత్రికలు ఫొటోగ్రాఫర్లకు అనుమతిలభించలేదు అలహాబాద్‌లోని త్రివేణిలోను, హరిద్వార్ నానికీ, ఉజ్జయినిలో జరిగే కుంభమేళాల సందర్భంగా సాధువులు ఈ దీక్ష తీసుకుంటారు

ఈ దీక్షకు మహాకుంభమేళాలో చర్చించిన అనంతరమే వివిధ ఆకారాలకు చెందిన మహామండలేశ్వరులుసాధువులను ఎంపిక చేస్తారు ఈ దీక్షయొక్క ప్రాధాన్యత "త్యాగం (అంటే సర్వసంగపరిత్యాగం చేయటం)

అయా ఆకారాల మహామండలేశ్వరుల చేత మంత్రోపదేశం చేయటంతో ఈ దీక్ష చేపట్టబడుతుంది,

నిన్న జరిగిన వైశాఖి సందర్భంగా పంజాబ్, హర్యానాలోని సరోవరాల్లోను నదుల్లోను శ్రీలు, పిల్లలతోసహా లక్షలాది మంది పవిత్ర స్నానాలాచరించారు

1699లో ఇదేరోజున గురుగోవింద సింగ్ ఆనందపూర్‌సాహెబ్‌లో ఖల్సాను ఏర్పాటుచేశారు

కలకత్తాలో సందడి

వైశాఖ పర్వదినాన్ని పురస్కరించుకొని నిన్న కలకత్తాలోని శివాలయాలన్నీ "జైబాబా విశ్వనాథ్" "జైదాదా విశ్వనాథ్" అన్న భక్తుల మోతతో నిండిపోయాయి వేలమంది భక్తులు ప్రత్యేకించి శ్రీలు ఆలయాలకు విచ్చేశారు పిల్లల క్షేమంకోసం అనేక ఇళ్ళలోని శ్రీలు ఉపవాసాలు చేశారు బెంగాల్ సంవత్సరాది పండుగ్వంగా దుకాణాలన్నీ శోభాయమానంగా అలంకరించారు

మహాకుంభమేళను పురస్కరించుకొని రేడియో, సమాచారశాఖ హరిద్వార్‌లో ప్రత్యేక ఏర్పాట్లు గావించింది

ధవళేశ్వరంలో బ్యాడ్మింటన్ పోటీలు

రాజమండ్రి, ఏప్రిల్ 14 మాజీ శాసనసభ్యుడు శ్రీ వడ్డి ముక్కయ్యరావు, శ్రీ వెంకటేశ్వరరావు స్మారక అఖిల భారత బాడ్మింటన్ పోటీలు ఈనెల 18 నుండి 20 వరకు ధవళేశ్వరం పి. డబ్ల్యు. డి గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్లు కడియం శాసనసభ్యుడు శ్రీ వడ్డి వీరభద్రరావు తెలియజేశారు

రాష్ట్ర క్రీడాశాఖమంత్రి శ్రీ విహెచ్ అయ్యన్న పాత్రుడు ఈ పోటీలను ప్రారంభిస్తారు సహకార శాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు క్రీడా ప్రారంభం చేస్తారు

ఈ పోటీల సందర్భంగా తూర్పు గోదావరిజిల్లాకు చెందిన 16మంది బాడ్మింటన్ క్రీడాకారులను సత్కరిస్తారు, ఈ సభకు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ పొడ్డు భాస్కర రామారావు అధ్యక్షత వహిస్తారు జిల్లాకలక్టర్ శ్రీ డి విఎల్ ఎన్ మూర్తి ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు

భారీ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ కె ఇ కృష్ణమూర్తి బహుమతిప్రదాన సభకు అధ్యక్షత వహిస్తారు ఎక్సైజ్ మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం బహుమతులందజేస్తారు (వి)

హనుమద్రామాయణ కృతి సమర్పణ

తణుకు, ఏప్రిల్ 14 ఇక్కడి శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో నన్నయభట్టారక పీఠం వారి వేదిక కళ్యాణ వేదికగా రూపొందింది. శ్రీ కొండేపూడి సూర్యనారాయణ రచించిన హనుమద్రామాయణం గ్రంథ కృతి సమర్పణ సందర్భంగా 70 వసంతాలు నిండిన కృతికర్తవడుదు శ్రీ కె.పి.యస్. రాజు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, అభినవ భోజరాజుగా ప్రఖ్యాతి పొందినవారు

జిల్లా నాయకులు, మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజు, నాటక అకాడమీ మాజీ అధ్యక్షులు శ్రీ వసల సూర్యచంద్రరావు, జిల్లాపరిషత్ మాజీకార్యదర్శి శ్రీకలిదిండి సుబ్బరాజు మొదలగు ప్రముఖులతో శ్రీ కె పి యస్ వేదికవద్దకు రాగా ఘన స్వాగతమిచ్చారు

శ్రీ మూర్తిరాజు పౌరోహిత్యం వహించగా పీసపాటి సూర్యనారాయణ శాస్త్రి వేదోక్తంగా ఆశీర్వదించాడు

శ్రీ కలిదిండి సుబ్బరాజు ప్రారంభోపన్యాసంలో కృతికర్తను, కృతిభర్తను, ప్రశంసించాడు

శ్రీ వసల సూర్యచంద్రరావు గ్రంథావిష్కరణ చేశాడు

ఆదే వేదికపై ఉగాది వేడుకలు ప్రారంభమైనాయి శ్రీ కె.పి.యస్ రాజు జన్మదినోత్సవ వేడుకలు కూడా దానికి అనుబంధించాడు చిన్నయ భట్టారకపీఠం వారు వెలువరించిన సావనీరును శ్రీ కలిదిండి నరశింహరాజు ఆవిష్కరించాడు

శ్రీ రాజు తన జన్మదిన సందర్భంగా వివిధ రంగాలలో విస్థాతులైన వందమంది ప్రముఖులను (మహిళలతో సహా) నూతన వస్త్రాలతో సన్మానించాడు

పీఠం కార్యదర్శి శ్రీ సుకర్మ వార్షిక నివేదికను సమర్పించాడు పీఠాధిపతి ప్రముఖ న్యాయవాది శ్రీ బంద కవి నన్నయ భట్టారక పీఠం కార్యక్రమాలు ప్రజల సహకారము, గౌరవాధ్యక్షులుగా శ్రీ కె పి.యస్. పీఠానికి చేస్తున్న సహాయం వివరించాడు.

అనంతరం చందాంగ శ్రవణం జరిగింది, వేదపఠనంజరిగింది కవిరాజు విరాజితమను సాహిత్యరూపకం ప్రదర్శించబడింది (క)

పంజాబులో ముగ్గురు హతం

చండీమర్, ఏప్రిల్14 : పంజాబులో గత 24గంటల్లో జరిగిన వివిధ సంఘటనల్లో ముగ్గురువ్యక్తులు హతమయినారు అందులో ఇద్దరు ఉగ్రవాదులు, అరుగురు ఉగ్రవాదులుగా అనుమానించ బడ్డవారిని పోలీసులు అరెస్టు చేశారు

వదించబడ్డ ఉగ్రవాదులవద్ద పోలీసులకు ఒక స్టెన్‌గన్ లభించింది ఇద్దరు ఉగ్రవాదులు నిన్నసాయంత్రం గురుదాస్‌పూర్ జిల్లాలోని పహారావద్ద పట్టబడ్డారు వారి వద్దనున్న రివాల్వర్లు, జీపు స్వాధీనం చేసుకోబడ్డాయి

జలియన్ వాలాబాగ్‌వద్ద శ్రద్ధాంజలి

అమృతసర్‌నుండి అందిన వార్తల ప్రకారం 1919లో జలియన్‌వాలాబాగ్ హత్యాకాండలో అంగ్లేయులకు బలి అయిపోయినవారికి నిన్న శ్రద్ధాంజలి ఘటించబడింది

పంజాబ్ హత్యలపై తె. దే. ఖండన

హైదరాబాద్, ఏప్రిల్ 14 : తెలుగు దేశం పార్టీ కార్యవర్గం మొన్న జరిగిన సమావేశంలో పంజాబులోని ఉగ్రవాదుల హింసాకాండను ఒక తీర్మానంలో ఖండిస్తూ తీవ్రఆందోళన వ్యక్తంచేసింది ఉగ్రవాదుల అణచివేతలో బ్రాహ్మణుల్ని గట్టి మద్దతు ఇవ్వాలని తీర్మానంలో కోరబడింది

పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీని వెంటనే రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరపాలని కోరాడు

ఉగాది కవిసమ్మేళనం

పెద్దాపురం, ఏప్రిల్ 14 ఉగాది పండుగ్వంగా రంగస్థల కళాసమాజ్య, రోటరీసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇక్కడ కవిసమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింప బడ్డాయి

డాక్టర్ పోచిరాజు శేషగిరిరావు అధ్యక్షత జరిగిన కవిసమ్మేళనంలో20మంది సాంప్రదాయ, ఆధ్యాత్మిక, ఔత్సాహిక కవులు తమస్వీయ కవితలను గానం చేశారు

సాయంత్రం దాలల నృత్యవిభావరి, డాక్టర్ జి దిరంజీవులు ఆధ్వర్యాన లలిత సంగీతం, శ్రీ తూతిక చిదంబరం దర్శకత్వంలో "తంపెల్లకు పెళ్ళికాదు" నాటిక ప్రదర్శింపబడింది శ్రీ కొలారి రామారావు దర్శకత్వంలో "ఆలోచించండి" నాటిక ప్రదర్శింపబడింది, చివరలో శ్రీ యం సత్యనారాయణ వందన సమర్పణతో సభ ముగిసింది. (క)

రు. 1 కోటితో బస్సు స్టేషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14: సికిందరాబాద్ పికెట్‌లో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కోటిరూపాయలవ్యయంతో నిర్మించిన అధునాతన బస్సుస్టేషన్ ఉత్తర తెలంగాణాజిల్లాల ప్రయాణీకుల అవసరాలను తీరుస్తుంది

ఈ బస్సు స్టేషన్‌కు ఆదిలాబాద్, నిర్మల్, కరీంనగర్, వరంగల్ మెదక్‌ల నుండి వచ్చే బస్సులతోపాటు కొన్ని అంతర్‌రాష్ట్ర బస్సులుకూడా వస్తాయి. హైదరాబాద్ ప్రాంతంలోని ప్రయాణీకుల సౌకర్యార్థం హైదరాబాద్ - వరంగల్, హైదరాబాద్- గోదావరిఖని (కరీంనగర్ మీదుగా) హైదరాబాద్ - ఆసిఫాబాద్ (కరీంనగర్ మీదుగా) హైదరాబాద్ - ఆదిలాబాద్ (ఆర్ పి మూరు మీదుగా) హైదరాబాద్ - నిర్మల్‌పోయే బస్సులు పికెట్ స్టేషన్‌నుండి నడుస్తాయని రోడ్డు రవాణాసంస్థ ఒక ప్రకటనలో తెలిపింది, ఇకపోతే హైదరాబాద్- ఖమ్మం, హైదరాబాద్ - విజయవాడ, హైదరాబాద్ - నల్గొండ, హైదరాబాద్- మహబూబ్ నగర్, హైదరాబాద్- కర్నూల్‌బస్సులు, అంతర్‌రాష్ట్ర బస్సులు, ఆర్ టి సి బస్సులు పికెట్‌స్టేషన్ జిల్లాలకు వెళ్ళే ప్రయాణీకుల సౌకర్యార్థం పంక్చువల్ సర్వీసులను ప్రవేశపెడుతోంది. ఇందుకు ఛార్జి ఒకరూపాయి లగేజిఛార్జి ఉండదు. పికెట్ బస్సుస్టేషన్‌నుకలుపుతూమెహందీపట్నం, సనత్‌నగర్, బాన్సువాడ్, కోటిపల్, కుషాయిగూడల నుండి సంస్థ సిటీ బస్ సర్వీసులను ప్రవేశపెడుతోంది,

రైలు క్రిందపడి యువకుని ఆత్మహత్య

నిడదవోలు, ఏప్రిల్ 14 భీమవరం రైలులో మంచిలి స్టేషను వద్ద నెం.468 రైలులో ప్రయాణం చేస్తున్న గుర్తు తెలియని 30 సంవత్సరాల యువకుడు బయలుదేరే ముందు అతడు భోగీ క్రింద క్రింద పరిపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు ఆ వ్యక్తి వద్ద నిడదవోలు భీమవరం రైలు టికట్టు తన తూరం తెలిపే టికట్టు ఉన్నాయి.

వృద్ధురాలి మృతి

అనకాపల్లి ప్రాంతం నుండి యిటీవల దాన్వా కోరలకు కూలీలు వచ్చి తిరిగి వెళ్ళిపోతున్న వారిలో ఒకరికి కలరా సోకి ప్రయాణంలోనే మరణించినట్లు భావిస్తున్నారు ఆ మృతదేహంను నిడదవోలు ప్లాట్‌ఫారంపై ఎదలిమిగిలిన వారు వెళ్ళిపోయారు, రైల్వే సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ సూర్యనారాయణ దర్యాప్తు చేస్తున్నాడు

పిఠాపురం వద్ద అగ్ని ప్రమాదం

కాకినాడ, ఏప్రిల్ 14 . కాకినాడకు 20 కిలోమీటరుల దూరంలో పిఠాపురం మునిసిపాలిటీలోని చిట్టి కరణముల వాడలో నిన్న అగ్నిప్రమాదం సంభవించి 11 జాబితాకు ఇళ్ళు, రెండుపెంకుటిళ్ళు కాలిపోయాయి 25 కుటుంబాలవారు నిరాశ్రయులయినారు అస్తి నష్టం సుమారు 50 వేల రూపాయలు ఉంటుందని అంచనా. పిఠాపురం పైర్ ఆఫీసరు శ్రీ ఏలీషా తమ బృందంతో వెళ్ళి మంటలను అదుపులోకి తేచ్చారు, పిఠాపురం మునిసిపల్ చైర్మన్ శ్రీ బి శ్యామ ప్రసాద్, మునిసిపల్‌కమీషనర్ ప్రమాద స్థలాన్ని సందర్శించారు. (వి)

గోకవరం ఆర్.టి.సి. బస్‌డిపో ఆరంభం

రాజమండ్రి, ఏప్రిల్ 14 : ఇక్కడికి సమీపంలోని గోకవరం ఆర్.టి.సి. బస్ డిపోను రాజరాజనరేంద్ర ప్రాంతీయ సలహా మండలి అధ్యక్షులు, స్థానిక శాసన సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి నేడు ప్రారంభించాడు

ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ శ్రీ బుచ్చయ్యచౌదరి ఏజన్సీ ప్రాంతానికి గోకవరం, ఏలేశ్వరంలలో బస్ డిపోలు బాగా వుపయోగపడతాయని, రాజమండ్రి, కాకినాడ, అమలాపురం తదితర పట్టణాలకు గోకవరం మంచి బస్‌లు నడపటంవల్ల గ్రామప్రాంతాలలో ప్రయాణీకులకు వుపయుక్తంగా వుంటుందని పేర్కొన్నారు

సభకు అధ్యక్షత వహిస్తూ ఆర్టీసి విజయనగరం రీజియనల్ మేనేజర్ శ్రీ కె వి రామిరెడ్డి తూర్పుగోదావరి జిల్లాలో ఆర్టీసి గత ఏడాది 65లక్షల రూపాయల లాభాన్ని ఆర్జించినట్లు చెప్పారు

సుమారు 23 లక్షల రూపాయల వ్యయంతో గోకవరంలో ఆర్టీసి డిపోను నెలకొల్పటం జరిగిందని శ్రీ రామిరెడ్డి అన్నారు.

గోకవరం, ఏలేశ్వరం డిపోలు నెలకొల్పటం వల్ల ఈ ప్రాంతంలోని సుమారు 250 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన చెప్పాడు.

ప్రస్తుతం 10 బస్సులు ఈ డిపోకు వస్తాయని మరో నెలరోజులలోగా 24 బస్సులు వస్తాయని ఈ సంఖ్య త్వరితగతిని పెరిగి ఇక్కడి ప్రయాణీకుల అవసరాలను తీరుస్తుందని శ్రీ రామిరెడ్డి అన్నారు.

కోరుకొండ సమితి అభ్యర్థులు శ్రీ డి రాజేశ్వరరావు శ్రీ వాడ్రేవు సూర్యారావు ప్రభృతులు ప్రసంగించారు

ఆర్టీసి తూర్పుగోదావరిజిల్లా డివిజనల్ మేనేజర్ శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు

రాజమండ్రి డిపోమేనేజర్ శ్రీ ఆర్ వి బుచ్చిపాపారావు వందనసమర్పణ చేశారు

విషాహారం కారణం కాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 14 ఇక్కడ రెండవ టౌన్ పోలీస్‌స్టేషన్ లాకప్‌లో గొడ్డళ్ళ రామారావు చనిపోవడానికి విషాహారం కారణంకాదని ఇద్దరు వైద్యులు ఇక్కడ శ్రీ ఎం కృష్ణారావు న్యాయ విచారణ సంఘం ఎదుట ఆదివారం వాఙ్మూలం ఇచ్చారు

ఫిబ్రవరి 6న రామారావు మృతి చెందాడు శ్రీ కృష్ణరావు శనివారం ఇక్కడ విచారణ ప్రారంభించగా పోలీసు శాఖకు చెందిన 9 మంది సాక్ష్యం ఇచ్చారు.

రామారావు మృతదేహాన్ని పరీక్షించిన డా॥ కె ఆర్ కె ప్రసాద్, డా॥ కె. కృష్ణారెడ్డి ఆదివారం సాక్ష్యం ఇస్తూ, రామారావు చనిపోవడానికి కారణం విషాహారం తీసుకొన్నందువలన కాదని, నాడీ మండల అవలోధం వలన హృదయ చలనం ఆగిపోయిందని భయం, వత్తిడి శారీరక ప్రయాస కారణమని పేర్కొన్నారు

గతంలో ఎస్ ఏ గా ఇక్కడపనిచేసిన శ్రీ కె ఎస్. వ్యాస్ వాఙ్మూలం ఇస్తూ, ఎ.ఎస్ ఏ నివేదిక ఆధారంగా రామారావు విషం తీసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు గంటలో చెల్లడించి వున్నానని చెప్పాడు

రామారావుతోపాటు లాకప్‌లో వున్న సుబ్రహ్మణ్యం సాక్ష్యం చెబుతూ తాను ఆ రోజున ఉదయం 9 గంటల వరకు లాకప్‌లో వున్నానని, అప్పటివరకు రామారావు బాగానే వున్నాడని, అతడువాత తనను కోర్టుకు తీసుకొని వెళ్ళారని, అందువల్ల తర్వాత ఏం జరిగిందీ తనకు తెలియదని చెప్పాడు.

మండల రెవిన్యూ అధికారి శ్రీ బెనర్జీ సాక్ష్యం చెబుతూ, పోలీసు వర్తమానంపై తీసుకెళ్ళి వందనామా జరిపానని, రామారావు వద్ద ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వీటి దొరికిందని, రామారావు తండ్రి తనకు ఎవరిమీద అనుమానం లేదని ఇచ్చిన వాఙ్మూలాన్ని నమోదు చేసుకొన్నానని తరువాత శవాన్ని పరీక్షార్థం పంపించామని చెప్పారు.

లాకప్ హత్య కేసు

కరీంనగర్, ఏప్రిల్ 14 : సుప్రసిద్ధ వందితులు శ్రీమాన్ : క్రాల రేసాధ్యులు పద్మశ్రీ "కవయిత్రి తిలకా" బిరుదాంకిత వరిణయ కావ్య గ్రంథ రచయిత్రి విక్రాల శ్రీదేవమ్మ ఈ 6వ దివంగతులైనారు.



ఇటీవల సత్కరించబడ్డ సమితిలోని తిమ్మాపురంలో "పిడ్స్" సంస్థ చేపట్టిన నాడు మొక్కల కార్యక్రమాన్ని సందర్శించడానికి వచ్చిన పారెస్టు కన్సర్వేటరు ఎస్. కె. దాసుని, జిల్లా అటవీశాఖాధికారి ఇ. వెంకటరెడ్డిని, సంస్థ కార్యదర్శి ఎ. వి రమణని చిత్రంలో చూడవచ్చు



హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర చలన చిత్ర బహుమతుల ప్రదానోత్సవ సభలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చలన చిత్ర రంగ ప్రముఖులను సత్కరించారు. ముఖ్యమంత్రి నుంచి సత్కారం అందుకుంటున్నవారిలో రామోజీరావు, మురళీమోహన్, విజయశాంతి, నిర్మల. చరణ్‌రాజ్, సుత్తివేలు, వేటూరి సుందరరామమూర్తి, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, జానకిలను ఈ ఫోటోలో చూడవచ్చు.

100మంది కళాకారులకు సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 : ఆరు కోట్లమంది తెలుగుప్రజల సేవకు, ఆత్మ గౌరవానికి తాను పునరంకితమవుతున్నానని అక్షయనామ ఉగాది సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం, రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖ రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన ఉత్సవంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుమొన్నచెప్పారు.

వందమందికిపైగా రాష్ట్రానికిచెందిన సుప్రసిద్ధకవులు, రచయితలు, కళాకారులను ముఖ్యమంత్రి పట్టుశాలువాలు కప్పి సగౌరవం, ప్రశంసా పత్రాలతో ప్రభుత్వం కరవున ఈ ఉత్సవంలో సత్కరించారు. తెలుగుదనానికి, ప్రభుత్వాన్ని గడించి పెట్టిన కళాప్రతిభను, స్మరించుకొంటే తప్ప మనం భవిష్యత్తును తీర్చిదిద్దుకోలేమని ఆయన అన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఇదే లక్ష్యంతో ఏర్పాటు చేశామని, జాతిని, భాషను, సాంస్కృతిక వికాసాన్ని సంస్కరించుకోలేని ఏ జాతికి కూడా మనుగడ వుండదని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం ఉగాది క్షయ ఉగాదా లేక అక్షయ ఉగాదా అన్న వివాదాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వాధినేతగా తాను అక్షయ ఉగాదేనని అంటానని, ప్రజలకు అక్షయమే జరగాలని కోరుకుంటానని ఆయన చెప్పారు. ఉత్సవాలకు సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి ప్రతిభాభారతి అధ్యక్షత వహించారు. తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ తూమాటి దోణప్ప స్వాగతం చెప్పారు. శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగానే ఆధునిక తెలుగు సాహిత్యంలో కృషి చేసిన వారికి రు. 2500 ల నగదు అవార్డును కూడా బహూకరించారు. ఈ అవార్డు నందుకున్నవారిలో డాక్టర్ సి. నారాయణ రెడ్డి, శ్రీ బి. సుబ్రహ్మణ్యం, శ్రీ కె. చిరంజీవి, ప్రొఫెసర్ కె. ఇనాక్, డాక్టర్ వి. భాస్కర చౌదరి, శ్రీ జి. చెన్నయ్య, శ్రీ డి. రామలింగం, ప్రొఫెసర్ చేకూరి రామారావు, శ్రీమతి ఓలేటి కూరి లక్ష్మీకాంతమ్మ వున్నారు.

బెజవాడ పట్టాభి రామిరెడ్డి స్మారక బహుమతిని శ్రీ ముదిగొండ వీరభద్ర మూర్తికి, శ్రీ తిక్కవరపు రామిరెడ్డి స్మారక బహుమతిని శ్రీ ఆరుద్రకు, శ్రీ బులుసు బుచ్చి సర్వారాయుడు స్మారక బహుమతిని శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ మూర్తికి యిచ్చారు. వీరికి రు 1116ల నగదు బహుమతి ఇవ్వబడింది.

శ్రీ పుల్లెల శ్రీ రామచంద్రుడుకు, శ్రీమతి ఓటుకూరి లక్ష్మీ కాంతమ్మలకు చెరో రు. 2500 ల నగదు బహుమతిని యిచ్చారు.

సంగీతము, నృత్యం, డ్రామా, జానపద కళలలో అసమాన ప్రతిభలను కనబరిచిన 25 మంది కళాకారులకు రు. 1116 లను నగదు బహుమతిగా యిచ్చారు.

ఈ బహుమతి పొందినవారిలో శ్రీ నణ్ముఖ ఆంజనేయరాజు, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ, శ్రీ ఈమని శంకరశాస్త్రి, శ్రీ మారేమండ శ్రీనివాసరావులు వున్నారు.

డాక్టర్ సూర్యనారాయణరాసు హిందీలోకి అనువదించిన శ్రీ మహాభాగవతం శ్రీ అవేళ్ళ మల్లికార్జునశర్మ బ్రావిన తాళపత్రాల సాగరం పుస్తకాలను ఆవిష్కరించటంతో పాటు, ప్రహ్లాదభక్తి విజయం క్యాసెట్‌ను విడుదల చేశారు.

అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో అనేకమంది కవులు పాల్గొన్నారు.

ఉగాదిరోజున తెలుగు లలిత కళాతోరణంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రముఖ సినీనటి శ్రీమతి సి. రామమతి రామకృష్ణకు రమణమతి వెంకయ్య స్మారక అవార్డు అందజేశారు



ఉత్తమ చిత్రాల ఎంపికల న్యాయనిర్ణేతలు శ్రీ ఎల్. వి. ప్రసాద్, శ్రీమతి అంజలీదేవి, శ్రీ డి. వి. ఎస్. రాజులను ముఖ్యమంత్రి సత్కరిస్తున్న దృశ్యం.

వెంకటరమణమూర్తి శతకం ఆవిష్కరణ

పెద్దాపురం, ఏప్రిల్ 14 ఉగాది సందర్భంగా స్థానిక విజ్ఞానసమితి ఆధ్వర్యంలో మూర్తిశ్రీ దొంకాడ సత్యనారాయణమూర్తిరచించిన వెంకటరమణ మూర్తి శతకాన్ని డాక్టర్ బి. సూర్యనారాయణమూర్తి ఆవిష్కరించారు.

సభకు "ఉపన్యాస కోకిల" శ్రీ పమయం వీర్రాజు అధ్యక్షత వహించారు.

ఆ గ్రంథంలో అనేక పద్యాలను శ్రీ అల్లంరాజు లక్ష్మీపతి చదివి కవి అభిప్రాయాన్ని వివరించారు. కాలేజీ కరస్పాండెంటు శ్రీ మువ్వన వినయంకయ్య సమితితరపున మూర్తిశ్రీనిసన్మానించారు. పలువురు పురప్రముఖులు కూడా మూర్తి శ్రీని సన్మానించారు.

పలువురు పంపిన సందేశాలను శ్రీ ఇనుకపల్లి వీరభద్రరావు చదివారు. ప్రముఖ పౌరాణికవేత్తలు శ్రీ అంబటి సుబ్బన్న అండ్ కో వారు రు. 116/ ఇచ్చి సన్మానించారు.

పురప్రముఖులు శ్రీ తాళ్ళూరి కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజ్ఞాన సమితి అధ్యక్షులు శ్రీ దారా సుబ్బారావు ప్రభృతులు ప్రసంగిస్తూ మూర్తిశ్రీని ప్రశంసించారు.

తరువాత జరిగిన కవిసమ్మేళనంలో పలువురు కవులు పాల్గొని వారి రచనలతో శ్రోతలను మంత్రముగ్ధులుచేశారు.

మొదట సమితి కార్యదర్శి శ్రీ దేవరపల్లి గోపాలరావు స్వాగతం పలికి, చివర వందన సమర్పణ చేశారు. (క)

ప్రధాని పర్యటనతో కొత్త ఊపిరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 14 : ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ పర్యటన సందర్భంగా గుంటూరులో కనిపించిన బలప్రదర్శన కాంగ్రెస్ వాదులకు క్రొత్త ఊపిరి కల్గించింది. గత శాసనసభ ఎన్నికలలో మోరపరాజయంచూసిన అనంతరం తిరిగి రాష్ట్రంలో బలమైన రాజకీయశక్తిగా రూపొందగలమనే ఆశాభావాన్ని కల్గించింది.

బహిరంగసభ సందర్భంగా వేలాది లారీలలో గుంటూరుకు వచ్చిన ప్రజల సంఖ్య కాంగ్రెస్ (ఐ) నాయకుల అంచనాకు, శక్తికిమించిపోయింది.

కాంగ్రెస్ చరిత్రలో మొదటి సారిగా కిరాయి మనుష్యులతో కాకుండా బహిరంగ సభ నిర్వహింపగలిగామని ఒక సీనియర్ కాంగ్రెస్ (ఐ) నాయకుడు వ్యాఖ్యానించాడు.

ఎక్కడికక్కడ గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో పార్టీనాయకులు లారీలను ఏర్పరచి జన సమీకరణకై కృషిచేశారు. జన సమీకరపాలో జిల్లా, రాష్ట్రస్థాయి నాయకుల ప్రమేయం చాలా తక్కువగా కనిపించింది.

అధికార యంత్రాంగం బలం, అండదండలు లేకుండా, పార్టీ యంత్రాంగం ద్వారా స్థానికంగా జన సమీకరణ జరగడం పార్టీ నాయకులకే ఆశ్చర్యం కల్గించింది.

శ్రీ రామారావు పాలనపట్ల చెలరేగుతున్న అసంతృప్తి శ్రీ రాజీవ్ గాంధీ పర్యటనపట్ల గ్రామీణ ప్రజలలో ఉత్సాహాన్ని కల్గించింది. అయితే శ్రీ రాజీవ్ గాంధీ ప్రసంగం వినవచ్చిన ప్రజలకు కొంత నిరుత్సాహం కల్గించినట్లు తెలుస్తోంది.

శ్రీ రాజీవ్‌గాంధీ శ్రీ ఎన్. టి. రామారావుపై ఎక్కువగా విమర్శలు చేయక పోవడం, రాష్ట్ర సమస్యల పరిష్కారంలో స్పష్టమైన హామీలు ఇవ్వకపోవడం అందుకు కారణంగా విడిగమవుతోంది.

కాంగ్రెసు (ఐ) శాసనసభ పార్టీకి, పి.సి.సి. (ఐ)కు జరుగుతున్న ప్రచ్ఛన్న పోరాటంలో శ్రీ జలగం వెంగళరావు బలప్రదర్శనగా గుంటూరు సంబరం కనిపిస్తోంది. పి.సి.సి. (ఐ)లో శ్రీ వెంగళరావు నాయకత్వాన్ని గట్టిపరచడం, ప్రధానమంత్రికి తమ శక్తి సామర్థ్యాలు ప్రదర్శించడం లక్ష్యంగా వ్యక్తమవుతోంది.

కాగా గుంటూరు జిల్లాలో గ్రూపులను పరచి శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ కాసు కృష్ణారెడ్డి సమైక్యంగా పని చేయడం హర్షణీయ పరిణామంగా నాయకులు భావిస్తున్నారు.

ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా భారీ సన్నాహాలను స్వయంగా పర్యవేక్షించిన రాజ్యసభ సభ్యుడు, పి. సి. సి. (ఐ) కోశాధికారి శ్రీ రాయపాటి సాంబశివరావు రాష్ట్ర రాజకీయాలలో నూతన శక్తిగా నిరూపించుకొన్నారు.

బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం హాజరుకాకపోవడం, గుంటూరులో ఉన్న అడుసు. ముందరోజే హైదరాబాద్‌కు వెళ్ళిపోవడం ఆయనకు అనుకూలంగా ఉండే ముగ్గురు కాసన సభ్యులకు సన్నాహాలలో అంతగా ప్రాధాన్యత లభించకపోవడం ఈ సందర్భంగా గమనీయం.

ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా శ్రీ భవనం వెంకట్రాం జారీచేసిన ప్రకటనలో ప్రధాన మంత్రి దంపతులు సామాన్య ప్రజల హృదయాలమండి మద్దతును ఆశిస్తారని, దుర్దేశ్యాలతో స్వార్థపర వర్గాలు వ్యక్త పరిచే జరీదయిన స్వాగతాలనుకోరారని పేర్కొంటూ పి. సి. సి (ఐ) నాయకత్వంపై తమ అసంతృప్తిని బహిరంగ పరచాడు.

ముందుగా ప్రకటించిన విధంగా ఊరేగింపును జరుపక పోవడాన్ని గమనిస్తే ప్రజలు ఉత్సాహంతో ముందుకు వస్తున్నప్పటికీ వారిని నడిపించగల నాయకత్వం కాంగ్రెస్ పార్టీలో లేదా అన్న సందేహాన్ని పలువురిలో కల్గిస్తోంది.

బహిరంగసభ, ఊరేగింపు చాలా అసంతృప్తితంగా జరిగాయి. బహిరంగ సభలో ఉత్సాహంతో ప్రజలు వేదికపైకి త్రోసుకొస్తుంటే ఏర్పడిన తీవ్ర తొక్కిసలాట సందర్భంగా ప్రజలను కాంతపరచి, కూర్చోపెట్టగల నాయకులే కనిపించలేదు.

అనేక రాజకీయ ఉద్యమాలకు రంగస్థలమైన గుంటూరులో ప్రధానమంత్రి పర్యటన సహితం రాష్ట్ర రాజకీయాలలో తగు మార్పుకు దారితీయగలని కాంగ్రెస్ నాయకత్వం ఆశిస్తున్నది.

ఏలూరు, ఏప్రిల్ 14 : జీవితబీమా సంస్థ ఏలూరు శాఖ 85-86 లో అధికంగా ఆదనగా రు. 6.84 కోట్లు వ్యాపారంచేసి గత ఏడాదిలో కంటే అదనంగా 36 శాతం చేసిందని డ్రాంచి మేనేజరు శ్రీ ఉన్నవ శేషగిరిరావు తెలిపారు. (వి)

అనుమానంతో భార్య హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 : చెడు తిరుగుళ్ళు తిరుగుతున్నదనే అనుమానంతో ఒక వ్యక్తి తన తమ్ముడి సహకారంతో తన భార్యను హత్య చేసిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది. ఈ సంబంధన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో నేటి మధ్యాహ్నం జరిగింది.

కళ్యాణదుర్గంకు చెందిన నాగరాజ్ (25) బ్రతుకు తెరువుకై వచ్చి ఉప్పరపల్లిలోని కంట్రాక్టర్ వద్ద వుంటున్నాడని, తన భార్యకు ఎవరితో నో అక్రమ సంబంధం వున్నదనే అనుమానంతో తమ్ముడు రామాంజనేయులతో కూడబలుక్కుని తన భార్య గంగమ్మ గొంతును తాళ్ళతో బిగించి ఊపిరాడకుండా చేసి చంపివేశాడని పోలీసులు తెలిపారు. హంతకులిద్దరినీ అరెస్టు చేసి ఇన్‌స్పెక్టర్ శ్రీ అశోక్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బరోడాలో ఆరుగురి ఆత్మహత్య

బరోడా, ఏప్రిల్ 14 : బరోడాలో గత నాలుగు వారాలలోను కనీసం ఆరుగురు తమ జీవితాలను అంతం చేసుకున్నారు.

ఈ ఆత్మహత్యలకు ప్రేమ వైఫల్యం, మానసిక వ్యధ, కుటుంబ కలహాలు కారణాలుగా పేర్కొనబడుతున్నది.

వివాహాలు

తణుకు : ప్రముఖ పౌరోహిత్యవేత్త శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ మనుమరాలు (కీ.శే.విదడవోలు మృత్యుంజయరావు పుత్రిక) వి. సౌ. చంద్రమతికి పమిళ్ళ గూడెం వాస్తవ్యులు శ్రీ బొబ్బరవు హనుమంతరావు పుత్రుడు వి. పణీంద్రకు ఇచ్చి వైభవంగా వివాహం జరిగింది.

* * *

తణుకు : శ్రీ చిట్టూరి వెంకటేశ్వరరావు పుత్రిక చి॥ సౌ॥ క్రమరాంబను కుడుమద్దాలి వాస్తవ్యులు శ్రీ కొవరాజు తెంగయ్య పుత్రుడు చి॥ విజయగోపాల్‌కి ఇచ్చి వైభవంగా వివాహం జరిగింది.

* * *

అత్తిలి : శ్రీ తోట సత్యనారాయణ పుత్రిక చి॥ సౌ॥ మణిని పొలమూరు వాస్తవ్యులు కీ॥శే॥ అళ్ళ వెంకట్రావు పుత్రుడు చి॥ మురళీకృష్ణకి ఇచ్చి వివాహం జరిగింది.

పాలనావ్యవస్థలో మార్పుకై ఉన్నతాధికార సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్14 : దేశంలో పరిపాలనా వ్యవస్థలో తీసుకొనిరావలసిన మార్పులగురించి పరిశీలించేందుకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించబోతున్నట్లు మొన్న అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాలలో జరిగిన చర్చలో మాట్లాడుతూ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రకటించాడు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ధారాగోపి నిన్నా విలేఖరులకు నేడు ఈ విషయం వెల్లడించాడు. దేశంలో మారుతున్న పరిస్థితుల కనుగుణంగా మానేజ్‌మెంటు పద్ధతుల్లో అనుసరించవలసిన వ్యూహంపై కళాశాల ఏర్పాటుచేసిన చర్చా గోష్ఠిలో ప్రధాని 3 గంటలపాటు ఎంతో ఆసక్తికరంగా స్వేచ్ఛగా చర్చలో పాల్గొన్నారని ఆయన వివరించారు.

సమస్యలుగా వుంటూ నియంత్రృత్వ ధోరణి ప్రదర్శించిన అధికారులను ఎంపిక చేసి పరిపాలనా వ్యవస్థలో మార్పులను నూరించే దార్యతను అప్పగిస్తామని ప్రధాని పేర్కొన్నారని ఆయన తెలిపారు.

వివిధ రంగాలకు చెందిన మొత్తం 20 మంది నిపుణులు ఈ చర్చల్లో పాల్గొన్నారనీ, ప్రధానితోపాటు ఆయన ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీమతి సరళా గ్రోవర్, ప్రధాని సలహాదారులు శ్రీమతి మణికాడ్ అయ్యర్, శ్రీ హబీబుల్లాకూడా హాజరయ్యారని చెప్పారు.

కంభం పట్టణ కాంగ్రెస్ కార్యవర్గం

కంభం, ఏప్రిల్ 14 : పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం కంభం సర్పంచ్ శ్రీసయ్యద్‌మహబూబ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చెగిరెడ్డి వెంకట మురళీ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కంభం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ గంగారావు ఓదయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ షేక్ ఈసూప్ వరీప్ బాషా కణతం వీరభద్రారెడ్డి, కార్యదర్శి శ్రీ పన్నెది రమేష్‌బాబు, ఉప కార్యదర్శి శ్రీ కదం శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులు శ్రీ పఠాన్ అబ్దుల్‌ఖాన్, పయ్యాడ్ ఆసీప్, విద్యుహాణ కార్యదర్శులు శ్రీ పయ్యాడ్ అల్లాప్, శ్రీ కనక పుష్పారావు, కోశాధికారి అలంపల్లి వెంకట రమణ, ఇంకా కొంత మంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకొన్నారు. (క)

జీపు ప్రమాదంలో ముగ్గురి మృతి

విజయనగరం, ఏప్రిల్ 14 : ఇక్కడికి 30 కిలోమీటర్ల దూరంలో గజపతి నగరందగ్గర బొండేపల్లి గ్రామంవద్ద నిన్న ఒక జీపును లారీ ఢీకొన్నపలితంగా జీపులో ప్రయాణం చేస్తున్న ముగ్గురు వ్యక్తులు చనిపోయారని రూరల్ పోలీసుల సమాచారం ద్వారా తెలిసింది.

జీపులో అరుగురు ప్రయాణంచేస్తున్నారని, అందులో ఇద్దరు ప్రమాదం జరిగినస్థలంలోనే మరణించారని, డ్రైవరు గజపతినగరం ఆస్పత్రిలోను మరణించినట్లు పోలీసులు చెప్పారు. ఇద్దరిని తీవ్రమైనగాయాలతో ఇక్కడి మహారాజా ఆస్పత్రిలో చేర్చారు.

జీపు ఇచ్చట నుంచి ఒరిస్సాలోని ధమతోడికి వెడుతుండగా రామభద్రపురం నుంచివచ్చే లారీ ఢీకొంది.

లారీడ్రైవరు పరారీలో ఉన్నాడని పోలీసులు చెప్పారు. సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ టి. ఎస్. ఆర్. కృష్ణయ్య దర్యాప్తు చేస్తున్నారు.

అతుల్య ఘోష్ పరిస్థితి విషమం

కలకత్తా, ఏప్రిల్ 14 : ప్రమాదకర పరిస్థితిలో నిన్న ఇక్కడి సర్పింగ్ హోంలో చేర్పించబడిన కాంగ్రెసునాయకుడు శ్రీ అతుల్య ఘోష్ పరిస్థితిలో మార్పులేదు.

శ్రీ ఘోష్ ఇప్పటికీ అపస్మారక స్థితిలోనే వున్నట్లు ఆస్పత్రి వర్గాలు పి.టి.ఐ విలేఖరికి తెలిపాయి.

ఉగాది పండుగరోజున వేదపండితులు, ప్రముఖ పురాణ ప్రవచనకర్త శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రిని సత్కరిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు. డా. సి. నారాయణరెడ్డివి కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

"అన్నమాచార్య" చిత్ర నిర్మాణానికి మూలకథను అందించినందుకు నిర్మాత శ్రీమతి డి. సీతావర్మరాజు నటిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నాయని శ్రీమతి కోటాజాని సత్కరిస్తున్న దృశ్యం.

కలువబాల

ఏడిప్రతి వెల : రు. 2.50

ఏప్రిల్ 16-30 సంచిక

కథలు:
ఆడవాళ్లంతా ఇంతేనా?
పరిది

సీరియల్స్:
స్వర్గం చేజారిందా?
ఓ నీరజ కథ

నవలిక:
అనుభవం నేర్పిన పాఠాలు

వ్యాసాలు:
ఎండాకాలంచిట్కాలు, వడదెబ్బకుచికిత్స, నా కంఠం అన్నమాచార్యుల కీర్తనలకే అంకితం, సంగీత పాఠాలు ఎందుకు, మామిడిపళ్లతో.....

ఇంకా : మహిళా వికాసం, అతివలు మీకు తెలుసా? మ్యూజిక్, ఆరోగ్యంకోసం దుచులు, విడాకులకు కారణాలు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం చైత్రమాస శు షష్ఠి: మంగళవారం
1986వ సం ఏప్రిల్ 15: మంగళవారం శు షష్ఠి: రా. 1-22. మృగశిర. వ 10-52. వర్జ్యం రా 8-13 మొదలు 10-00 వరకు
1986 వ సం ఏప్రిల్ 16 బుధవారం శు సప్తమి: రా. 3-19. ఆర్ద్ర: వ 1-35. వర్జ్యం రా 2-43 మొదలు 4-28 వరకు.

శ్రీ క్షయనామ సం చైత్రమాస శు షష్ఠి 15-4-1986 మంగళవారం

జాతీయ నాయకుల బాధ్యత

—*—

ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధీ గుంటూరులో అన్న మాటల ప్రకారం తెలుగుగంగ, పోలవరం వంటి పథకాలకి సంబంధించిన వివరాలనీ, ప్రతిపాదనలనీ రాష్ట్ర ప్రభుత్వం పరిపరిలిసి ఉంది ఇవి అందిన తరువాత కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వగలదని ఆయన అన్నారు మాటలే తప్ప స్పష్టమయిన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం పద్ద నుంచి రావటం లేదని శ్రీ రాజీవ్ గాంధీ అన్నారు. ప్రధానమంత్రి ఈవ్యాఖ్య చేసినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ రామారావు పక్కనే ఉన్నారు కాని దీనికి సమాధానం చెప్పలేదు బహుశ తాను సమాధానం చెప్పటానికి అది సందర్భకాదని ఆయన అనుకుని ఉండవచ్చు. ఏదిఏమయినప్పటికీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణలు జరగటం ఆందోళనకరంగానే ఉంటుంది ఒక్కొక్కరు ఒక్కొక్కటి చెబుతూ ఉంటే జనం ఏది నమ్మాలి? కొన్ని వాస్తవాలని తెలిసేందుకు ఎవరినయినా నియమించటానికి వీలు ఉంటుందా? రాష్ట్రాల మధ్య వివాదాలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించేందుకు సంఘాలని వేస్తూ ఉంటారు కేంద్రం-రాష్ట్రాల మధ్య సంబంధాలని పరిశీలించే సంఘాలు అవతరించాయి. కేంద్రం నుంచి తగినంత సహాయం లభించటంలేదన్న ఆరోపణలకి ఆర్థిక సంఘాల నివేదికలు చాలవా? ఏ సంఘం రూపొందినా దాని నివేదిక వెలువడేప్పటికి పరిస్థితులు ఎంతో మారిపోవచ్చు. కొన్ని సంవత్సరాల కింద విశాఖఉక్కు మిల్లు కోసం ఆంధ్రలో ఒక పెద్ద ఉద్యమం చెలరేగింది ఇటీవలి కాలంలో పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని నినాదాలు వినపడటానికి ప్రోత్సాహం కల్పించారు శ్రీ ఎన్ టి రామారావు స్పష్టంగా కేంద్రానికి వ్యతిరేకంగా ఉండే ఉపాయాలనే అనుసరిస్తున్నారు ఆయన, కేంద్ర మంత్రులు, ప్రధాన మంత్రి చెప్పేమాటలు జనసామాన్యంలో అయోమయం సృష్టిస్తున్నాయనటంలో సందేహంలేదు. వీరందరూ కూడా ఈ అయోమయం తొలగిపోవటానికి తొడ్పడాలి

రాష్ట్రాలకి చెందిన రాజకీయ నాయకులకి ప్రాజెక్టులు అతిముఖ్యంగా కనపడటం సహజం తమిళనాడు, పశ్చిమ బెంగాలు వంటి రాష్ట్రాలు ప్రాజెక్టులు తెచ్చుకోవటంలో ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ చాకచక్యం చూపించేవి అని అంగీకరించాలి. "చూపించేవి" అనటానికి కారణం లేకపోలేదు ఇటీవలికాలంలో ఈ రాష్ట్రాలలో అధికారంలో ఉన్నవారు తమ రాష్ట్రాలలో పారిశ్రామికాభివృద్ధి, తక్కిన రకాల అభివృద్ధి వయితం కొంచెం వెనుకబడినట్లు చెబుతూ ఉంటారు ఆంధ్ర ప్రదేశ్ నాయకులు మొదటినుంచీ ప్రాజెక్టులు తెచ్చుకునే విషయంలో వెనుకబడి ఉండేవారుగా పేరు పొందారు. శ్రీ రామారావు మాత్రం వీలయినప్పుడెల్లా కేంద్రం సహాయ సహకారాలని గురించి చెబుతూ ఉంటారు శ్రీ రాజీవ్ గాంధీ తమ గుంటూరు ప్రసంగంలో (తమ రాష్ట్రం అయిన) ఉత్తరప్రదేశ్ కన్నా ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ సహాయం లభిస్తోందని అన్నారు. ఇది నిజమేనా? ఇలాగ జరుగుతూ ఉంటే ఉత్తర ప్రదేశ్‌కి చెందినవారు ఎందుకు ఊరుకుంటున్నారు?

తెలుగుగంగ ఒక వివాదాస్పదమయిన ప్రాజెక్టు అయి కూర్చుంది కర్ణాటక, మహారాష్ట్రల నాయకులు దీని విషయమయి పేచీలు పెడుతున్నారు. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ కలిసి చర్చలు జరిపి సమస్యలని పరిష్కరించుకోవాలని ప్రధానమంత్రి సూచించారు ఈ సూచన శ్రీ రామారావుకి అంతగా నచ్చినట్లులేదు. ప్రాంతీయ నాయకులు లేపే వివాదాలని జాతీయ నాయకులు పరిష్కరించటం సమంజసంగా ఉంటుంది. వారు ఎవరివిక్షమూ పక్షంచకుండా నిష్పక్షపాతంగా తీర్పులు ఇవ్వాలి. భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలు మొదలయి ముప్పయి అయిదువేళ్లు అయింది ఈ కాలంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో మార్పులు ఎన్నో జరిగాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా కంటికికనబడే అభివృద్ధి జరిగినట్లు అంగీకరించాలి కాని జరగవలిసినంత జరగలేదని ఎవరయినా అనుకున్నా, అన్నా తప్పులేదు ఇటువంటి విషయాలు చర్చల ద్వారా తెలిసే మంచిది అనవసరమయిన ఘర్షణ ఎవరికీ మేలు చేకూర్చలేదు.

భారతీయ రైల్వేలలో ఆగ్నేయ రైల్వే దే పయిచెయ్యి!

భారతదేశంలోని రైల్వేవిభాగాలలో ఆగ్నేయ రైల్వేదే పయిచెయ్యిగా ఉంటోంది ప్రయాణికుల పంబ్యాలో, సరుకురవాణాలో ఈ విభాగం నుంచి పెంపుదల సాధించింది

ఇదంతా ఒక రోజున జరిగిన పని కాదు: ఎన్నో సంవత్సరాల కృషి ఫలితమే ఈ అభివృద్ధి అంతా రైల్వే మండలాలలో ఆగ్నేయరైల్వే పనిచేసే దంత సమర్థవంతంగా ఇంకేదీ పని చెయ్యటంలేదు

1947కి అరవయి సంవత్సరాల ముందు బెంగాల్ నాగపూర్ రైల్వే (బి ఎన్ ఆర్)ని స్థాపించాడు బ్రిటిషు వారు ఆదవులలో ఇనుపఖనిజాలు వేసిన ఈ సంస్థ తన చిహ్నంగా పెద్దపులి జాతి పాములని ఎన్నుకోవటంలో వింతలేదు: స్వరాజ్యం తరువాత ఈ కంపెనీయే ఆగ్నేయ రైల్వేగా రూపొందింది(1-8-1955 నాడు)

ఈ రైల్వేమండలంద్వారా విశాఖపట్నం కలకత్తారేవులు, బెంగాల్ బీహారు బొగ్గుగనులు, ఇతర ఇనుము ఖనిజాలుకల ప్రాంతాలకి సేవచెయ్యటానికి వీలుకలుగుతోంది హాల్దియా, పారాదీప్ రేవులకి కూడా ఈ రైల్వే సేవచేస్తోంది

1987లో బి ఎన్ ఆర్ శత జయంతి ఉత్సవాలు జరుగుతాయి ఆ సంవత్సరంలో ఆగ్నేయరైల్వే

అనూప్‌సింగ్
జనరల్ మేనేజర్
ఆగ్నేయరైల్వే

ఉంటోంది ఆగ్నేయరైల్వే

నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో ఆగ్నేయరైల్వే 845 లక్షల టన్నుల సరుకు రవాణా చెయ్యగలదని అందనా ముందు 810 లక్షల టన్నుల సరుకురవాణా సాధిస్తుంది అప్పటికికూడా ఈ రైల్వేకి పెద్దపులి, జాచుపామే చిహ్నంగా ఉండగలవు: ఈ విధంగా దూర-లవివ్యత్తులకి పంతెనగా ఉంటోంది ఆగ్నేయరైల్వే

నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో ఆగ్నేయరైల్వే 845 లక్షల టన్నుల సరుకు రవాణా చెయ్యగలదని అందనా వేశారు దానిని 825కి పెంచవలసి వచ్చింది 825 కాస్తా 845 అయింది: ఉక్కు బొగ్గు, రాతువులు- అన్నిరకాల సరుకులూ ఇంకా ఇంకా ఎక్కువగా రవాణా అవుతున్నాయి మరి! ఆగ్నేయరైల్వేకి ఈ అభివృద్ధి ఒక వరాలు ఆ వరాలని అన్నివిధాలుగానూ ఎదుర్కొనగలదు ఆగ్నేయ రైల్వే:

బొగ్గు రవాణాకి సాధారణంగా రోజుకి 3000 వాగనులు లోడ్ అయితే ఇప్పుడు 5000 దాకా అవుతున్నాయి

విశాఖపట్నం పెట్రోలు రిఫయినరీ కాలుకు రవాణాకూడా అతి ముఖ్యమయినది ఇక్కడ ఆ రైల్ వారు దినానికి 220 వాగనులు లోడ్ చేస్తాడు

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) ఉత్పత్తి దాగా జరగటంలో ఆగ్నేయరైల్వేకి పని పెరిగింది.

రాబోయే సంవత్సరాలలో జరగబోయే విశేషాల అంచనాలు కొన్ని ఇలాగఉన్నాయి

* 1990లో ఆగ్నేయ రైల్వే సరుకురవాణా 1200 లక్షలటన్నులు ఉండగలదు.

* బొకారో, బిలాయి, జాజ్, విశాఖ ఉక్కుకంపెనీల ఉత్పత్తులు పెరిగి ఆగ్నేయ రైల్వే వ్యాపారం కూడా పెరుగుతుంది

* ఒరిస్సాలోని బారత్ అల్యూమినియమ్‌సంస్థ దాగా అభివృద్ధిచెందటం చేత ఆ రైల్. రవాణా అభివృద్ధి చెందుతుంది 1990 నాటికి ఇంత అల్యూమినియం రవాణాచేసే రైల్వే ప్రపంచంలో ఇంకేదీఉండదేమో!

* కిరిబురూ బొకారో లైను దేశంలోకెల్లా ముఖ్యమయిన రవాణా లైనుగా రూపొందగలదు

ఆగ్నేయరైల్వే కృషిని స్టేట్స్ మన్‌వంటి పత్రికలు మెచ్చుకుంటున్నాయి

1984-85లో ఆ.రైల్ కెక్కలు రు 143, 68 కోట్లు మిగులు చూపిందాయి

1985-86 లో మిగులు రు 200 కోట్లు ఉండవచ్చునని అంచనా

దేశంయొక్క ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మంచి పరిణామాల ప్రభావం ఆగ్నేయ రైల్వేమీద ఉండకుండా ఉండదుకదా! రేపటి రోజులే ఒక నాటికి నిన్నటి రోజులు కాగలవు ఆగ్నేయ రైల్వేకి ముందు ముందు మంచి రోజులే కాని రావు. అని ఆ సంస్థవారు ధైర్యంతో ఎదురు చూస్తున్నారు!

కబుర్లు

ఒకరోజు ఎదో పుస్తకం తిరగేస్తుంటే స్పీచ్‌యిజ్ సిల్వరెన్, సైలెన్స్ యిజ్ గోల్డెన్, అన్నమాట కనబడింది ఒకప్పుడు తక్కువ మాట్లాడేవారిని మితభాషి అని తూచి మాట్లాడుతాడని మెచ్చుకొనేవారు వాయుకుల లక్షణాలలో మితభాషిత్వము ఒకటిగా వర్ణించారు శ్రీ రామచంద్రుని మితభాషిగా వర్ణించారు

కాలం మారింది భావాలు అభిరుచులూ గూడా మారాయి ఇప్పుడు కబుర్లు ఎంత ఎక్కువచెప్తే అంతగా రాణిస్తున్నారు విజంగా చతురుడ్డి కళలలో కబుర్లు చెప్పటంకూడా ఒక కళగానే పరిగణించాలి, తక్కువ మాట్లాడు ఎక్కువ కృషి చేయి అన్నసూక్తిని పాటించేవాళ్లు యీ రోజులలో ఎందుకూ పనికిరాని పనులు పురుషులయినా, స్త్రీలయినా, వ్రతివారికి కొన్నికొన్ని సమయాలలో కబుర్లు చెప్పాలనే ఉంటుంది

ఈ కబుర్లు చెప్పటాన్ని రెండు రకాలుగా విభజించవచ్చు కథాకథన పద్ధతి, రెండు సంభాషణ పద్ధతి కథాకథన పద్ధతి ప్రకారం కబుర్లు చెప్పేవాళ్ళు ఎక్కడికెళ్ళినా నెగ్గుకొస్తారు వాళ్ళకి ఏదో ఒక విషయం ప్రవాహంలా చెప్పటమే పని అవతలివాళ్ళు ఏదో ఒకపని చేసికుంటూ ఒక చెవి యిటు పారేస్తారు కాలక్షేపం అవుతుంది వాళ్ళ భావాలకి మాటలకి ఎదుటివాళ్ళు ఎంత విలువ యిస్తున్నారు లోతు పీలవుతున్నారా అనే దృష్టి కనబడదు వంట వండేటప్పుడు పోపులో మిరపకాయ ముక్క వేగటం దగ్గర నుండి అంతర్జాతీయ రంగంలో పెట్రోలు ధర పెరగటం వరకూ అనర్గళంగా సాగుతాయి వీరి కబుర్లు ఇందులో వాళ్ళ కుటుంబంలోని ప్రతి ఒక్కరి యొక్క గొప్పతనం ప్రత్యేకత ప్రతి విషయం ప్రకటితమయేటట్లు చెబుతాడు.

ఇంకా సంభాషణ పద్ధతిలో కబుర్లు చెప్పేవారు కొందరుంటారు. వీరు ఎదుటివారి భావ ప్రకటనకి కూడా కొంచెం దాన్ను యిస్తారు ఎంత మాట్లాడ వద్దని గంభీరంగా వుండేమనిషైనా వారిమనసులోని భావాలు బయటికి వచ్చేటట్లు చేస్తారు

ఇంకా దర్బా పద్ధతి. దాగ్వివాద పద్ధతికూడా వున్నాయి ఇటువంటి కబుర్లలో సాహిత్య చర్చలు యింకా కృతి మించిలే వాగ్వివాదములు అవుతాయి రాజకీయాల గురించి చర్చ ప్రారంభిస్తే యిక చెప్పనే అక్కరలేదు

ఇంత కొంతమంది వారి అనుభవాన్ని చిక్కని అల్లికతో చక్కని కథలతో మనిముందు వుంచుతారు మరి కొంత మంది ఎదుటివారికి సునాయాసంగా సలహానిచ్చేస్తూంటారు

వెనకటికి ఒక రచయిత్రిని మీద యిందరి నమస్యలకి పరిష్కారంచూపిస్తూ సలహాలెలాయిస్తారు అని అడిగితే సమస్యలు నావికావు గనుక అని సమాధానం చెప్పేరు.

ఇంకాకొంతమంది కబుర్లని కేవలం దాణాలతో పోల్చవచ్చు నేనే కాదు ప్రఖ్యాత కవి కరుణశ్రీగారే యిలా అన్నారు "రివ్యూనంటోయి యొక హంప చెక్కక్రింద గుచ్చుకొని యెద నుర్విముక్తరీరిముకుమమ మకుమార సుజన మానిసమందు మ్రుక్కుడి కళోంకర్కశ వాక్కువోలె.

మరికొందరు తమకు అసాధ్యమయిన పని ఏదీలేదనిచెబ్తూ తోటివారిని తమచుట్టూ తిప్పకుంటారు కొందరు తమ కబుర్లు వినటం మనకొక అలవాటుగా మారేటట్లుచేయగలరు, వారి కబుర్లువినని రోజున మనకి కాఫీ టీ త్రాగనట్లుగా అవిపించతుంది, ఇలా యీ కబుర్లని గురించి ఎన్నైనా కబుర్లుచెప్పచ్చు

—శేషభట్టరు సీతాదేవి

కథా కాలక్షేపములు

ఆర్యా, విజయవాడ ఆకాశవాణి కేంద్రము నుండి తెలుగులో ప్రసారం చేయబడుతున్న హరికథా కాలక్షేపములు ప్రతి ఆదివారం బుధవారాలలో రాత్రి 10 గంటల ప్రాంతంలో వుంటున్నవి కార్యక్రమం ఎదిగంటలకు ప్రారంభమై 11 గంటలకు ముగియుచున్నది హరికథా కాలక్షేపములను అందర్నీ ఆకర్షించుచున్నను, ముఖ్యంగా వాటిపై వయసు మళ్ళినవారు ఎక్కువమక్కువ చూపటం కద్దు అయితే ఆ కార్యక్రమాన్ని పెద్దవాళ్ళు వయసుమళ్ళినవాళ్ళు రాత్రి 10 గంటల నుండి 11 గంటల వరకు నిద్ర మేల్కొనటం, వారికి ఆరోగ్యరీత్యా యోగ్యంకాదు ఎదుకంటే పెద్దవాళ్ళు పెందలకడనే భోజనంచేసి విశ్రాంతి తీసుకోవాలంటాడు అయితే ఈ హరికథల కార్యక్రమంమూలాన వాడు సకాలంలో నిద్ర పోవటానికి అవకాశంలేదు విశేషమైన కథాకాలక్షేపాన్ను వదులుకోలేకపోతాడు ఆ కార్యక్రమాలు వున్నరోజున నిద్రా ఆహారాలు సమయాలను పాటించేవారికి పెద్దచిక్కే

హరికథ కార్యక్రమమూలాన రాత్రి 9-30 గంటలకే ముగిసేటట్లు యేర్పాటు చేయవలసింది

వెలివెల సాంబశివరావు, హమారి సంమముల సీనియర్ ఇన్‌స్పెక్టరు రత్ననిలయం ఎ టి అగ్రహారం గుంటూరు-522 004

భవనం మార్చాలి

ఆర్యా, పశ్చిమ గోదావరిజిల్లా యలమంచిలి మండలంలోని మేడపాడు గ్రామములో అరుంధతిపేటలో కట్టవలసిన ప్రాథమికపాఠశాల (ఎలిమెంటరీ) భవనము అరుంధతిపేటలో కట్టకుండా అరువత్రివద్ద నిర్మాణం జరుగుతున్నది

పొన్నాడ ప్రకాశరావు వెంకటాలశాలిశాకుమారి కేరాఫ్ సూర్యకుమారి మేడపాడు.

తెలుపు

కాలేజి కావాలి

ఆర్యా మహబూబ్‌నగర్ జిల్లాలింగాల మండల కేంద్రములో జూనియర్ కాలేజి లేనందున విద్యార్థులు అనేక అవస్థలు పడుచున్నారు కొనసమస్యుడు రాష్ట్ర మంత్రి అయికూడా ఇక్కడ కాలేజి ఏర్పాటు చేయించక పోవడం శోచనీయం ఇక్కడ కాలేజీ లేనందున విద్యార్థులు, కొన్నాగుల అచ్చంపేట గ్రామాలకువెళ్ళి చదువుకుంటున్నారు. ఇక్కడ పోలీస్టేషన్ కూడాఉన్నది కాని కాలేజిలేదు మండలానికో జూనియర్ కళాశాల పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం ప్రభుత్వం వాగ్దానంచేసింది ఈ మండలములో గిరిజనుల జనాభా అత్యధికంగా ఉంది మండలకేంద్రములోని రాయవరము అంబట్‌పల్లి, అవుసలిపుంట చెన్నంపల్లి దారారం, చూపల్లి, గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇతర పట్టణాలకు వెళ్ళి చదువుకుంటున్నారు లింగాల మండలంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి

కొమ్మ వెంకటస్వామి రాయవరం అంబట్‌పల్లి పోస్టు (మహబూబ్ నగర్)

మరుగుదొడ్లు

ఆర్యా అమలాపురం తాలూకాలో మరుగుదొడ్లులేని గ్రామము విలవటకటి ముఖ్యముగా స్త్రీలుఎంతో ఇబ్బందిపడుచున్నారు

కోలాల లచ్చిదాసు విలవ

కూచిపూడి నాట్యం

ఆర్యా, కూచిపూడి భరతనాట్యం ప్రపంచ ప్రసిద్ధిపొందినది అటువంటి భరతనాట్యానికి పుట్టనిల్లు అయిన "కూచిపూడి"కి తగిన గుర్తింపులేదు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములవారు శ్రద్ధవహించి "భరతనాట్యానికి అభివృద్ధి కేంద్రంగా కూచిపూడిని అభివృద్ధి చెయ్యాలి "ఆంధ్రదేశమే కాకుండా భారతదేశ ప్రజలు గర్వపడేటట్లుగా కూచిపూడిని తీర్చిదిద్దాలి "

భమిరిశెట్టి చిదంబరరావు, 3-216, తిలక్‌రోడ్డు, గుడివాడ-521301

ఓవర్ బ్రిడ్జి కావాలి

ఆర్యా, ఈ "రాజమహేంద్రవరం" లోని, "శంభూనగర్" ప్రాంతంలో "రైల్వే ట్రాక్"కు అవతలున్న, సత్యసాయి పారశాల పెంటపెన్స్ పారశాలల కాలూకు విద్యార్థినీ, విద్యార్థులు స్కూలుకు వచ్చే, పోయే సమయాలలో రైల్వే లైన్స్‌ను దాటి వెడుతూవుంటారు ఇది అతి ప్రమాదకరమైన విషయం

ముప్పుఎప్పటికైనా యీ వందలాది పిల్లల శ్రేయస్సుదృష్ట్యా యీ ప్రాంతంలో "ఓవర్ బ్రిడ్జి" నిర్మాణం చేయాలనడం అత్యవసరమైన కర్తవ్యంగా హర్షణీయం వున్న ఏ మనిషికైనా స్ఫురించి తీరుతుంది

—బచ్చు వీర్రాజు, నెహ్రూ జంక్షన్, రాజమండ్రి-1

సమర్థన

ఆర్యా. 6-4-86 ప్రచురింపబడ్డ గాంధేయవాది యొక్కలేఖను నేను సమర్థిస్తూ నా అభిప్రాయాలు వ్రాస్తున్నాను శ్రీ కత్తి పద్మారావుకు యిదే బహిరంగలేఖ కూడా

గాంధీని, నెహ్రూను జ్ఞప్తికి యుంచుకున్న జాతి భగత్‌సింగ్, అంబేద్కర్‌లను ఏనాటికీ మరచిపోలేదు పద్మారావుగారు యిప్పటి ముఖ్యమంత్రిని దళితులకు సేవచేయలేదంటూ పురాణాలలోని శ్రీరామునితో పోల్చారు (మార్చి 28న "దళితులలో దాచిసంపదలాగా పోవాలి" శీర్షికన మీరు ప్రచురించినవార్త) పురాణాలలోని రాముడు ఎవరికి సేవ చేయలేదట? ఎవరిని చిన్నచూపు చూశారట? అర్థంపర్థంలేని పోలికలు వాడడం దళితుల నాయకులం అంటూ సహోద్యోగుల నిందించటమేనా వీరిపని? వీరు నాస్తికులే అవవచ్చు కాని ఆస్తికులకు బాధకల్గించే విషయాలు మాట్లాడరాదని మనని ముక్కుమొఖంలేని వాడంటూ వేంకటేశ్వరస్వామిని విమర్శించారు దేవస్థానంవారు స్వామివారికి వజ్రకిరీటం చేయిస్తారు అదివారి యిష్టం అంతేగాక దేవస్థానంవారు అర్థికపరంగాను పేదలకు సహాయం చేస్తూనే యున్నారు

దండంరాజు రాము రామిరెడ్డి ఏలూరు సరసారావుపేట

ఉత్తరకాండ

-యమునిజాల పద్మనాభస్వామి

13 వ సర్గ

ఉద్యానాని విచిత్రాణి నందనాదీని యాని చ
తాని గత్వా మనం క్రుద్ధో బభక్షత్తస్య దశాననః 9

నందనం మొదలైన చిత్రవిచిత్రములైన ఉద్యానవనాలను కోపాటోపముతో పెల్లగించి తెగనవి చిందరవందరగా పాడుచేశాడు

నదీం గజఇవక్రీడన్ వృక్షాన్ వాయురివక్షిపన్
సగాన్ పక్షా ఇవోత్పాట్యో విధ్వంసయతి రాక్షసః 10

ఆ రాక్షసుడు చేసే దాడుల కర్మ అవార్యం, నదులను మద గజంలాగ కలతపెట్టుతూ చెట్లను పుడిగాలిలాగా ఎగరగొట్టుతూ కొండలను పక్షులాగా చెండుతూ స్వరూపనాశం చేస్తున్నాడు.

తథావృత్తం తు విజ్ఞాయ దశగ్రీవం ధనేశ్వరః
కులానురూపం ధర్మజ్ఞో వృత్తం సంప్రేషయత్పరాన్ 11
సౌభ్రాత్ర దర్శనార్థంతు దూతం వైశ్రవణ స్తదా
లంకాం సంప్రేషయామాస దశగ్రీవస్య వైహితమ్ 12

దశగ్రీవుని దాదుణ హింసాకాండ తెలుసుకున్నాడు ధనపతి వైశ్రవణుడు ధర్మాలు తెలిసిన బుద్ధిమంతుడు వంశం ఎడవూ మర్యాదా ఎరిగినవాడు. ఆ దశగ్రీవుణ్ణి అలోచించాడు. తమ్ముడి వద్దకు ఒక దూతను పంపించాడు పాత కాంక్షితై.

[సశేషం]



[గత సంచిక తరువాయి]

49 "ఇప్పుడుకూడా ఆపీసు గొడవలేనా .. వేరే టాపిక్ మాట్లాడండి. లేకపోతే బయలుదేరుదాం" అంటూ లేవబోయింది సుజాత

ఆమె లేచి చుట్టూ ఓసారి చూసింది ఎవరైనా తనని గమనిస్తున్నారేమోనని! అదేం లేదనగానే సంభాషణ కొనసాగించింది అయినా ఈ యాంత్రిక యుగంలో పక్కవాడిని, ఎదుటివాడిని గురించి ఆలోచించే అవసరం-వట్టించుకునే అవకాశం అరుదుగా కనిపిస్తుంది స్వార్థంగురించే ఎప్పుడూ ఆలోచన

చక్రవర్తికి ప్రస్తుత వుద్యోగం అరునెలల క్రితమే వచ్చింది మొత్తంమీద ఆరేళ్ళ ఉద్యోగ జీవితంవుంది కాన్వెంటు స్కూల్లో టీచరుగా, బట్టల షాపులో సేల్స్‌మన్‌గా, హోటల్లో రిసెప్షనిస్టుగా, ప్రైవేటు కంపెనీలో టైపిస్టుగా పనిచేసి యిందులోకొచ్చిపడ్డాడు వయసు యిరవైఎనిమిదిదాకా వుండచ్చు లంచ్ టైములో ఎక్కడికీ పోడు టిఫిను దాక్కు కాఫీచేసి కూర్చుంటాడు రెండు గంటలకు మళ్ళీ పనిలో మునిగిపోతాడు అయిదవగానే యింటికి బయలుదేరతాడు. సుజాత పక్క సెక్షన్లోకొచ్చేక, ఎందుకో అమెతో స్నేహం చేయాలనిపించింది

"ఏదైనా మాట్లాడండి" అడిగాడతను

"ఏంమాట్లాడను కేవలం క్రోతగానే వచ్చాను అయినా నేనేం చెప్పగలను?" సుజాత మాటల్లో ఏదో విచారం, నిర్లిప్తత అతను గమనించాడు.

"మిమ్మల్ని చూస్తుంటే మీ జీవితంలో ఏదో విలువైనదాన్ని పోగొట్టాకున్నారన్న విషయం కనబడుతోంది"

సుజాత ఆ మాటలకు షాక్ తింది ఓసారి భుజాలు తడుముకుంది. అతనికి తనగురించి తెలిసిపోయిందేమోనన్న ఆరాటం ఎక్కువయింది.

"అవును." అంది చటుక్కున.

ఈసారి అతను ఆశ్చర్యపోయాడు.

"వివరంగా చెప్పగలరా?" అడిగాడు మళ్ళీ

"మీరు ప్రశ్న అడిగేడు కాబట్టి ఆలోచించగలుగుతాడు, నేను మాఅన్నయ్య వదిన గురించే ఎక్కువగా ఆలోచిస్తుంటాను" అందామె

"ఎందుకు?"

"వాళ్ళు ప్రేమించి పెళ్ళిచేసుకున్నారు కాబట్టి"

"మంచిదే కదా .. ఇందులో మీకేమిటి అభ్యంతరం? కొంపతీసి మీరు కూడా ట్రై చేస్తున్నారా" ప్రశ్నలవర్షం కురిపించాడు చక్రవర్తి

"గొడవంతా అక్కడే మొదలయింది అన్నయ్య మాతో అంటే అంత సట్టుగా వుంటాడు అమ్మ పోరికే తప్పదనుకుంటూ చేస్తాడు" సుజాత చెప్తోంది

"ఇంతకీ వారికెలా కుదిరింది.. అంటే పరిచయం ఎలా ఆరంభమైంది?" చక్రవర్తి ఆసక్తిగా మరింత కుతూహలం కనబడుస్తూ అడిగాడు.

"దానికక్కడా ఈరోజుల్లో అభ్యంతరాలున్నాయా? సినిమాలు చూస్తే తెలుస్తుంది కథలు చదివితే దాలు కాలేజీలు ప్రేమాలయాలుగా తయారయ్యాయి మా వదినదంతా అదోరకం - మరి అన్నయ్యకు ఎలా సర్దిందో .. బద్ధకం, కోపం .. ఆలస్యంగా నిద్రలేస్తుంది. స్నానం చేయకుండా వంటచేస్తుంది. ముఖం కడుక్కోకుండానే బెడ్‌కాఫీ తాగుతుంది."

సుజాత కొంత ఆందోళనకూడా తోడిస్తోంది అంటే కావాలని కాదు. విశ్వనాథ్‌తో కలిగిన ఎడబాటుని చక్రవర్తికి దగ్గరచేయాలని ఉద్దేశం

"మొత్తం వారి లవ్‌మారేజి అనుకున్నంత సత్సంబంధాలు నివ్వటంలేదంటారా? బహుశా అదే మిమ్మల్ని బాధిస్తోందేమో? యామై రైట్! చక్రవర్తి మరింత దమవుగా అడిగాడు.

"వాడో అనుమానం" అందామె.

"అడగండి"

"ఈ ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాలు సినిమాలు, కథల్లో కాకుండా నిజ జీవితంలోకూడా జరుగుతాయంటారా? వీటివల్ల మిగిలినవాళ్ళ వివాహాలకు యిబ్బంది సమస్య కలుగుతుందంటారా?"

చక్రవర్తి సుజాత మాటలకు కాసేపు మౌనంవహించాడు.

[ఇంకావుంది]

దినఫలం

15-4-1986 మంగళవారం శకసం: 1908 - చైత్రం - 25

మేషం: అప్రయత్నంగా ధనం అందుతుంది, ఒకానొక వ్యవహారం అనుకూలం కానున్నది అన్నివిధాలా అనుకూల వాతావరణమున్నది, ఆరోగ్యారోగ్య వృద్ధి గలదు

వృషభం: మీ మాటలకు విపరీత అర్థమిచ్చి వ్యాఖ్యానించేవారుంటారు అంతేగాక స్త్రీత్రి పారకులు యిబ్బందిచేయగలరు వ్యవహారం సానుకూలపడేయ్యే మార్గంలేదు. గ్రహించాలి.

మిథునం: ఏదో చేయాలని పట్టుబట్టి ఏదో చేస్తారు మొదటి ఆలోచనను అమలు చేయలేకపోవటం ఒక బలహీనతగా గ్రహిస్తారు అభిమానులు సాయం చేయాలనుకొన్నా అందదు.

కర్కాటకం: సుఖకాంక్షలున్నాయి. అధికారుల ఆదరణ లభ్యమవుతుంది. రాజకీయంగా అనవసర గందరగోళంలో కొందరు చిక్కుకొంటారు. గమనించండి

సింహం: వస్తు వాహన సేకరణకు అనుకూలదినం. ఇంట దైవారాధనకు అనుకూలమున్నది శక్తివంచన లేకుండా పాటుపడి ఎన్నో అనుకూలత నందనున్నారు.

కన్య: విశిష్ట వస్తుసేకరణకు అవకాశమున్నది చరాస్తి అభివృద్ధి పరచే ఆలోచనయందు విముగ్ధులుకాగలరు కొందరు వాహనం అమ్మగలుగుతారు

తుల: ఇంట శుభకార్యాలోచనలతో, సంధానంలతో, మిత్ర బంధువులతో మాట్లాడటంలో దినం వ్యయమవుతుంది స్థిరాస్తి అభివృద్ధి సందగల దినం

వృశ్చికం: ఎంతోకాలంగా ఎంత ప్రయాసపడినా లాభించని, అనుకూలంగాని వ్యవహారం, వ్యాపారసంబంధమైనది పరిష్కారం కానున్నది

ధనుస్సు: వస్తు వాహనాభివృద్ధికి అనుకూలమున్నది విద్యావిషయంగా కొందరకు పెంపు చేకూరుతుంది రాజకీయంగా కొందరకు అనుకూల దినం

మకరం: సమయానుకూలంగా మసలుకోవాలి, పట్టుదల సాగిస్తేవాటి మొండిగా మిగిలిపోతాయి రాజకీయంగా కొందరకు పెంపుగల దినం

కుంభం: మీరు పేకరించుకొన్న వస్తువులకు గిరాకి అధికమవుతుంది. మంచి లాభ సంపాదనకు అనుకూల సమయం రాజకీయంగా మేలే

మీనం: కొందరు అల్పప్రాప్తికలకు ప్రయత్నించగలరు కొందరకు అనుకోని [illegible] కొందరకు వ్యాపారాన కలసి రావటం గమనించదగిన అంశం. గ్రహించగలరు

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ప్రకృతి అందాలు కోనసీమకు కొత్తసొగసులు

ప్రకృతి శోభకు అర్థం చెబుతూ, ఎచ్చనిఎంటపొలాలు కొబ్బరిచెట్లతో వంటకాల్వలతో "కాటన్" కలలఎంటగా కనిపించేది "కోనసీమ" తూర్పు గోదావరి జిల్లాలో అమలాపురం కేంద్రంగా కోనసీమ సుమారు పదిలక్షలకు పైగా జనాభాతో వ్యవసాయ రంగంలో విశేష ప్రగతిని సాధిస్తోంది ఇక్కడి రైతులకు కొబ్బరి చెట్లు ప్రధాన ఎంటలు కాగా వరి జీడిమామిడి, మామిడి కూడా ఎండిస్తూ వుంటాయి సుమారు లక్షముపై చెంచు వేల హెక్టార్ల భూమిలో వ్యవసాయ వంటలు పండిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కోనసీమలోని అంబాజీపేట కొబ్బరిమార్కెట్ ప్రధానమైంది రైతులకు కాస్త్రీయ పద్ధతులలో కొబ్బరి పండించటానికి ఇక్కడ ఒక కొబ్బరిపరిశోధనా కేంద్రాన్ని కూడా స్థాపించారు పారిశ్రామికంగా కోనసీమను అభివృద్ధి చేయడానికి కావలసిన అన్ని హంగులు, విస్తారమైన కొబ్బరి సాగు ద్వారా లభిస్తున్నప్పటికీ ఇటీవల కొబ్బరి చెట్లకు "కాటాపాక" "గెనోడెర్మా" వ్యాధులు సోకటంతో ఇక్కడి రైతులు నిరుత్సాహపు నీడలోకివెళ్ళిపోతున్నారు అయిన ప్పటికీ ప్రభుత్వ ఉద్యానవన శాఖ ఈ వ్యాధి సోకిన చెట్ల సర్వే జరిపి వీటికి తగిన రీతిలో వరికీలు జరిపి వ్యాధి కారకాలను కనుక్కోవటంలోను, వ్యాధి నిర్మూలనకు ఈ మధ్య తీవ్రంగా కృషి చేస్తోంది కోనసీమలో సుమారు 70 వేల ఎకరాల్లో కొబ్బరి సాగు జరుగుతోంది.

వశిష్ట, గౌతమి వైనతేయ నదులు, నదీ సంగమాలు ప్రకృతి అందాన్ని వంటలకు పుష్కలంగా నీటిని ప్రసాదిస్తున్నాయి ప్రధానంగా 1852లో సర్ ఆర్థర్‌కాటన్ గోదావరి సెంట్రల్ డెల్టాకు చెందిన "వైనతేయ" గోదావరి మీద నిర్మించిన గన్నవరం అక్విడెక్ట్ గోదావరి కాలువ వైనతేయ వశిష్ట మధ్య వున్న "నగరంలంకకు చెందిన సుమారు నలభై వేల ఎకరాల వంట భూములకు నేద్యపు నీటి అవసరాలను తీరుస్తోంది గోదావరి నదీ వ్యర్థపాన్ని నీటి లోతుల భేదాలను ప్రవాహ ప్రభావాన్ని నీటిగట్ల మిట్టపల్లాలను, ఇతర నైసర్గిక పరిస్థితులను విశేషంగా పరిశీలించి నిర్మించిన ఈ అక్విడెక్ట్‌లో సాంకేతిక నైపుణ్యం చూపరులను ఆకర్షిస్తుంది ఆశ్చర్యపరుస్తుంది

అంతర్వేది నరసింహస్వామి ఆలయం ప్రాచీనత పంచరించుకొన్న ఆలయాలలో ఒకటి, అంతేకాకుండా ఇక్కడ సముద్ర తీరానవున్న లైట్‌హవుస్ చూడవలసింది శిల్పామణీయతకు పెట్టింది పేరైన "వ్యాలి" జనమోహిని కేశవస్వామి ఆలయం అప్పనపల్లి బాలాజీ క్షేత్రం, దాలయోగి ముమ్మిడివరం చూసి తీరవలసిన దివ్య క్షేత్రాలు

ఓ ఎన్ జి సి అయిల్ అన్వేషణ కాటిపాక, పసర్లపూడి, భీమనపల్లి ప్రాంతాల్లో విస్తృతంగా జరుగుతోంది ఈ అన్వేషణ ఫలిస్తే కోనసీమ ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతుంది

నాలుగు తాలూకాలు, నరసాపురం మండలాలు కలిగిన కోనసీమలోని అమలాపురం, కొత్తపేట ముమ్మిడివరం, రాజోలు పి గన్నవరం తదితర ప్రాంతాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు

రాజోలు పంచాయితీ సమితిలోని అంతర్వేది కవన సమిష్టి వ్యవసాయ సహకార సంఘంలో ఇరవై ఆరువేల రూపాయల విలువతో ఒక సర్వరీ చెరువు త్రవ్వించామని సొసైటీ సభ్యుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచటానికై వారికి చెందిన భూములలో మరమ్మత్తు చేసికొనటానికై 5 వేల రూపాయల వంతున 47 124 రూపాయలు బడ్జు చేసామని రాజోలు మండలవికాసాధికారి శ్రీ ఎం నాగేశ్వరరావు తెలియజేశారు ఈ భూములలో సర్వే మొక్కల పెంపకం జరుగుతోందని కూడా ఆయన చెప్పారు

లక్కవరం గ్రామ కాలనీలో 83-84లో ఆరువేల రూపాయలపరకం క్రింద 27 గ్రామీణ శాశ్వత గృహాలు నిర్మించామని, కాలనీలో రహదారులు బావులు నిర్మించినట్లు శ్రీ నాగేశ్వరరావు వివరించారు

గూరివల్లి గ్రామ కాలనీలో 30 గ్రామీణ శాశ్వత గృహాలు కదరి శేవారు వేగివారిపాలెం కాలనీలో 51 శాశ్వత గృహాలు, పొదలాడ కాలనీలో 23 శాశ్వత గృహాలు ఇరుమిమండ గ్రామంలో గ్రామీణ ఉపాధి కల్పన పథకం క్రింద పాఠశాల భవనం నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు

కోనసీమలోని ఆంధ్ర ప్రాంతంలో ఇటీవల కేంద్ర పురావస్తు శాఖ వారి త్రవ్వకాల ఫలితంగా ఒక బౌద్ధస్థూపం బయట పడటంతో ఇక్కడ చారిత్రక ప్రాధాన్యం మరింత పెరిగింది

సుమారు రెండు వేల సంవత్సరాల క్రితంనాటి బౌద్ధ స్థూపంగా దీనిని భావిస్తున్నట్లు పురావస్తు శాఖ అధికారి శ్రీ ఎం, వి ఎస్ కృష్ణారావు తెలియ జేశారు కరింగపట్నంలోని స్థూపంకు దగ్గరి పోలికలున్న ఈ స్థూపందగ్గర స్థూపచైత్యం, హస్తివృష్టం వర్తులాకార గుడి బయట పడ్డాయని ఆయన చెప్పారు

1947లో సుమారు ఆరు ఎకరాల దాన్న కాపు అనే వ్యక్తి స్థలంలో కొన్ని ప్రాచీన అవశేషాలు బయటపడగా అప్పుడే పురావస్తు శాఖ ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకొంది క్రిందటి నెలలో త్రవ్వకాలు ప్రారంభించింది. త్రవ్వకాలు ఈ నెలాఖరుకు పూర్తికాగలవని శ్రీ కృష్ణారావు చెప్పారు

నదీ తీరంలోని బౌద్ధ స్థూపాలు వుంటాయని కృష్ణాతీరంలో "నాగార్జున" కొండలానే ఇక్కడ గోదావరి తీరంలో ఈ స్థూపం వుందనిభావిస్తున్నారు. ఆశోకుడు కాలంనాటికి చెందిన బౌద్ధ చైత్యంగా కూడా దీనిని కొందరంటున్నారు

"ఆది ఊడు"గా గతంలో పిలిచేవారని ఇప్పటికి అదుద్రంగా నామాంతరం చెందిందని ఇక్కడి వారంటున్నారు చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ స్థలంలో పురావస్తు శాఖ కృషితంగా త్రవ్వకాలు కొనసాగించాలని ఎలువురు భావిస్తున్నారు

రాజమండ్రి రీజినల్ పి ఆర్ ఓ శ్రీ ఈరంకి గోపాల కృష్ణమూర్తి, అమలాపురం రీజినల్ పి ఆర్ ఓ శ్రీ కె రాజబాబు ఆధ్వర్యంలో పత్రికా ప్రతినిధులు కోనసీమలో పర్యటించారు

మధునామూర్తి.

"సత్యాగ్రహం" రికార్డింగ్ సందర్భంలో చల్లా రామకృష్ణారెడ్డి, జంధ్యాల, రమేష్‌నాయుడు, బాలు

అమీనాబాద్‌లో 'సత్యాగ్రహం'

నవభావాల దర్శకుడు జంధ్యాల దర్శకత్వంలో శ్రీ మహా గణపతిచిత్ర నిర్మిస్తున్న "సత్యాగ్రహం' ఉగాది పర్వదినాన గుంటూరుకు సమీపంలోని అమీనాబాద్ గ్రామంలో షూటింగ్ ప్రారంభమైంది. యీ చిత్రం కాలూకు పాటల రికార్డింగ్ ఏప్రిల్ 5న ఎ వి యం ఆర్ ఆర్ థియేటర్‌లో జరిగింది కొరిరోజున వేటూరి వ్రాసిన రెండు పాటలను రికార్డ్ చేసారు

"ఇది రాజకీయానికి సంబంధించిన చిత్రం కానే కాదు యీ చిత్రకథే పథ్యంగా ఆగ్రహిస్తుంది వాగిన 19 చిత్రాలకు భిన్నంగా ఓ పరికొత్తశైలిలో ఏ చల్లా రామకృష్ణారెడ్డి యీ చిత్రం రూపుదిద్దుకోబోతున్న 20వ చిత్రం యీ సత్యాగ్రహం. యీ చిత్రంలో అందరూ నూతన నటులే నటిస్తారు. వ్యవసాయరంగంలో అత్యంతకృషిచేసి

సినిమా వార్తలు

కృషివండిట్ బిరుదునలంకరించుకుని .. రాజకీయాల్లోనూ అందరికీ అభిమాన పాత్రుడై సేవలు చేసిన మాజీ ఎం ఎల్. ఏ చల్లా రామకృష్ణారెడ్డి యీ చిత్ర కథానాయకుడు రాయనతోబాటు మరి కొంతమంది రంగస్థల కళాకారులు యీ చిత్రంలో నటిస్తున్నారు ఏప్రిల్ 30 వారికి షెడ్యూల్ పూర్తి అవుతుంది మేలో జరిగే మరో షెడ్యూల్‌తో చిత్రం పూర్తి అవుతుంది అనిఅన్నారు దర్శకులు జంధ్యాల

విజయ అమరనాథ్ రెడ్డి నిర్మిస్తున్న యీ చిత్రానికి వేటూరి రమేష్‌నాయుడు, యస్ గోపాలరెడ్డి గౌతంరాజు యు వి పాణి సత్యనారాయణ యోగానంద్ సాంకేతికవర్గం

- జి గన్

భ్రాంతియేనా ఈ క్రాంతిపథం!

ఇక్కడి, ఏప్రిల్ 14. ఇక్కడి పంచాయితీ సమితిలో క్రాంతి పథకం క్రింద 60 పనులు మంజూరుకాగా, 6 పనులు మాత్రమే చేపట్టారు అయితే అంతంతమాత్రం ప్రారంభం రోజున ప్రారంభించే పనులకు దళారీలకు గ్రాంటుకోసం అధికారులను అడుగగా, పనులు కొంతవరకైనా చేపట్టనిదే గ్రాంటు విడుదల చేయుటకు అవకాశం లేదని అంటున్నారు అయితే ఒక పనిని ప్రారంభించామని, కొన్ని నిమిషాలు బస్తాలు అంచేసినా పనికాలేదని బి.డి.ఓ తెలిపారు క్రాంతి పథం కింద జిల్లాలో గల ప్రతి సమితికి 3 లక్షల రూపాయల చొప్పున 50 లక్షల రూపాయలు నిధులు విడుదల కాలేదనాయని అధికారులు అంటున్నారు. కాని పనులలో ప్రగతి మాత్రం శూన్యమని తెలుస్తోంది అలాగే శ్రీకాకుళం జిల్లాలో 220 పనులు క్రాంతిపథకం క్రింద మంజూరు కాగా 22 పనులు మాత్రమే ప్రారంభించబడినట్లు జిల్లాలో అభివృద్ధి లోపం మండలిలో తెలియజేయబడింది ఏది ఏమైనా యీ క్రాంతిపథకం ప్రజలకు భ్రాంతిగా మాత్రమే మిగిలిందని కార్యకర్తలు ప్రజలు అనుకుంటున్నారు ఈ డబ్బుతో ఎన్నో ఇతర పనులు చేపట్టవచ్చునుకదా అని వారు అనుకుంటున్నారు. (క)

అటవీ బంజరు ఆక్రమణ

రేపల్లె ఏప్రిల్ 14. పాతరేపల్లె తాలూకాలోని సముద్రతీర ప్రాంతంలో వేలాది ఎకరాల అటవీబంజరు భూములు ఉన్నాయని ఈ భూములన్నీ పరి పేదలకు ఇవ్వాలి మొదలైన సవరణలు సాగుతీసుకోవటానికి అనువైనవని, ఇలాంటి భూములను ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేయటంలేదని అందువలన ప్రజలే ఈ భూముల ఆక్రమణకి పూనుకొన్నారని పైరుకూలీపేరిల సంఘం రాష్ట్రకార్యదర్శి పట్టాబు బ్రాహ్మణ్ నాయకుడు రావు పేర్కొన్నాడు

1986 సంవత్సరం పాతూరు కొత్తపాలెం పేదప్రజలు సుమారు 2 వందల ఎకరాలను ఆక్రమించుకొని ఉప్పు సాగు చేసుకొంటున్నారని, పాలెట్టు అధికారుల బెదిరింపులకు భయపడక భూమిని దక్కించుకోవాలనే దృఢదీక్షతో ఉన్నారని బొల్లముంత సాంబశివరావు పేర్కొన్నాడు.

ఇంకా కొత్తపాలెం- నిజాంపట్నం గ్రామాల్లో వందలాది ఎకరాలు పాలెట్టు బంజరుభూములు ఉన్నాయని వాటి ఆక్రమణకు ప్రజలు సిద్ధమౌతున్నారని పేర్కొన్నాడు

ప్రజలు ఆక్రమించుకొన్న అటవీ బంజరు భూములను రెవిన్యూగామార్పు వారికి పట్టాలు యివ్వాలని. మిగిలిన భూములను పేదలకు పంపిణీచేయాలని శ్రీ సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు (వి)

కనిగిరి ప్రాంతంలో ఋణాల వసూళ్లు ఆపాలి

కనిగిరి, ఏప్రిల్ 14: ప్రకాశం జిల్లాలో తీవ్ర కరువుకాటకాలకు నిలయమైన కనిగిరిప్రాంత ప్రజలు వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఇతర బ్యాంకుల ద్వారా తీసుకొన్న ఋణాలు వసూళ్ళు చేయటం పట్ల ప్రకాశంజిల్లా యువ జనతా అధ్యక్షులు శ్రీ సగటంటి సుబ్బారావు తీవ్రంగా నిరసించారు

గత నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రాంతాలలో వర్షాలులేక పంటలు పండక దిక్కుతోచక స్థితిలో రైతులు పడుతున్న బాధలు ప్రభుత్వాలు పట్టించుకోకపోగా ఋణాలు వసూళ్లు చేయటం అన్యాయమని ఆయన అన్నారు సంవత్సరాలనుండి కోట్లాది రూపాయల అప్పాయంవన్నులు వసూళ్ళు చేయటం చేతకాని, ఈ ప్రభుత్వాలకు నిరుపేద ప్రజలపై ఋణాలు బలవంతంగా వసూళ్ళు చేయటం పట్ల శ్రీ రావు తీవ్రంగా విమర్శించారు ఆ ఋణాలను దీర్ఘకాలంగా బాయిదా వేయాలని శ్రీ రావు డిమాండ్ చేస్తున్నారు (వి)

విశాఖ రేవు ప్రగతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం ఏప్రిల్ 14. విశాఖ రేవులో 1985-86 లో 159 లక్షల టన్నుల ఎగుమతి దిగుమతి జరిపి కొత్త రికార్డు నెలకొల్పింది ఈ సంవత్సరానికి నియమించిన లక్ష్యం 156 లక్షల టన్నులు మాత్రమే ఇందులో ఎగుమతులు 69 లక్షల టన్నులు 64లక్షల టన్నుల దిగుమతి 25 లక్షల టన్నులు ఈ రేవుగుండా ట్రాన్‌షిప్‌మెంటు జరిగింది ఈ మూడు రకాలు కూడా క్రిందటి సంవత్సరం అధికంగానే జరిగినట్లు రేవు అధికారులు వెల్లడించారు.

విశాఖ వరకూ తిరుమల ఎక్స్‌ప్రెస్

ప్రస్తుతం కాకినాడమీదుగా తిరుమలకి నడుస్తున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం వరకూ పొడిగించవలసిందిగా విశాఖ పినియోగదారుల సంఘం సహాయ కార్యదర్శి శ్రీ దాసా కుమార్ రైల్వే అధికారులని అభ్యర్థించారు. దీనివలన రైల్వేవారికి రాబడికూడా మరింతగా పెరుగుతుంది అని శ్రీ కుమార్ రైల్వే అధికారులని అభ్యర్థించారు

మార్కాపురంలో జగద్గురువులు

మార్కాపురం, ఏప్రిల్ 14: లోకంలో మనుష్యులు రెండు విధాలు ఉపకారం చేసేవారు అపకారంచేసేవారు ఉపకారిలో రెండు విధాలు ఒకడు తనకు యిష్టంలేకుండా ఉంటే ఉపకారం చేస్తాడు మరొకడు స్వార్థంలేకుండా త్యాగంచేసి ఉపకారంచేస్తాడు వీరినే సత్పురుషులు అంటారు అని శృంగేరి జగద్గురువులు శ్రీ భారతీ తీర్థమహాస్వాములవారు చేలాలిగా గుమిగూడిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయావరణలో ఏర్పాటుచేసిన సభలో అన్నారు

శృంగేరి స్వాములు ఈ పట్టణానికి విచ్చేసినప్పుడు యస్ వి వి కె నిలయం ఎరనాలయం నుండి శ్రీ బ్రహ్మోత్సవాలు దేవస్థాన పాలకవర్గ అధ్యక్షులు శ్రీ పలపాలంకి రెడ్డి ఎర్రయ్యలు శ్రీ అన్నదానరాజు వెంకటసుబ్బారావు పూర్ణకుంభంతో స్వాగతమిచ్చారు శ్రీ చెన్నకేశవాలయానికి విచ్చేసి సభను ద్దేశించి ఉపన్యసించారు

శృంగేరిస్వామి 20 సంవత్సరాల తరువాత ప్రస్తుత పీఠాధిపతి మొదటిసారిగా యీ పట్టణం వచ్చారు వేలాది భక్తులు దర్శనం చేసుకున్నారు (క)

500 పేషెంట్లకు డాక్టర్ ఒక్కరేనా?

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14: ఇచ్ఛాపురం పీయోగ వర్గములో 30 పడకల ఆసుపత్రిలో నిత్యం 500 మంది పేషెంట్లు వైద్యం నిమిత్తం వస్తుంటారు అయితే మగ్గురు వైద్యులుండవలసి ఉండగా, ప్రస్తుతం ఒక్క డాక్టర్ ఉండటం వల్ల పేషెంట్లు అనేక ఇబ్బందులు చెందుచున్నారు మహిళ డాక్టర్ కొన్ని సంవత్సరాలుగా లేకపోవటంవల్ల మహిళా పేషెంట్లు ఇబ్బందులు పడ్డారు తీరం

ఈ ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ఆసుపత్రి నిర్బంధే డాక్టర్లుగా వ్యవహరిస్తుంటాడు

ఆసుపత్రి నిర్బంధిని పూర్తిగా అందరిని బదిలీచేసి కొత్తవాళ్ళని నియమిస్తే తప్ప ఆసుపత్రి బాగుపడదు. డాక్టర్ల కొరతపోస్టులు భర్తీ చెయ్యాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు (క)

కుటుంబ నియంత్రణ మాసోత్సవాలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14: కమిటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియమ కార్యక్రమాలకు ప్రత్యేకించి ఒకటి మాసోత్సవాలు గుర్తింపును పాటించి విస్తృత ప్రచారం గైకొని గ్రామంలో 11.040 మంది దంపతులను కలుసుకొని కుటుంబ నియమ పద్ధతులను వివరించారు. డాక్టర్ జి రామమూర్తి డాక్టర్ కన్నయ్య కమిటీ ఆరోగ్య కేంద్రములు, కేంద్రాలలో కుటుంబ నియంత్రణ చికిత్సలు జరిపారు.

విరోధాలు, బూపు సాధన సౌకర్యం, మాత్రలు అందజేశారు.

శస్త్ర చికిత్సలు జరిపించుకున్న వారికి స్టీలు సామాన్లు, గ్లాసు, గిన్నెతోపాటు రు 10 ప్రోత్సాహం పారితోషికం అందచేసినట్టు డాక్టర్ మూర్తి తెలిపారు (క)

నిడదవోలు పురపాలక సంఘ సమావేశం

నిడదవోలు ఏప్రిల్13 నిడదవోలు పురపాలక సంఘ సమావేశం అధ్యక్షులు శ్రీ కొర్లపాటి కృష్ణారావు అధ్యక్షతన జరిగింది 32 అంశాలను చర్చించి పరిష్కరించారు

నిలకడలేని వర్షాలు నివసించే ప్రాంతంలో ఒక హోమియో వైద్యశాలను ప్రారంభించవలసినదిగా శ్రీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బైపే రాజేశ్ ఎదురు దానిని బలపర్చారు దానిని కౌన్సిలు ఆమోదించింది

7వ వార్డు సభ్యురాలు శ్రీపతి సమీరం చేసిన రాజీనామాను ఆమోదించారు

రాష్ట్ర పురపాలక ప్రచారాధికారికి లోకాయుక్త యిచ్చిన ఆదేశ సూత్రాలను రద్దుచేశారు

ఉపాధ్యాయులకు సిబ్బందికి 15 రోజుల జీతం అడ్వాన్స్ దయచెప్పినందుకు ప్రభుత్వ ఉత్తర్వులను ఆమోదించారు

వేసవి దృష్ట్యా యర్రగడ్డిని పశువులకు అవసరమగుచోట వెంటనే బోర్లు వేయించుటకు కమిషనరుకు అధికారి మిచ్చారు (క)

తీరవాసులకు మాస్టర్ ప్లాను ద్వారా సహాయం

గూడూరు ఏప్రిల్14. నెల్లూరుజిల్లా తూర్పు పముద్రతీర ప్రాంతంలోని జాలర్లు అక్కడి రైతులు, మైనారిటీ వర్గాలవారి ఆర్థికాభివృద్ధికి తీసన ప్రమాణం పెరుగుదలకు కృషిచేయాలని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు రెండూ కలిసి సమిష్టిగా కృషి చేసి ఒక మాస్టర్ప్లాను తయారుచేయాలని శాసన సభ్యుడు శ్రీ జోగిమస్తానయ్య తెలియజేశారు

విద్యావైద్య సౌకర్యములను సమకూర్చటంద్వారా జాలర్లు మత్స్యకారులు తీరప్రాంతవాసులు జీవితాలు బాగుపడేందుకు త్వరితగతిని కృషి జరగాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. (వి)

'అక్షరాగ్ని'కి జ్యోతిర్మయి స్మారక అవార్డు

మద్రాసు ఏప్రిల్ 14: స్వర్గీయ జ్యోతిర్మయి పీఠం అమె అర్థి కొండపల్లి విశ్వం నెలకొల్పిన జ్యోతిర్మయి స్మారక అవార్డు ఆచార్య తిరుమల పదనకావ్యం "అక్షరాగ్ని"కి లభించింది చిర్రీతగడువులోగా వచ్చిన 143 కవితా సంపుటాలను పరిశీలించిన న్యాయనిర్ణేతల సంఘం 'అక్షరాగ్ని"కి అవార్డును ఇవ్వాలని తీర్మానించింది మే 17వతేదీ జ్యోతిర్మయి జన్మదినం రోజున మద్రాసులో ఆచార్య తిరుమల జ్యోతిర్మయి స్మారక అవార్డుపేరిట 1 116/- అందుకుంటారు

గ్రంథసమీక్ష

ద్వాదశమణిమంజరి

(తత్త్వశాస్త్ర కథావస్తువులు-12)

రచయిత : డా॥ ఎల్. విజయగోపాలరావు.

ప్రతులకు : రచయిత పేర- రామలింగేశ్వర పేట- తెనాలి (అం.ప్ర) అని ప్రాసేది.

మూల్యము : రు 12/-

పన్నెండు మణులు- నాలుగు మంజులుగా కూర్చిన అమూల్య గ్రంథోపహారం ఇది. ఈ మంజులు కూర్పులో రచయిత నేర్పు ఎంతో కర్పు అంత కనిపిస్తుంది. రెండూ కలిసి తిరుగులేని తీర్పు తీరుగా చెప్పాయని నా "సమీక్ష సారం"..

తత్త్వవిషయం అంటే లేని తలనొప్పి వస్తుందని యీరోజు జనతలో మాటికి తొంభై అయిదుగిరి అభిప్రాయం కాని అలాటివాడుకూడా శ్రద్ధగా చదివి బుద్ధిగా అర్థంచేసుకునే పద్ధతిలో విజయగోపాలరావుగారు దీనిని సంతరించి పరిశుద్ధ లయగారని కవితగా చెప్పవచ్చు

ఆ పన్నెండు మణులూ వాటి తీరు తెన్నులూ స్థూలరీతులాకవ్యాయామసారంగా చెప్తున్నాను

మంజరి-1 పదార్థము:

సత్వరజస్తమస్సులనే మూడు గుణాలు.

మంజరి 2 శరీరము: స్థూలమాక్క కారణ శరీరాలు.

మంజరి-3 అవస్థాత్రయము జాగ్రత్స్వప్నసుషుప్తులు

మంజరి-4 పశు, పతి, అనందం అమనందం- అద్వైత సిద్ధాంతమన మౌలిక సూత్రములు

ఇది ఈ గ్రంథ స్వరూపం

అవశ్యకములైన ప్రతిపాదనలు ఉపనిషత్తులూ ఆయుర్వేదం- ప్రధానంగా భగవద్గీత- ఈ గ్రంథంలో దర్శనమిస్తాయి

మూలపదార్థం- ప్రకృతి- అవ్యక్తం- జీవుడు- దేహం- హృదయం- బ్రహ్మతత్త్వం. మాయా వివర్తవాదాలు- వాటి నిర్వచనాలూ శాస్త్రీయంగా చెప్తూ "ఇది నేను గురువులవల్ల తెలుసుకున్నాను. విశేషించి చెప్పవలసేది ఉంటే పెద్దలు చెప్పండి"- అని రావుగారు అనడం వారి వినయశీలానికి ఆదర్శం అని భావించాను.

వంచమవేదమని ప్రసిద్ధమైన మహాభారతం ఈ విషయాన్ని వివేచించి చెప్పింది శ్రీకృష్ణుడు ధర్మరాజుకి కృష్ణుడు అర్థమవుతుందో చెప్పినట్టు తెలుసుకున్నాను.

శక్తి - పరాశక్తి అనే ద్వైవిధ్యం అంగీకరించే పక్షములో ప్రకృతి - పరా ప్రకృతి అనే వైవిధ్యం ఈశ్వర సంబంధానికి పరిపూర్ణవ్యాఖ్య అవుతుందని మాఅధ్యాత్మిక విద్యాగురువులు శ్రీ గణపతిముని వ్యాఖ్యానించారు ఎదార్థ స్వరూపజ్ఞానం అవగతమైతే ప్రకృతితత్త్వం అర్థం అవుతుంది ఇంతకీ ఆ పదార్థమే అధికారణం ఉపాధి అనండి ఎఱుక అనండి మూల వస్తువనండి చైతన్యజ్యోతి అనండి దానిని వివరించి శాస్త్రీయమూల రహస్యాన్నిరావుగారు సామాన్యమనిషికికూడా మలలిగా బోధించిన ఉపాధ్యాయులు యారు.

"విద్యైగుణ్యేవది విదరతం

కోవిధ: కోవిధేధ:"

మూడుగుణాలవలయాన్ని చేధించు కుని పరాంబరస్థానమందు ఆత్మస్థానీయుడై విహరించేవానికి ఏవిధి నిషేధాలులేవు

విజ్ఞులేకాని యీ పశేవ నిర్జీవ సహేతుక నిర్హేతుక నాటకానికి నాంది పలికే సూత్రధారులు గుణత్రయం అని ఆ త్రివిధాంబ నిర్ణయం దానినెవరూ కాదనలేరు ఆ గుణాలూ వాటివి కుదురుచేసుకుని ఉత్పన్నములయే అవస్థలూ క్షేత్ర క్షేత్రజ్ఞుల ఉనికికి మనికికి దర్పణాలుఅని అనకతప్పదు వాటి ప్రాభవాన్ని విజయగోపాలరావుగారు అవాటి విజయగోపాలుడులాగే నిర్దిష్టపద్ధతిలో నిర్దిష్టంగా చెప్పి దిక్కని శాంత్రికపు చిక్కు విడగొట్టారు.

మాయ అవిద్యఅనేకా త్త్రిక సాంకేతిక విచారార్థం రావుగారు చెప్పినది పండిత మామలకు కొందరికి సంతృప్తికరం కాకపోవచ్చుగాని "అపలు' అదే.

వివర్తవాదం సారం మా గురువులు చెప్పినది - రావుగారు చెప్పినదీ సమాన స్థాయిలోనేఉంది కాంతాంతరంచేత ఇంకొక రూపం ధరించిన తొల్లిటి గుణసంబంధం ప్రకృతిసమేతుగా ఉండడం "వివర్తం"

"గణపతి మూడవవేహాధారి అయాడు. అతడు ప్రభావం మాత్రం మార్పులేకుండా యీ రూపములో స్ఫురిస్తూ ఉంటుంది" అని శ్రీ రమణమహర్షి శ్రీ కావ్యకంఠ గణపతిముని గూర్చి చెప్పారు గణపతి ముని "హేరంబోవ స్థానంలో దీనినే వైశ్యానర విశ్వదనమలో చెప్పాడు అయినే ప్రహ్మణవృతి అ వైశ్యానరుడే గణపతి శరీరాలలో జరగ్గిరూపేణ ఉంటున్నాడు అని

నా ఉద్దేశములో త్రిమతవద్ధతి అంత అదరణీయంగా కనపించదు నా వుద్దేశానికి రావుగారి పద్ధతి (అభిప్రాయం) అణుగుణంగా ఉందని పంతోషించాను. శ్రీకి ప్రాధాన్యంఇచ్చి నారాయణునకు దాకులియ శ్రీమన్నారాయణుకి ఏకదైవిక మూర్తిగా అరాధించడం ద్వైతం అనడం కొందరు ఆ పద్ధతినే పశిష్టాద్వైతంగా నిర్వహించడం నాకు అర్థం కాలేదు- కావచ్చు

త్రివరారహస్యమనుబట్టి ఒక్కటే మాట ఇవన్నీ ఎగిరిపోతాయి "హృదయం" శరీరమందు రామభాగమందు ఉంటుందనే ఎక్కువమంది మాట రావుగారు ఆయుర్వేదాన్నీ పురస్కరించుకొని కొందరు శాత్త్రీకులు వాదికాపికి ప్రోద్బలకంగా కుడివైపు ఉంటుందనడం అంగీకార్యంగానే భావించవచ్చు

అద్వైతసిద్ధాంత ప్రధాన సూత్రాలు అనే భాగం ఈ గ్రంథానికి చూడామణిగా ఉంది. "జీవోబ్రహ్మైవనాపరః" అనేవే కిడుగులేని సిద్ధాంతం ఏవాటమందో నాకు నచ్చినమాట ఇది, నచ్చిప్రబంధ పరిణామమే ఆనంద మూలకం అని రావుగారు తేటతెలుగులోచెప్పి ఒప్పించారు

వివర కొన్ని ప్రధాన మాత్రాలకు అర్థం, వివరణ ఇచ్చారు అరంతివిద్యార్థి వాటిపిమందుచదివి ఆ అర్థాన్ని మనసులో ఉంచుకొని మొదటనుంచీ చదివితే విషయం కులకంగా అవగతంఅవుతుంది

మొత్తంమీద మానవుడు తనను తాను జ్ఞప్తిగా తెలుసుకుని జీవాత్మైక్య భావాన్ని గ్రహించి తరించడానికి దాలాశేలకై ఏ తెలుగులో శ్రీ విజయగోపాలరావు ప్రణీతమైనయీ

"ద్వాదశమణిమంజరి"

విద్యార్థమణి మంజరిగా పద్యులకూ దేహగేహ ప్రకాశకముగా భావిస్తాందని నా అభిప్రాయం శాత్త్రిక పదార్థాన్ని యాంతముగమంగాచెప్పిన గ్రంథాలలో ఇదే ప్రతమగణ్యమై పద్యాదరణీయం అవవలసిందని కోరుతున్నారు

-యామిజాల పద్మనాభస్వామి

మాతృదేవోభవ

వ్యాసకథా సంకలనం

సంపాదకులు : ముళ్ళపూడి సూర్యనారాయణ మూర్తి; పి హెచ్. లక్ష్మీనాథ భార్యలు, వగడాల లక్ష్మీనారాయణ.

వెల : రు 6-00లు.

ప్రతులకు : సాహితిసమితి, విజయవాడ- 501101 రంగారెడ్డి జిల్లా ఆంధ్రప్రదేశ్.

1970లో విజయవాడలో చిన్న బృందంతో ఏర్పడిన ఈ సంఘం 1973లో సాహితిసమితిగా నిర్దిష్టమైన ఆశయాలతో కార్యక్రమాలను నిర్వహించటం ప్రారంభించింది 1977లో రంగారెడ్డిజిల్లా రచయిత సంఘంగా ఈ సంస్థ రూపుదిద్దుకొని సాహిత్యానికి ఇతోధికంగా సేవచేస్తోంది" ఈనాడు సాహిత్యం పేరుతో అవాంఛనీయ ధోరణులు ప్రబలినాయి వాస్తవాన్ని విస్మరించి కలల అలలపై తేల్చుతూ మనిషిలోని ఎతుప్రవృత్తిని రెచ్చగొట్టే క్రైమ్, సెక్స్ రచనలొకవైపున, సంస్కృతిని నిందిస్తూ హింసాక్రౌర్యాలను ప్రేరేపించే కవితలు మరొకవైపున లోగిలాలపరను పలాయన తత్త్వాన్ని ప్రబోధించే రచనలొకవైపున సమాజజీవితాన్ని పతనం చేస్తున్నాయి" అంటున్నారు సంపాదకులు

ఈ సంకలనంలో అనేక రకాల వ్యాసాలు కథలు ఉన్నాయి సాహిత్యాన్ని వర్తమాన అవసరాలకు అనుగుణంగా, గతంలోని మంచిని స్వీకరిస్తూ, నవభారత నిర్మాణానికి, లోకకళ్యాణానికి సాధనంగా నిర్మిద్దామనే వీరి ఆశయం ఫలించాలని ఆశ.

శ్రీ రామదాస బోధామృతము

అష్టోత్తర శతవద్య కుసుమహారము శనగల శ్రీరామదాసు వెల - 2-00లు.

ప్రతులకు :- శనగల శ్రీరామదాసు. కొప్పుడు-522015 పత్తిపాడుతాలూకా గుంటూరుజిల్లా

శ్రీరామదాసుగారు భక్తికవులు. వారి కవిత్వం భక్తికవిత్వం భక్తికి కవిత్వానికి ఉన్న సంబంధం కవిగాడు ఇట్లా చెప్పారు "శివజటా జాలమునుండి గంగ పొంగులు వారినట్లు భక్తుని హృదయము నుండి భగవద్రూప గుణతత్త్వ దర్శనావిలావగా నెగసివచ్చు దివ్యమధుర భావావేశము భక్తి నారాయణపాద పద్మములనుండి గంగ జనించి ప్రవించునట్లు సగుణ నిర్గుణ రూప భగవధ్యాన సమాధిమండి భావము, భావరూపముగా ఛందోమయముగా ప్రవహించును" వారు మన దుఃఖాతీతమైన అధ్యాత్మిక జీవనం సాగిస్తున్నారు ఇందలి పద్యాల్లో ఈ అధ్యాత్మిక అన్వేషణ, మానవజీ

చందాదారులకు మనవి

విజయవాడలో

ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, కలువబాల, బాలసంజని, భారతి పత్రికలకు మీరు చందా కట్టదలచుకున్నారా?

లేక

చందాదారులైనవారిలో ఎవరికైనా సక్రమంగా కాపీలు అందడంలేదా! అయితే దయచేసి ఈ క్రిందివారిని ఫోన్‌ద్వారాగాని, స్వయంగా గాని, పోస్టుద్వారాగాని సంప్రదించ మనవి.

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రపత్రిక
గాంధినగరం, విజయవాడ-3.
ఫోన్: 61247 అండ్ 61248

న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఎల్వాటియుద్ధం జ్ఞాపకార్థం జరుగుతున్న శ్రీ పేర్ నాజర్ బృందం

పురపాలకసంఘ కార్యాలయము, కడప

షార్టు టెండరు నోటీసు

ఆర్ ఓ. సి. నెం 5093-C001-86. తేది: 11-4-1986

కడప పురపాలక సంఘపు పరిహద్దులలో గల క్రింది పనులు చేయుటకు పురపాలక సంఘములో నమోదు కాబడిన కాంట్రాక్టర్ల వద్దనుండి సీలుచేసిన టెండర్లు తేది 22-4-1986 సాయంత్రము 4-00 గంటల వరకు మునిసిపల్ కమీషనరు వారిచే అధికారము పొందిన వారిచే గాని తీసికొనబడి అదే దినము సాయంత్రము 4-30 గంటలకు హాజరుగా మండిన లేక వారిచే అధికారముపొందిన వారిఎదుట టెండర్లు తెరువబడును టెండరు పెడ్యూళ్ళు పొందగోరు వారు సదరు పెడ్యూళ్ళు ఖరీదు మునిసిపల్ ట్రెజరీయందు తేది 21-4-1986లోగా చెల్లించి పెడ్యూళ్ళు పొందవచ్చును. టెండరు వేయు వారు టెండరు డిపాజిట్టును మునిసిపల్ ఖజానాలో తేది 21-4-1986లోగా చెల్లించి చలానాలు జతపరచి టెండర్లు వేయవలెను. చలానా జతపరచని టెండర్లు గమనింపబడవు

యింగ్లీషు టెండరు నోటీసు జతపరచిన షరతుల మేరకు టెండర్లు వేయవలయును. నియమిత కాలములో రాని టెండర్లు నిరాకరింపబడును టెండరు డిపాజిట్టు చెల్లించి టెండర్లు వేయని ఎడల సదరు డిపాజిట్టు మండి 1% మినహాయించి మిగత మొత్తమును వాపసు చేయబడును టెండర్లు స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు కౌన్సిలు వారికి గాని మనియు కాంట్రాక్టు కమిటీ వారికి గాని అధికారము గలదు

వ.నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	టెండరు పెడ్యూలు ధరావత్తు	పనిచేయ ఖరీదు	పనిన కాలపరిమితి
1.	160 యం యం సైల హెచ్. డి. పి. లైమ పెన్నాతు నది బోడవాపుల మండి తీసి పీటినరవరాసు అభివృద్ధి చేయుటకు దానిని హెడ్ వాటరువర్క్సు పాత యిన్‌ఫిల్ట్రేషన్ నెం. 3 వరకు మరలా తీయుటకు.	14.500	363	10	15 రోజులు

(సం) సిహెచ్. సత్యనారాయణసింగ్,
కమీషనరు

పాండిచేరి ప్రభుత్వము.

పబ్లిక్ వర్క్సు శాఖ, పాండిచేరి.

No. 36/PW/DB3/DY/YNM 115/86 dt 10-4-86.

కొటేషన్ నోటీసు

"వార్షిక అవసరాలకు బ్లీచింగ్ పౌడరుమరియు పటిక"ను (1-4-86 నుండి 30-4-87 వరకు ఒక సంవత్సరమునకు సరఫరా చేయుటకు వుత్పత్తిదార్లనుండి లేదా వారి గుర్తింపబడిన డీలర్లు/మరియు డి జి ఎస్ అండ్ డి వద్ద రిజిష్టరు కాబడిన సంస్థల నుండి సీలువేసిన కొటేషన్లను 28-4-86 సా. 3-30 గంటలవరకు ఈ దిగువ సంతకపు దారునిచే కోరబడుచున్నవి.

వ.నెం.	సామాగ్రి వివరము	పరిమాణము
1.	బ్లీచింగ్ పౌడరు (స్టేబుల్) స్పెసిఫికేషన్ నెం 18-1065/1971 (1st revision) గ్రేడు 2(Re-affirmed) 1978 కు అనుగుణంగా వుండవలెను	6 మె ట మనూరు
2.	అల్యూమినా ఫెర్రిక్ (ఆలం) (పటిక)	40 మె. ట. (మనూరు)

షరతులు - నిబంధనలు

1. కోటేషను వుంచబడిన కవరు పైన "బ్లీచింగ్‌పౌడరు మరియు అల్యూమినా ఫెర్రిక్ (ఆలం) సరఫరా నిమిత్తం అని స్పష్టంగా వ్రాయవలెను. అధికారైజుడు డీలర్‌షిప్ / స్టాకిస్టుగా వుత్పత్తిదారుల నుంచి పొందిన వుత్తర్వులకు తగు రుజువులు కొటేషన్లతోపాటు జత పర్చవలెను. లేనియెడల కొటేషన్లు పరిశీలింపబడవు.
2. కొటేషను పంపువారు రు 2500/-లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ 3, పి. డబ్ల్యు డి. పాండిచేరి వారిపేర్న పాండిచేరిలో చెల్లింపబడునట్లు డిమాండు డ్రాఫ్టును జతపర్చవలెను. ధరావతునిమిత్తం సదరు డ్రాఫ్టు జతపర్చని కొటేషన్లు నిరాకరింపబడును.

కొటేషన్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 3- పి డబ్ల్యు డి పాండిచేరి వారి ఆఫీసు చేంబరులో సా 4 గంటలకు తెరువబడును.

కొటేషను రెండు రోజులు చెల్లుబాటులో వుంచబడును.

కోట్‌చేసే రేటుతో అన్ని పన్నులు యానం పి డబ్ల్యు డి. స్టోర్స్‌కు సరఫరా చేయుటకు అగు రవాణాబాధ్యతలను కలుపుకొని తెలియపర్చవలెను

సామగ్రిని యానం పి డబ్ల్యు డి స్టోర్సు వద్దకు మంచి స్థితిలో అందజేయుటకు యోగ్యంగా సరఫరా చేయవలెను.

కారణము చూపకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను తిరస్కరించే హక్కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి డబ్ల్యు. డి. 3, పాండిచేరి వారిచే రిజర్వు చేసుకోబడినది

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-3,
పి డబ్ల్యు డి, పాండిచేరి.

సం/2262/SE(T)/Advt/85-86.

మద్రాసు మార్కెట్:

శనగ నూనె ధర నిలకడ

మద్రాసు ఏప్రిల్ 14 దక్షిణ అర్కాటు, ఉత్తర అర్కాటు మార్కెట్‌లకు వేరుశనక్కాయ రాక మెరుగయింది అంతకుముందు వారంలో ముగింపు పరిస్థితితో పోల్చి చూస్తే మెరుగుగా ఉంది. గతవారం ప్రారంభంలో దాదాపు 2400 టన్నుల సరకువచ్చింది. మంగళవారం సరకు రాకడం బాగా తగ్గి 1200-1400 టన్నులకు పడింది. బుధవారం 1600 టన్నులకు పెరిగింది. శుక్రవారం వరకు అదే స్థాయిలో సాగాయి

అంతకుముందు వారంలో ధర రు. 490 ఉండగా సోమవారం ధర రు 470-580గా ఉంది మంగళవారం ధర రు. 490 ప్రాంతంకు చేరింది బుధ-శుక్రవారంలో ధర రు 485గా ఉంది. ఇది 80 కె జి బస్తా ఖరీదు.

వేరుశనగ నూనెధర సోమవారం క్వింటాల్‌కు రు 1420గా ఉంది. అంతకుముందు వారంలో ముగింపుధరు రు 1430గా ఉంది. మంగళవారం వేరు శనగనూనె ధర ఏమీ తగ్గుదలను సూచించలేదు. శనగకాయ ఎక్కువగానే వచ్చింది, స్థానిక నూనె మార్కెట్ మందంగా ఉంది

కొనుగోలుదారుల రేటులకు విద్ధవతి అమ్మకందారులు ముందుకు రావటమన బేరసారాలు సాధ్యంకాలేదు.

వారం మధ్యలో నూనె ధర రు.1430గా ఉంది పన్నులు అదనం. ఈ స్థాయిలో ఒక టాంకర్ నూనెను బొంబాయికి ఎన్ ఎన్ టి క్రింద విక్రయించారు

శుక్రవారం నూనె వ్యాపారం బాగానే సాగినట్టుంది. క్వింటాల్‌ధర రు 1430గా ఉంది. శనివారం మధ్యాహ్నం రు1420 ప్రాంతంలో ఉంది

వారంలో వేరుశనగకు నూనెకు, కూడా గిరాకీ బాగానే ఉన్నట్లుంది నువ్వులనూనె నిలకడగా మొదలయింది క్వింటాల్ ధర రు 1450 పన్నులు అదనం. ఇది సోమవారంనిస్థితి మంగళవారం రు1480కి చేరింది, బుధవారం అదేవిధంగా ఉంది. శుక్రవారం రు 1500 కు చేరింది. శనివారం కూడా రు 1500 గానే ఉంది

కొబ్బరినూనె సోమవారం రు.341గా ప్రారంభమైంది, మంగళవారం 349కి చేరింది బుధవారం రు 365గా ఉంది. ఇది 15 కె. జి.ల డబ్బా ధర పన్ను సహా. శనివారం రు. 365 గా ఉంది.

ఆముదంధర సోమవారం రు 865 గాఉంది బుధవారం రు 870కి చేరింది. శుక్రవారం అదే స్థాయిలో ఉంది, శనివారం రు 875 గా ఉంది.

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఏప్రిల్ 14 : గత వారం మార్కెట్ ధరలు యీ విధంగా ఉన్నాయి :—

బియ్యం, నెల్లూరు	
(క్వింటాల్)-(పాత)	రూ. 460-470
కొత్త (క్వింటాల్)	రూ 350-355
ఆంధ్ర మసూరి (పాత) 100 కె. జి.	రూ. 460
ఆంధ్ర మసూరి (కొత్త) 100 కె జి.	రూ. 395
చిల్లర (కె. జి)	రూ. 460-520
ఉప్పుడు బియ్యం (క్వింటాల్)	
ఆంధ్ర మసూరి	రూ. 328-335
ఢిల్లీ	297-300
చిల్లరి కె జి	రూ 3 50-4 70
మరక ధాన్యాలు	
పప్పు క్వింటాల్	రూ. 223
జొన్న క్వింటాల్	రూ. 190
రాగి క్వింటాల్	రూ. 180-190
శనగలు (బిట్టి)	రూ. 480
రెడి	515-520
శనగపప్పు (బిట్టి)	రూ 550
రెడి	580-590
చిల్లరధర కిలో	రూ 6-20
టాని (బిట్టిబ)	రూ 395
రెడి	440-450
కందులు క్వింటాల్ (బిట్టి)	రూ 340-440
రెడి	370-475
కందిపప్పు	రూ 515-680
చిల్లరధర	రూ 6 00-7.20
మినుము (బిట్టి)	రూ. 380-490
రెడి	400-500
మినపప్పు	రూ. 585-630
చిల్లరధర కిలో	రూ. 6-60-6-80
పెసలు (బిట్టి)	రూ 470
రెడి	510
పెసరపప్పు క్వింటాల్	రూ 620-665
చిల్లర కేజి	రూ 6-80-7-00
మిరప (రాంనాడ్) క్వింటాల్	800-950
(పాత)	—
(ప్యారి) (కొత్త)	1050-1200
గుంటూరు	రూ 750-800
చిల్లరధర (కె జి.)	రూ. 10-00
ధనియాలు : గుంటూరు క్వింటాల్.	రూ 1000
గుంతకల్లు	రూ 850-900
రాజస్థాన్ (గీన్)	రూ 950-1000
చిల్లరధర కిలో	రూ 12.00-13 00
వెల్లుల్లి క్వింటాల్ పెద్దవి	రూ 700
మధ్య	600
చిన్నవి	
చిల్లరధర కిలో	రూ 5 00-7.50
చింతపండు క్వింటాల్	
1985 ప్రత్యేకశ్రేష్ఠం	950-1000
మొదటిరకం	రూ 850-870
రెండవ రకం	800-820
మూడవ రకం	400-600
1986 (మొదటిరకం)	1000-1050
ప్రత్యేకరకం	900-950
రెండవ రకం	800-850
చిల్లరధర కె జి	రూ 8 00-11 00
బెల్లం క్వింటాల్	
(ప్రత్యేక శ్రేష్ఠం)	రూ 370-380
మొదటి రకం	రూ 340-350
రెండవ రకం	రూ 320-330
చిల్లరధర కె జి.	రూ 4 00-5 00
గోధుమ రంగు పంచదార క్వింటాల్	
మొదటి రకం	రూ. 340-350
రెండవ రకం	రూ 325-330
కుంకుళ్లు క్వింటాల్	
కొత్తవి	రూ. 1200-1300
చిల్లర	రూ 14 00
పసుపు	
పేలం	రూ. 1250
ఈరోడ్	రూ 1050
చిల్లరధరకె జి	రూ 17 00-19.00

ఏలూరు తూర్పు వీధిలో ఉన్న గంగానమ్మ గుడి, మహాలక్ష్మి గుడి

ఏలూరులో మరో భారీ జాతర

ఏలూరు, ఏప్రియల్ 14 : ఇక్కడ తూర్పువీధిలో వేంచేసియున్న గంగానమ్మ మహాలక్ష్మమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాలు ఈ నెల 19. 20. 21 తేదీలలో వైభవంగా జరుగనున్నవి. గత నెల 29. 30. 31 తేదీలలో పడమర వీధి అమ్మవార్ల జాతర జరిగింది.

ఇప్పుడు తూర్పువీధి అమ్మవార్ల జాతర అత్యంత వైభవంగా జరపడానికి భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు.

19 న కొర్లపాటి ఊరేగింపు, 20న అమ్మవార్లకు పూర్ణకుంభం పోయుట, 21న పురవీధులలో ఊరేగింపు జరుపుట ఈ ఊరేగింపు మోతేవారి పాత మేడ, కోతెవు వీధి మార్కండేయ స్వామిగుడి. పోణంగిరోడ్డు, శనగపప్పు బజారు, పెదపోస్టాఫీసు గడియార స్థంభం, పెదబజారు, పెద్దపంతెన, మీదుగా వవర్‌పేట అమ్మవార్ని కలుపుకొని, ఎన్నెండు పంపుల సెంటరు, చింతలపూడి రోడ్డు, ఆదివారపుపేట అమ్మవార్లను కలుపుకొని, గన్‌బజారు, లక్ష్మీవారపు పేట, అమ్మవార్లను కలుపుకుని పెద్ద మైదానం మీదుగా, తూర్పులాకులవద్ద క్రిష్ణా, గోదావరి సంగమంలో దేవతలను నిమజ్జనం చేస్తారు

సుమారు ఎరిమైట్లు సాగే ఈ వూరేగింపులో కాసిపద నృత్యాలైన గరగలు, బుట్టబొమ్మలు, భేరీలు, పులివేషాలు, కోయదాన్సులు, కోలాటం, ఇతర వాయిద్యాలు, విచిత్రవేషాలు, దేవతలప్రతిలు, దప్పులు వగయిరా విశేషాలు వుంటాయి.

సమాజ కల్యాణం కోసం జరుగుతున్న ఈ జాతరలో ప్రజలు విశేషంగా పాల్గొనవలసిందిగా, జాతర కమిటీ పెద్దలు శ్రీయుతులు జిల్లెళ్ళమూడి నరసింహారావు, ఎంకినేని నరసింహారావు, ఎంకినేని అంజనేయులు, ఎంకినేని వెంకటసుబ్బారావు, ముక్కుమూరి కిష్టమూర్తి ప్రభృతులు విజ్ఞప్తి చేశారు (వి)

బియ్యం ఉత్పత్తి పెరుగుదల

హైదరాబాదు, ఏప్రిల్ 14 : ఈ సంవత్సరం 1985-86లో అరిప్ బియ్యం ఉత్పత్తి 55 లక్షల 36వేల టన్నులకు పెరిగింది గత సంవత్సరం 48లక్షల 58వేలు ఉత్పత్తి వచ్చింది. అంటే 14శాతం ఉత్పత్తి పెరిగినట్లయింది

పంట కోసిన తదనంతర అనుభవజ్ఞులు వేసిన ప్రాథమిక అంచనాల మేరకు సైనిదంగా ఉత్పత్తి అంకెలు లభించినట్లు అధికారులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

సాగుచేసే ప్రాంతం పంట దిగుబడి పెరిగినందున మొత్తం ఉత్పత్తి కూడ ఈ సంవత్సరంలో పెరిగింది. ప్రస్తుత సంవత్సరంలో అరిప్ సీజనుక్రింద 26 లక్షల 79 వేల హెక్టార్లలో వరి పంట వేశారు. గతసంవత్సరం 25 లక్షల 37 వేల హెక్టార్లలో వరి పండించారు. అడ కాతం అధికంగా వరి పంటను వేశారు.

ఏలూరు తూర్పు వీధి మహాలక్ష్మి విగ్రహం కమూలవిరాట్

ప్రమాదకరమైన రాజీవ్ విధానాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 14 శ్రీ రాజీవ్ గాంధీ అనుసరిస్తున్న క్రొత్త సాంకేతిక విజ్ఞానపు విధానాలు చాలా ప్రమాదకరమైనవని ఎ. ఐ. టి. యు సి రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ కె ఎల్ మహేంద్ర హెచ్చరించారు ఈ విధానాలవల్ల కార్మికులు ఉపాధికోల్పోయి, నిరుద్యోగ సమస్య పెరిగి దేశంలో రక్తపాతం తప్పని పరిస్థితి లేర్పడగలవని ఆందోళనను వ్యక్తంచేశారు

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పంచాయితీ వర్కర్స్ ఫెడరేషన్ 4వ మహాసభలను శనివారం ఉదయం ప్రారంభిస్తూ దేశం ప్రయోజనాలు మారితే లాభంలేదని వ్యవస్థ మారాలని పేర్కొన్నారు

దేశ ఆర్థికవ్యవస్థ ప్రభుత్వంచేతిలో లేదని మనం అమ్ముకొనే వస్తువుల ధరలను గుత్త పెట్టుబడిదారులే నిర్ణయిస్తున్నారని విమర్శించారు దేశంలో పెరుగుతున్న విదేశీ కంపెనీల ప్రాబల్యాన్ని వివరిస్తూ నిత్యం మనం వాడే సిగరెట్టు, బ్రాందీ, అగ్గిపెట్టె, కూల్ డ్రింక్స్ అన్నీ విదేశీ కంపెనీలేనని అన్నారు.

దేశంలో ఉత్పత్తి, పనులు పెరుగుతున్నా పేదరికం తగ్గలేదని, కష్టజీవుల పరిస్థితులలో మార్పులేదని వివరించారు ప్రజాసేవకే రాజకీయాలలో దిగానని అంటున్న శ్రీ వీన్ టి రామారావు పరిపాలనలో సహితం జరిగిన పేలులేదని తెలిపారు

ఉద్యమాలు లేక కార్మికులసమస్యలు పరిష్కరింపలేదని శ్రీ మహేంద్ర స్పష్టంచేశారు. కార్మికులు మత, కుల, ప్రాంతీయ తత్వాలకు లోనుకాకుండా భారతదేశ ఐక్యత కాపాడుకొంటూ వర్గ సమైక్యతతో ఉద్యమించాలని పిలుపిచ్చారు

అభ్యుదయసంఘ అధ్యక్షులు, గుంటూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ గొలుసు కొండలరావు తొలుత స్వాగతంపలుకుతూ మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలని కోరారు.

ప్రారంభంలో శ్రీ ఉప్పలపు సుబ్బరామయ్య యూనియన్ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర మున్సిపల్ చైర్మన్ల ఛాంబర్ అధ్యక్షులు శ్రీ పేర్ని కృష్ణమూర్తి, ఎ ఐ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కె సత్యనారాయణ, సి పి ఐ (ఎం ఎల్) నాయకులు శ్రీ ఎం. నారాయణస్వామి, ఎ.ఐ.సి సి రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె నాగయ్య తదితరులు ప్రసంగించారు

గత 10సంవత్సరాలుగా యూనియన్ కార్యకలాపాలు వివరించే నివేదికను ప్రధాన కార్యదర్శి శ్రీ వి కోటేశ్వరరావు మధ్యాహ్నం సమర్పించారు

శ్రీరామ నవమి పందిరిపై దాడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 14 బ్రాడీపేట 4వ లైనులో శ్రీరామనవమి ఉత్సవాలు జరుపుకుంటున్న పందిరిపై బుధవారం రాత్రి పోలీసులు దాడిచేసి తనను అరెస్టు చేశారని శ్రీ సీతారామ కల్యాణ పరిషత్ అధ్యక్షులు శ్రీ బి వి ఎల్ కాంతారావు ఆరోపించారు

రామాయణ కథాగానం జరుగుతుండగా ఎ ఎస్ పి వచ్చి ఆత్యంతరం చెప్పారని, తోక్యం చేసుకున్న తనపుదుర్భాషలాడారని ఆయన చెప్పాడు తదుపరి ఒక సబ్ ఇన్స్పెక్టరు వచ్చి మైక్‌ను స్వాధీనం చేసుకొని తనను అరెస్ట్ చేశారని తెలిపాడు

కాగా 11వ ప్రధానమంత్రి కార్యక్రమం దృష్ట్యా, పట్టణంలో వందలాది లారీలు వచ్చినందున రోడ్ బ్లాక్ చేయడానికి వారికి ఒక్కరోజుకు అనుమతిని రద్దుచేశామని ఎ ఎస్.పి శ్రీ జె.వి.రాముడు తెలిపారు వందలాది లారీలతో రోడ్లపై విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడగా ఎస్.పి తో కలసి వెళ్తున్న తాము ట్రాఫిక్‌కు ఆటంకం కల్గించడానికి అత్యంతరం తెలిపామని పేర్కొన్నారు

తెలుగుగంగ ప్రాజెక్టు: ప్రధాని శ్రద్ధకు హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 14 : తెలుగు గంగ, పోలవరం ప్రాజెక్టులకు లభ్యమయి వాడుకునే నదీ జలాల వివరాలను రాష్ట్రప్రభుత్వం అందజేస్తే, ఈ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయగలదని ప్రధానమంత్రి యిచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని తెలుగు దేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర డిమాండ్ చేశారు.

తెలుగుగంగ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వారసత్వ సర్దుబాటేనని ప్రధాన మంత్రి అంగీకరించినందుకు శ్రీ రాజీవ్ గాంధీకి శ్రీ ఉపేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టువిషయంలో మూడు రాష్ట్రాల అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ప్రధాని చెప్పారని, ఈ సమావేశం రాష్ట్రాల మధ్య ఏర్పడిన అడ్డంకులను తొలగించగలదన్న ఆశాభావాన్ని శ్రీ ఉపేంద్ర ఆదివారం పత్రికాప్రతినిధుల సమావేశంలో వ్యక్తపరిచారు

అయితే ప్రధానమంత్రి గుంటూరు బహిరంగసభలో మాట్లాడుతూ తెలుగు గంగ, పోలవరంప్రాజెక్టులపై సవివరణమైన ప్రతిపాదనలు దాఖలుచేయలేదని చెప్పడంపట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తపరిచారు.

గత ఏడాదిన్నరగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామారావు దాదాపు అడుపొడ్డు ప్రధానమంత్రిని కలుసుకొని రాష్ట్రానికి సంబంధించి కేంద్రంవద్ద అపరిష్కృతంగా ఉన్న ప్రాజెక్టులపై 8 వివిధ పత్రాలు సమర్పించారని తెలుగుదేశానికి చెందిన పార్లమెంటు సభ్యులుకూడా అనేక వ్యాఖ్యానాలు ప్రధానిని కలుసుకోవడమేగాక ముఖ్యంగా తెలుగుగంగపై లోక్‌సభ, రాజ్యసభలలో పేర్వేడిగా చర్చ జరిగిందని ఆయన చెప్పారు

ఈ ప్రాజెక్టుల విషయంలో ప్రధాని శ్రద్ధపట్టులను కనబరచడంలో బహుశా ఈనెల 11న ఇక్కడ జరిగిన సమావేశంలో పాల్గొన్నవుడే కావచ్చునని, అంతవరకు ఆయన అంధకారంలో ఉండి ఉండవచ్చునని శ్రీ ఉపేంద్ర విమర్శించారు ముందుగా ఏర్పాటుచేసిన కార్యక్రమాల ఒత్తిడివల్లనో, లేక వీటి పట్ల తక్కువ శ్రద్ధచూపడంవల్లనో లేదా ఆయా మంత్రిత్వశాఖలు ఆయనకు వాస్తవ సమాచారం అందివ్వడం కారణంగానో (ఆయనకు వీటి గూర్చి తెలియకపోయి ఉండవచ్చునని ఆయన అన్నారు. ఏమైనప్పటికీ రాష్ట్ర ప్రాజెక్టుల గూర్చి ముఖ్యమంత్రి పార్లమెంటు సభ్యులు ఇచ్చిన వివరాలపై ప్రధానమంత్రి మరింత శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.

ప్రజాజీవనంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పటంలో కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డేపై ప్రధాన మంత్రి చేసిన వ్యాఖ్య దురదృష్టకరమని శ్రీ ఉపేంద్ర వ్యాఖ్యానించారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినప్పటికీ, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి కోసం ఓట్లు కొనుగోలు చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఇంతవరకు అటువంటి వారిపై ఆ పార్టీ అధ్యక్షుడు చర్య తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రధానమంత్రి ఇతర పార్టీలవారి నైతిక విలువల గూర్చి మాట్లాడేముందు తన ఇల్లు చక్కబెట్టుకోవడం మంచిదన్నారు.

రాజ్యసభ ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు డబ్బు తీసుకొన్న మీ పార్టీ శాసనసభ్యులపై ఏమి చర్య తీసుకొన్నారని ఒక విలేకరి ప్రశ్నించగా "అది దుష్ప్రచారమనుకుంటా" అని శ్రీ ఉపేంద్ర జవాబిచ్చారు

కాశ్మీర్ శాసనసభను రద్దుచేసి వెంటనే ఎన్నికలు జరపాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

యలమంచిలిలో అష్టావధానం

యలమంచిలి, ఏప్రిల్ 14 : అక్షయ ఉగాది సందర్భంగా యలమంచిలి పంచాయతీ సమితి కార్యాలయంలో ప్రెసిడెంట్ అధ్యక్షతలో అష్టావధాన కార్యక్రమం నిర్వహింపబడింది

ఈ సభకి ప్రెసిడెంట్ అధ్యక్షులు శ్రీ అడాళ్ళ వెంకటరావు అధ్యక్షత వహించగా పి డి.ఒ శ్రీ కె వి రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అష్టావధాని శ్రీపతి వేణాగోపాలశర్మ ఈ ప్రక్రియ అన్య భాషల్లో లేదని, ప్రాచీన కాలం నుండి తెలుగు భాషలో మాత్రమే అష్టావధాన, శతావధాన కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పృచ్ఛకులుగా శ్రీయుతులు శిష్ట్లా బుచ్చిశాస్త్రి, దొంకాడ ఆనందరావు, పొత్తూరి రాధాకృష్ణమూర్తి, ద్విభాష్యం వెంకటేశ్వరరావు పొన్నాడ కుమార్, గుత్తుర్తి సోమేశ్వరరావు, డి. వి రామకృష్ణశాస్త్రి పాల్గొన్నారు.

అవధానిని నూతన వస్త్రములతో పి. డి.ఒ ఉచిత రీతిని సత్కరించారు. (క)

కవిసమ్మేళనం

యలమంచిలి, ఏప్రిల్ 14 : స్థానిక ప్రెసిడెంట్ అధ్వర్యంలో అక్షయ ఉగాది సందర్భంగా సమితి కార్యాలయంలో శ్రీ అడాళ్ళ వెంకటరావు అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహింపబడింది.

ఆ సభకి పి.డి.ఒ. శ్రీ కె వి. రమణ ముఖ్య అతిథిగా విచ్చేశారు.

సభలో శ్రీయుతులు పిలాన్నా అప్పారావు, పొత్తూరి రాధాకృష్ణమూర్తి, ద్విభాష్యం వెంకటేశ్వరరావు, తమ్మిశెట్టి రామారావు, దొంకాడ ఆనందరావు, కోరిమిల్లి సుబ్బారావు, టి.ఎస్. ఆనంద్, పొన్నాడ కుమార్, తిశెట్టి రామకృష్ణ, పైడి పి. ప్రసాద్, ఎస్. శాస్త్రి, వద్ది పర్తి సూర్యనారాయణ కవితా గానం చేశారు.

ఈ సభకి తొలుత శ్రీ కడలి రామచంద్రరావు స్వాగతం పలికారు. అవతరం శ్రీ తమ్మిశెట్టి రామారావు వందన సమర్పణ చేశారు. (క)

పత్రికా ఉద్యోగుల భయ సందేహాలు

కలకత్తా, ఏప్రిల్ 14 : పత్రికా రంగంలో విదేశీయుల రహితంగా ఆటోమిషన్ ప్రవేశ పెట్టబడినందున ఈ రంగంలో మొత్తం పనిచేసే 1.5 లక్షల ఉద్యోగుల్లో సగంమంది తొలగింపబడతారని అఖిలభారత వార్తాపత్రికల ఉద్యోగుల సమాఖ్య రజతోత్సవ సమ్మేళనం సందర్భంగా ఒక తీర్మానంలో భయాందోళనలు వ్యక్తంచేసింది.

ఇక్కడ ముగిసిన ఈ మూడు రోజుల ఉత్సవంలో పాల్గొనేయులకు కార్యాచరిక పద్ధతి ఇవ్వడంలో జరుగుతున్న జాప్యంపట్ల ఆందోళన వ్యక్తం చేయబడింది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 : నేడు బంగ్లా రైల్వే దళాలు భారత సరిహద్దులోని మహారిపార్ ప్రదేశంలో భారత కార్మికులపై ఆటోమాటిక్ తుపాకులతో కాల్పులు జరిపినందున అత్యవసర్జనిర్మాణం పని ఈ మధ్యాహ్నం ఆగిపోయిందని ఇక్కడికి వార్తలందాయి.

బియ్యం ఉత్పత్తి పెరుగుదల

హైదరాబాదు, ఏప్రిల్ 14 : ఈ సంవత్సరం 1985-86లో అరిప్ బియ్యం ఉత్పత్తి 55 లక్షల 36వేల టన్నులకు పెరిగింది గత సంవత్సరం 48లక్షల 58వేలు ఉత్పత్తి వచ్చింది. అంటే 14శాతం ఉత్పత్తి పెరిగినట్లయింది

పంట కోసిన తదనంతర అనుభవజ్ఞులు వేసిన ప్రాథమిక అంచనాల మేరకు సైనిదంగా ఉత్పత్తి అంకెలు లభించినట్లు అధికారులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

సాగుచేసే ప్రాంతం పంట దిగుబడి పెరిగినందున మొత్తం ఉత్పత్తి కూడ ఈ సంవత్సరంలో పెరిగింది. ప్రస్తుత సంవత్సరంలో అరిప్ సీజనుక్రింద 26 లక్షల 79 వేల హెక్టార్లలో వరి పంట వేశారు. గతసంవత్సరం 25 లక్షల 37 వేల హెక్టార్లలో వరి పండించారు. అడకాతం అధికంగా వరి పంటను వేశారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, By S Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 3
Editor S. Radhakrishna
Phones
Business 61247, 61248
Editorial 75667

గుజరాత్‌లో తీవ్ర అనావృష్టి

బొంబాయి, ఏప్రిల్ 14 గుజరాత్‌లోని 16 జిల్లాలు తీవ్ర అనావృష్టికి గురయాయి అనావృష్టి ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలలో 10 లక్షల మంది పనిచేస్తున్నారు. రోజుకు 11 రూపాయల కూలి దావులు-చెరువులు త్రవ్వే కార్యక్రమంలో నిమగ్నులయి ఉన్నారు.

భూగర్భ జలవనరులు వట్టిపోతున్నాయి సంవత్సరాలుగా సరయిన వర్షం కురియడంలేదు. గత సంవత్సరం వర్షాలు అంతంత మాత్రంగా కూడా లేవు. అందువల్ల ఈ సంవత్సరం తీవ్ర దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్నవి

రాజకోట, జామ్‌నగర్ పట్టణాలు తీవ్ర అనావృష్టికి గురయాయి. మంచి నీరు సమస్యగా తయారయింది.

అనావృష్టి ప్రాంతాలలో పని పాటలు కల్పించడానికి ప్రభుత్వ పాలనా యంత్రాంగం వారు ముమ్మర వ్యూహం నడుపుతున్నారు. ఉపాధికల్పన, పశుసంపద సంరక్షణ మంచినీటి సౌకర్యం ఏర్పాటుకు కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నది.

అహమ్మదాబాద్, కచ్, రాజకోట, జామ్‌నగర్, సురేంద్రనగర్ జిల్లాలో బొంబాయి మంచి వెళ్ళిన పత్రికా విలేఖరులు గత వారం పర్యటించారు

సహాయక కమీషనర్ శ్రీ నిరెకోషి పత్రికా విలేఖరులకు సహాయ కార్యక్రమాలు వివరించారు.

రాష్ట్రంలో 6700 సహాయ కార్యక్రమాలకు సంబంధించిన పనులలో 10.7 లక్షల మంది పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంవల్ల గుజరాత్ రాష్ట్రి ఖజానాకు రోజుకు కోటి రూపాయలు ఖర్చుఅవుతున్నది.

సహాయ కార్యక్రమాల పనులలో పాల్గొనేకూలీల పిల్లలకు వీడకూడా నామమాత్రంగానే ఉంటున్నది. అనావృష్టివల్ల నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే ద్రవీభూతం కాకతప్పదు

కొన్ని చోట్ల స్త్రీలు మగవారిలో సరిసమానంగా పనిచేయడం కానవచ్చినది.

సహాయ కార్యక్రమాలు సాగుతున్న చోట్ల పరిశీలిస్తే కొన్ని అవకతవకలు చోటు చేసుకొంటున్నట్లు తెలుస్తున్నది

పనివాడు లేకుండానే ఉన్నట్లు బోగస్ ఖాతాలు చూపి నిధులు దుర్వినియోగం చేస్తున్నారని వినవస్తున్నది

మట్టిపని ప్రర్కుల కొలతలు తప్పుగా వేస్తూ ఎక్కువపని జరిగినట్లు కూడా చూపుతున్నారు. పని కేటాయింపులో హరిజనుల పట్ల వివక్షత పాటించడం జరిగిందని విన వస్తున్నది.

ఇదికాక ప్రజలు మంచినీటి కోసం దూరప్రాంతాలకు నడచివెళ్ళడం, పెండ్లిండ్లు పేరంటాలు వంటి శుభకార్యక్రమాలకు డబ్బు సమకూర్చు కోవడం సమస్యగా ఉంది

చాలమంది చిన్నతరహా, సన్నకారు రైతులు అనావృష్టి కారణంగా తమ పశువులను గోశాలకు తోలి, తాము సహాయ కార్యక్రమంలో కూలికి పని చేస్తున్నారు కొంతమంది ఈ అనావృష్టి పరిస్థితిని ఆసరాగా తీసుకొని కొత్త వృత్తిలో ఎక్కువ సంపాదిస్తున్నారు.

నీళ్ళు లాంగులు, లేవసత్తువలేని గ్రామీణులకు రు. 88 లక్షలు మని ఆర్డరుల ద్వారా సహాయంగా అందచేయడం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ అమరసింగ్ చౌదరి చెప్పారు. మే చివరకు ఈ ఖాతా క్రింద వ్యయం రెట్టింపుకావచ్చు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, శ్రీమతి సోనియాగాంధి ఈనెల 12న కర్నాటకలోని మల్లప్రభ ప్రాజెక్టు కెనాల్ వర్క్సు వద్ద శ్రామిక శక్తి విహారాన్ని సందర్శించిన దృశ్యం

సాహితీప్రియులకు వింత చేసిన అష్టావధానం

నెల్లూరు, ఏప్రిల్ 14 ఉగాది సందర్భమున కవి బ్రహ్మ తిక్కన సోమయాజి మహాభారత రచన సాగించిన "సింహపురిలో" (నెల్లూరులో) యీ నెల 10వ తేది స్థానిక కళాభారతి ఆధ్వర్యమున మహోద్దండ పండితులు డా॥ సి.వి. సుబ్బన్నగారిచే అష్టావధాన కార్యక్రమం నిర్వహింపబడింది

ఈ అవధాన కార్యక్రమానికి మద్రాసు యూనివర్సిటీ తెలుగు శాఖ ప్రొఫెసర్ శ్రీ వి. రామచంద్ర అధ్యక్షత వహించారు.

జిల్లా కోర్టు రిజిస్ట్రారు శ్రీ ఎస్.ఎన్. శర్మ మాట్లాడుతూ క్రోధనతో క్రోధం-అశుభాలు పోయినవని, క్షయ సంవత్సరం పేరుకు తగినట్లుగాక అక్షయమై దేశము సుభిక్షమై ప్రజలు సుఖశాంతులతో మనుగడ సాగింతురని ప్రస్తుతించాడు.

శ్రీయుతులు డా॥ వి. సుబ్బరాయుడు (దత్తవది) స్వయంపాకుల వెంకటరమణ శర్మ, (నిషేధాక్షరి) యస్ మాల కొండయ్య పంతులు, (సమస్యాపూరణ) వీరరెడ్డి ఉమామహేశ్వరరెడ్డి (అప్రస్తుతం) జక్కా వెంకటేశ్వర్లు, (అశువు) కె నారసింహారెడ్డి, (వర్ణన) జి. సుబ్రహ్మణ్యం, (పస్తావిరి) యస్. కృష్ణగోపాల్ (గంటానాదం).

వీరు పృచ్ఛకులుగా వ్యవహరించారు. సాహిత్య శారదాదేవి దివినుండి భువికి దిగివచ్చింది, అందులో కవిబ్రహ్మ జన్మించిన స్థలానికి రసజ్ఞులైన పుర ప్రముఖులు పలువురు కవితా రస వారధిలో మగ్న మానసులైనారు. అవధాన చక్రవర్తి శ్రీ సి. వి. సుబ్బన్న అవధానము సంస్కృత వర బందురమైనను, సమస్త కింపును కల్గించు యుండినది. యావదాంధ్ర దేశంలో శతావధాన అష్టావధాన అశు కవితా వాహినుల నింపి యశస్సంపత్తుల వెల్లివిరియ పిన కవి వరేణ్యులు. శ్రీ సి. వి. సుబ్బన్న వారి సమయస్ఫూర్తి ధారణాశక్తి, ఉపాసనా సహితదీయుక్తి, వందనీయము అభివందనీయము వారి "నిషేధాక్షరి" పట్టుకు చిక్కని శబ్దాసమలు-

ఈదుదరమౌల కంపా
క్ష్యేవధలయశృల్ స్వీపు ప్రవృద్ధివిరి
దెగెన్
పోడిమిచెడి నరకుదుర

క్షోదశారమెల్ల నేంకూలగ సాజిన్-
బాదదత్తపది నడిపించు తీడు
అనూహ్యము
బూజ, లూజ, పోజ-పీజ-వదాలతీ
వరూదిని ప్రవరాఖ్య సంభావణాంతము
బూజాందుర్వి పతింతునా నిగమముల్
భూదేవ పోపొమ్మనెన్
యీజాన్పమ్ములుపోవు పర్వసుఖముల్
లేదెందు అనందమే
పోజాన్నంబలెనస్థలంపకు మనన్
పూటోడిపై ప్రాతపీ-
పీజాటైన్ విజదాహువుల్ మెడకు
తర్వస్త్రాంత మాలింపవే-
సమస్యా పూరణమున వారు చూపు
బహుమాన ప్రజ్ఞ పండిత పామర
రసావనద పండాయనము
కోడిని మింగి పిల్లి అదిగో
దమనున్నది పీఠిలోనికిన్-
దాదంగేహముల్ వెడుకవచ్చి
కృపీవలుడా గ్రహించిమా
టాడివదెందు పోయెనకటా
వరణాయుధ కాకమివ్వదే
గూడును పీడివచ్చెనసకోవిదు డిట్లనె
ప్రేంజాపుతున్
వసంతబుతువు, చింతామణి, కల్పవృక్ష కామధేనువులపై వారు "అశువుగా" వర్ణనా వద్యప్రవంతుల ప్రవహింప చేశారు.

వృక్షకవత్వులు అసాధారణ మేధ సంపత్తి కలిగినవారు అంతరివి అవంద పరచడం అష్టావధానంలో నేంపిడిని సామచేసినట్లే కాని శ్రీ సి.వి. సుబ్బన్న శతావధానములోగాని అష్టావధానములోగాని అందరికి రసాస్వాదనాత్మతత కల్గించుటలో సిద్ధహస్తులు.

"శతావధానిగా తరచుని అవధాని శ్రీ సుబ్బన్నగారికి సన్మానమచేయబడింది. వృక్షకవత్వులనుగూడ సన్మానింపబడినారు.

కళాభారతి ప్రతినిధి కార్యనిర్వాహకులు రోటేరియన్ శ్రీ యం. శంకర ప్రసాద్ వందనసమర్పణ చేశారు. (వి)

కొత్తప్రసారసర్వీసుఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 : ఆకాశవాణి, దూరదర్శన్‌లకు భారత ప్రసార సర్వీసు పేరుతో కొత్త గ్రూపు "ఎ" సర్వీసును ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

సమాచార ప్రసారశాఖ 1985-86 వార్షిక నివేదికలో ఈ విషయం వెల్లడించింది.

కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణ అవసరాల కోసం ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ప్రత్యేక క్యాడర్లు, ఉపక్యాడర్లు వుంటాయి.

నివిధ అంశాలపై ప్రత్యేక నైపుణ్యం గలవారికి ఈ కొత్త సర్వీసు క్రింద మంచి అవకాశాలు లభిస్తాయి.

ఏడవ ప్రణాళికాంతానికి 80 శాతం భారత జనాభాకు దూరదర్శన్ కార్యక్రమాలు అందుబాటులోకి రాగలవు. ఈ లక్ష్యసాధనకు వీలుగా ప్రసారవ్యవస్థను విస్తరిస్తారు.

ఏడవ ప్రణాళికలో దూర దర్శన్‌కు 7 వేల కోట్ల రూపాయలు కేటాయించారు. కొత్త కార్యక్రమాల రూపకల్పన, దూరదర్శన్ కేంద్రాల ఆధునీకరణకు ఇందులో 60 శాతం డబ్బు ఖర్చుచేయాలని సంకల్పించారు.

అతి పెద్ద రాష్ట్రాల రాజధానులలో అన్ని హంగులుగల టి.వి. స్టూడియోలు నిర్మిస్తారు.

చిన్నరాష్ట్రాల రాజధానులలో టి. వి. కార్యక్రమాల రూపకల్పన పౌకర్యాలు కల్పిస్తారు. కేంద్రపాలిత ప్రాంతాలలో కూడా ఈ సౌకర్యాలు ఏర్పాటవుతాయి.

కొత్తపథకాలు పూర్తయి, పాతపథకాలు పక్రమంగా అమలు జరిగితే అన్ని రాష్ట్రాలు, దాదాపు అన్ని కేంద్రపాలిత ప్రాంతాలకు టి. వి. కార్యక్రమాలు రూపొందించే సౌకర్యాలు వుండగలవని సమాచార ప్రసారశాఖ తన నివేదికలో పేర్కొన్నది.

రాష్ట్ర రాజధానులలోనేగాక ఇతర ప్రధాన సాంస్కృతికకేంద్రాలలో కూడా టి. వి. స్టూడియో కేంద్రాలను నెలకొల్పుతారు.

ఏడవ ప్రణాళికలో సమాచార, ప్రసార శాఖకు కేటాయించిన మొత్తం 1471 51 కోట్లు. రూపాయలు. దూరదర్శన్‌కు 700 కోట్లు. ఆకాశవాణికి 700 కోట్లు. దలవ చిత్ర విభాగానికి 41.51కోట్లుసమాచార విభాగానికి 30 కోట్ల రూపాయలు కేటాయించారు

మైక్రోవేవ్, ఉపగ్రహ సంబంధాల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం సంకల్పించింది.

ఏడవ ప్రణాళికాంతానికి 97 5 శాతం జనాభాకు ఆకాశవాణి కార్యక్రమాలు అందుబాటులో ఉంటాయి. మొత్తం 203 రేడియో స్టేషన్లు కార్యక్రమాలు ప్రసారం చేస్తాయి.

నాగసాధువుల రెండు వర్గాలసంఘర్షణనివారణ

హరిద్వార్, ఏప్రిల్ 14 : నాగసాధువులలోని ఇరువర్గాలవారికి మధ్య జరుగవలసిన పెద్ద సంఘర్షణను ఈవేళ పోలీస్‌వారు చేతులుతోడించి నిరోధించగలిగారు.

మహాకుంభ పర్వదినం సందర్భంగా పవిత్ర గంగానదిలో క్రుకలిడి పావన స్నానం ఆచరించినతర్వాత తమ శిబిరాలకు ఊరేగింపుగా తిరిగి వెడుతున్న నిరంజనాలపై జూనా అఖారాకు చెందిన నాగ సాధువులు కాళ్ళు దువ్వ సాగాడు,

నిరంజనీ ఊరేగింపు మందకొడిగా సాగగా, రెండు వర్గాలవారి మధ్యమ ఎడం బాగా తగ్గిపోవడంతో, యీ సంఘర్షణ జరిగిందని అన్నారు డ్యూటీలోవున్న మేజిస్ట్రేటు తెలియచేశారు.

ఆ సంఘటనలో ఎవ్వరూ గాయపడలేదు, ఊరేగింపులకి, స్నానానికి వేర్వేరు అఖారాలకు నిర్దిష్ట వేళలు, పూర్వం ఆదిశంకరాచార్యులవారు నాల్గు దిక్కులా నాలుగు మఠాలూ స్థాపించినప్పుడు నిర్దేశించిన పద్ధతిలోనే ఇవి జరిగినవి.

పుస్తకజ్ఞానంకాదుముఖ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 ఏడూ జంటలో వస్తున్న మార్పుల పట్ల జాగరూకత వహించి, మారిన పరిసరాల ప్రభావాలకు లోబడుగా జవాబు చెప్పే ప్రజ్ఞను కనబరచాలని ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ సివిల్ అధికారులను కోరారు.

శుక్రవారం రాత్రి సుమారు మూడు గంటలపాటు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీలో శ్రీ రాజీవ్ గడిపారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారని కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ దరజీ సిన్హా తెలిపారు.

ప్రజాసేవ చేయడానికి కావలసింది శేవలం పుస్తక పరిజ్ఞానమేకాదని ప్రజల జీవితాల గూర్చిన అవగాహన ఉండాలని ప్రధానమంత్రి చెప్పినట్లు శ్రీ సిన్హా పేర్కొన్నారు.

అడ్మినిస్ట్రేటివ్ కాలేజీలో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశం వార్తలను పేకరించటానికి పత్రికా విలేఖరులను అనుమతించలేదు శిక్షణ పొందుతున్న ట్రైనీలు, కొందరు అధికారులు మాత్రమే దీనికి హాజరైనారు. ఈ సమావేశాన్ని ఆలోచనలు రేకెత్తించే సమావేశంగా శ్రీ సిన్హా పేర్కొన్నారు

ఆధునిక సాంకేతిక పరికరాలను కంప్యూటర్లను ఎప్పుడు, ఎలా, ఎక్కడ ఉపయోగించాలో శిక్షణ పొందుతున్న సివిల్ అధికారులు తప్పనిసరిగా తెలుసుకోవలసిన అవసర మున్నదని ప్రధాని పేర్కొంటూ అత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఉద్బోధించారు

అనంతరం గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి రామారావు పరికొందరు అతిథులు ప్రధానమంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు, అయితే ప్రధాని సతీమణి శ్రీమతి సోనియాగాంధీ విందులో గానీ, సమావేశంలో గానీ పాల్గొనలేదు.

9 నెలల ఎమ్.బి,ఎ కోర్సు

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీలో కొమ్మిది నెలల ఎమ్. బి, ఎ కోర్సును ప్రారంభించే ఆలోచన ఉందని ప్రిన్సిపాల్ శ్రీధర శ్రీ సిన్హా తెలిపారు ఈ కోర్సులో మూడింట ఒక వంతు సిన్సుతిలో ఐ. ఎ. ఎస్. అధికారులు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలోని ఎగ్జిక్యూటివ్‌లు సుమారు 10, 12 సంవత్సరాల అనుభవం పొందే విధంగా వీరు కల్పిస్తామని ఆయన వివరించారు. కేంద్ర సహాయ మంత్రి శ్రీ ఎమ్. చిదంబరం కూడా ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ఎమ్. బి ఎ కోర్సును ప్రారంభించాలనే యోచనపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు

గూడూరు మున్సిపల్ చైర్మన్‌పై కౌన్సిలర్ల అసమ్మతి

గూడూరు, ఏప్రిల్ 14 . ఇక్కడి పురపాలకసంఘ వ్యవహారాలలోచైర్మన్ డా ఉదయకుమార్ వ్యవహరిస్తున్నతీరుపట్ల మున్సిపల్ కౌన్సిలర్లు తీవ్ర విరసన తెలియజేశారు

వివిధ పోస్టులకు అభ్యర్థుల ఎంపిక తీరును వారు విమర్శించారు

టి జె.పి.కి చెందిన కౌన్సిలర్లు శ్రీ నక్కా పెంచలయ్య. శ్రీ కె వెంకట సుబ్బయ్య సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తూ తెలుగుదేశంపార్టీ కౌన్సిలర్ల విభేధాలవల్ల, కౌన్సిల్‌లో వారి బలాన్ని బలహీన పరుస్తున్నారని అన్నారు

తుని చేర్మెన్‌పై రాజీనామాకై పత్తిడి

తుని, ఏప్రిల్ 14 ఈనెల 9వ జరుగవలసిన మునిసిపల్‌కౌన్సిల్ సమావేశం మరల నిరవధికంగా వాయిదా పడింది పరిపాలనా కార్యనిర్వహణకు అంతరాయాలు కలుగుతున్నాయి.

ఈ అనిశ్చిత పరిస్థితికి చైర్మన్ మాదవరావు ప్రవర్తనేకారణమని,రావున చైర్మన్ రాజీనామా చేయాలంటూ తెలుగు దేశం, వి. కె. పి. కాంగ్రెస్ కౌన్సిల్‌తో సహా 13మంది అర్జీని దాఖలుచేస్తూ వాకౌట్ చేశారు.

అందుపై చైర్మన్ తనకు కౌన్సిలర్ బంగారు చినముపీరికి పార్టీపరంగా రాజీనామా చేయమని చెబుతూ, కౌన్సిలర్లకు స్వంత వివరాలపై నున్నత్రద్ధ కౌన్సిల్‌పై లేదనియా వ్యాఖ్యానించారు. ఈ సమావేశానికి కౌన్సిలర్ చినముపిలి హాజరు కాకపోవడం ఒకవిశేషం.

వైస్-చైర్మన్ బొగ్గరపు రాజు మాట్లాడుతూ, వరోక్షముగాకుదిరిన రాజీనామా తమకు తెలియదని, ఈ సమావేశంలో తగుసంభాషణలు జరిపి కౌన్సిల్‌పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు

కౌన్సిలర్ ఆకోకబాబు జోక్యం చేసుకుంటూ, ఇప్పటివరకు సమావేశాలు జరుగకుండుటకు గల కారణాన్ని మినిట్స్ బుక్‌లో రికార్డుచేయాలని కోరారు. (క)

మంచినీటి పథకాల నత్తనడక

(1వ పేజీ తరువాయి)

రెడ్డి తన ఉపన్యాసంలో, కోట పంచాయతీసమితిలో"పెక్కుఅభివృద్ధి పథకాలు, వంశీమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నందులకు సమితి అధ్యక్షులుశ్రీవేణుగోపాలరెడ్డిని, జిల్లాకలెక్టరు శ్రీ జన్నల్ హుసేన్ గారిని ప్రత్యేకంగా అభినందించారు.

నెల్లూరు జిల్లాలో అంగనవాడి భవనాల నిర్మాణాన్ని గురించి ప్రస్తావిస్తూ రావూరు, కోట సమితుల ప్రాంతాలలో 70 అంగనవాడిల భవనాల నిర్మాణము చేపట్టబడిందన్నారు.

నెల్లూరు జిల్లాలో మంజూరు కాబడిన రక్షిత నీటి పథకాలు కొన్ని యింకనూ ప్రారంభింపబడ లేదనియు ప్రారంభింపబడిన పథకాలు నత్తనడకలోను కొనసాగుతున్నవనియు యిది చాలా విచారకరమైన విషయమనియు వెంటనే వాటిని పూర్తిచేయబడునట్లు చూడాలని పంచాయితీరాజ్ సూపరింటెండింగు ఇంజనీరును కోరారు.

తదుపరి పడ్డిపాళెంలోని విద్యుద్దీకరణ కార్యక్రమానికి రెవిన్యూమంత్రి ప్రారంభోత్సవం చేశారు. నవదీపారాధోత్సవం జరిగింది.

గూడూరు-నాయుడు సమితి ప్రాంతాలలోని 85 హరిజన - గిరిజన వాడల విద్యుద్దీకరణ మంజూరు అయింది అన్నారు

చెందోడు గ్రామంలో పంచాయతి సమితి ప్రాథమిక పాఠశాల అదనపు భవనమునకు పంచాయితీరాజ్ చెంబరు అధ్యక్షులు శ్రీ యన్. చంద్రశేఖరరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

వార్డుల్ నిధులుక్రింద 4 లక్షల రూపాయలు ఖర్చుకాగల రక్షిత నీటి పథకమునకు మంత్రి శ్రీనివాసులురెడ్డి శంకుస్థాపన కావించారు (వి)

గంగ ప్రశ్నపై ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 : ఆవరిష్కృతంగావున్న పోలవరం, తెలుగుగంగ ప్రాజెక్టులకు సంబంధించి ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం తన పలుకుబడిని ఉపయోగిస్తుందని, కాని ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి స్పష్టమైన, పథకాలేమ. మాదవలలోను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రావలసివున్నదని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ పేర్కొన్నారు

ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భముగా గుంటూరులో ప్రధాని ప్రసంగానికి సంబంధించి, విన్నిక్కడ విడుదలైన ఒక అధికార వివరణలో ఈ ప్రాజెక్టుల విషయాన్ని కేంద్రప్రభుత్వం పరిశీలించేందుకు వీలుగా సంబంధితరాష్ట్రాలు జరిపిన చర్చల ఆధారంగా కేంద్రం పలుకుబడి ఉపయోగించగలదని పేర్కొనబడింది.

ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అందుబాటులో వుండగలదని ప్రధాని అన్నారు.

కొన్ని వార్తాపత్రికలు గుంటూరులో ప్రధానిచేసిన ప్రసంగంపై వేరు విధంగా వార్తలు ఇవ్వటంతో ప్రధాన మంత్రి కార్యాలయం ఈ వివరణను జారీచేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 90వేల మందికి ఉపాధి కల్పిస్తూ కేంద్రం దాదాపు 4వేల కోట్లరూపాయలు వెచ్చించిందని శ్రీ గాంధీ తమ ప్రసంగంలో పేర్కొన్నారు

6వ ప్రణాళికలో ఉత్తరప్రదేశ్ కంటే 5 రెట్లు ఎక్కువ ఈ రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిందని ఆయన అన్నారు.

వైజాగ్‌లో రిఫైనరీ విస్తరణ, రామగుండంలో సూపర్ థర్మల్ కేంద్రం మెదక్‌లో అర్డినెన్సు ఫ్యాక్టరీ, హైదరాబాద్‌ను అంతర్జాతీయ విమానాశ్రయంగా గుర్తింపు, పూర్తికావచ్చిన బీబీనగర్-పడికూడి రైలు మార్గం వంటి భారీకేంద్ర ప్రాజెక్టులను గూర్చి ప్రధాని పేరుగా ప్రస్తావించారు

దాల్మియా సిమెంటు ప్రాజెక్టులు, కార్బర్ ఫర్టిలైజర్స్ కర్మాగారం, సుబుగూరు ఓపెన్ వ్యాగ్జ్ ప్రాజెక్టులపై త్వరలో నిర్ణయాలు చేయగలమని కూడా ప్రధాని తమ ప్రసంగంలో వివరించినట్లు ఆ ప్రకటన తెలియచేసింది.

బౌరాలా వద్ద పెద్ద రైలు ప్రమాద నివారణ

సికిందరాబాద్, ఏప్రిల్ 14 : రైలు పట్టాల ఫిష్ ప్లేట్లు తొలగించబడ్డాయని ముందుగా తెలుసుకున్నందువల్ల నిన్న ఇక్కడికి 50 కి.మీ. దూరాన గల బౌరాలా స్టేషన్ దగ్గరలో రైలుకు జరుగబోయే పెద్ద ప్రమాదాన్ని నివారించగలిగారు

పత్తెనపల్లి బస్టాండ్ సమీపంలోని రోడ్లు భవనాల అతిథి గృహంవద్ద చిరంజీవి ఫాన్స్ అసోసియేషన్‌వారు జరిపేంద్రం స్థాపించారు. ఈ కార్యక్రమాన్ని సంఘ అధ్యక్షులు శ్రీ వి. రాజేంద్రప్రసాద్, వారి బృందం నిర్వహిస్తున్నారు.

రాజోలు సాహితీ స్రవంతి కార్యవర్గం

రాజోలు, ఏప్రియల్ 14: ఇక్కడి సాహితీ స్రవంతి వారు ఉగాది నాడు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని కవి సమ్మేళనం జరిపించారు శ్రీ దిక్కిన సత్యనారాయణ గౌరవాధ్యక్షులు, డాక్టర్ శివలెంక ప్రకాశరావు అధ్యక్షులు, శ్రీయుతులు దంగేటి రామచంద్రరావు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాస అయ్యంగార్, శ్రీమతి వెంపరాల శారదా ఉపాధ్యక్షులు, శ్రీ మంత్రిప్రగడ వెంకట సుబ్బారావు కార్యదర్శి, శ్రీయుతులు వింజమూరి శేష పణికర్మ, కస్తూరి విశ్వేశ్వరరావు యెడబండి లక్ష్మయ్య సంయుక్త కార్యదర్శులు, శ్రీ మంత్రిప్రగడ వెంకటరామ చంద్రుడు కోశాధికారి,

శ్రీ శ్రీనివాస అయ్యంగార్ అధ్యక్షతన జరిగిన కవిసమ్మేళనంలో డాక్టర్ అల్లూరు రాజకుమారి, శ్రీమతి వాడ్రేవు రమాదేవి, శ్రీయుతులు గుబ్బల మాధవ మూర్తి, భావరాజు సుబ్బారావు, పక్కి అంక రామారావు, కస్తూరి విశ్వేశ్వరరావు, సత్యనారాయణ, టి. నాగేశ్వరరావు, గణేష్ తమ కవితలను వినిపించారు రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీ డి, రామచంద్రరావు కవులను సత్కరించారు, కార్యదర్శి శ్రీ సుబ్బారావు వందన సమర్పణ చేశారు. శ్రీ కాయితపు కృష్ణ బుర్రకథ దళంవారు శ్రీ అనిశెట్టి కృష్ణమూర్తి దర్శకత్వంలో శ్రీ గుబ్బల మాధవ మూర్తి రచించిన నర్తనశాల బుర్రకథ వినిపించారు. (క)

ఆచంటలో ప్రేలుడుపై మే 2న విచారణ

నరసాపురం, ఏప్రిలు 14: ఆచంట గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగ గత నెల 2 రాత్రి 11 గంటలకు జరిగిన ఊరేగింపులో ఇరువురి వ్యక్తుల మరణానికి, 7గురు వ్యక్తులు గాయపడటానికి దారితీసిన ప్రేలుడు ప్రమాదంపై వివరములు చెప్పగల్గినవారు, లేదా సమాచారము యివ్వదలచినవారు మే 2 ఉదయం 11 గంటలకు ఆచంట గ్రామ కచేరీ దావదివద్ద జరుగు మెజిస్టీరియల్ విచారణకు హాజరు కావలసిందని స్థానిక పబ్లికెక్టరు, సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ ఎన్.ఏ. సింగు తెలియజేశారు (క)

ప్రపంచ ఆరోగ్యదినం

అమలాపురం, ఏప్రిల్14 : ప్రపంచ ఆరోగ్యదిన ఉత్సవాలు రోటరీ క్లబ్, లైన్సు క్లబ్, ఐ ఎం ఎ, వారు, వైస్ మెన్ క్లబ్బువారు సంయుక్త ఆధ్వర్యాన రోటరీ కళ్యాణ మండపములో సభ జరిపారు సభకు లయన్స్ క్లబ్బు అధ్యక్షులు డా॥ పి. కృష్ణరాజు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా శ్రీ వి. వేణుగోపాల్ పాల్గొన్నారు.

డా॥ డి, రామచంద్రరావు ప్రసంగించారు

సభకు ముఖ్య అతిథిని లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీ పి యస్. లక్ష్మణమూర్తి పరిచయంచేశారు

ఐ ఎం.ఎ బ్రాంచి కార్యదర్శి డా॥ వి. నారాయణరాజు రోటరీక్లబ్ కార్యదర్శిశ్రీ కె. మల్లమరాజు, శ్రీడి, రామచంద్రరావు ప్రసంగించారు (క)

కళాప్రదర్శనలకు ఎంపికలు

నెల్లూరు, ఏప్రిలు 14 : 1986-87 సం॥ నెల్లూరు జిల్లాలో సమాచార పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడు కళా ప్రదర్శనలకు హరికథ-బుర్రకథ - పాటల కచ్చేరి - తోలుబొమ్మల ఆట, నాటికలు - సంగీత నాటికలు ప్రదర్శించు సమాజమును ఎంపికచేయబడుటకు దరఖాస్తులు కోరబడినవనియు,దరఖాస్తులు యీనెల 21వ తేదీ లోగా జిల్లా పౌర సంబంధాలశాఖ వారికి చేరునట్లు చూడాలనియు ఎంపిక చేయు తేదీని తెలియచేయబడునని జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి ఒక ప్రకటనలో తెలియచేయుచున్నారు. (వి)

రోడ్డు ప్రమాదంలో ఒకని మృతి

నెల్లూరు, ఏప్రిల్ 14 : నెల్లూరు జిల్లా కోట సమితిలో చేరిన చంద్రశేఖరపురం వద్ద యీ నెల 7వ తేదీ జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ టిప్పుసాహెబ్ అనే వ్యక్తి (38 సం) దుర్మరణం చెందాడనే ఉదంతం తెలియవచ్చింది

చంద్రశేఖరపురం వద్దరోడ్డుప్రక్కన నిలబడివుండిన శ్రీ షేక్ టిప్పుసాహెబ్‌పై వేగంగా వచ్చుచున్న ఒక లారీ దూసుకొనిపోగా అతను అక్కడికక్కడే మరణించటం జరిగింది. లారీ డ్రయివరు లారీని నిలుపకుండా పోయాడని తెలియవచ్చింది

కోట పోలీసువారు కేసు రిజిస్టరు చేసి దర్యాప్తుకొనసాగించుచున్నారు.(వి)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హైదరాబాద్ సర్కిల్

1986—ఖాతాదారుల సంవత్సరంలో
మనం మరింత చేరువవుదాం.

ఈ రోజు మా ఖాతాదారుల దినోత్సవం

మా ఖాతాదారులు మరియు మా సేవలు వినియోగించుకొంటున్న ప్రజలు హైద్రాబాద్‌లోని చీఫ్ జనరల్ మేనేజరును, హైద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం మరియు తిరుపతిలోని చీఫ్ రీజనల్ మేనేజర్లను మరియు ఆంధ్రప్రదేశ్‌లోని 697 బ్రాంచీల బ్రాంచ్ మేనేజర్లను ఆయా హెడ్ క్వార్టర్లలో మ 3 గంటల నుండి సా. 5 గంటల మధ్య కలుసుకోవల్సిందిగా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

(సం.) పి. జి. కకోర్కర్,
చీఫ్ జనరల్ మేనేజర్.

WANTED

A leading Newspaper group for all its puolications requires

'SALES PROMOTERS'

having abilities, experience, enthusiasm and willingness for extensive tours in the following Districts.

1 East Godavary 4 Prakasham
2 West Godavary 5 Nellore
3 Guntur 6. Krishna

Attractive remuneration with encouraging incentives shall be offered.

Applicant is required to send his Bio-data along with pass-port size photo within ten days to

Box No 69
Andhra Patrika
Vijayawada-3

చిత్రసమీక్ష

మంచి మనసులు

ఏంతో కాలంగా ఆశతో ఎదురు చూస్తున్నది, మనది అనుకున్నది మనది కాకపోవచ్చు, చేతికి అందకపోవచ్చు. చేతికి అందినది నోటిదాకా రాకనూ పోవచ్చు. ఇది తెలుసుకుంటే మానవుడి ఆరాటం కొంతయినా తగ్గి, మనశ్శాంతి పొందేవాడేమో ; దీని ఆధారంగా లావణ్య ఆర్ట్స్ వారు నిర్మించిన "మంచి మనసులు" చిత్రాన్ని ప్రేక్షకుల మనస్సుని హత్తుకునేలా చిత్రీకరించారు దర్శకుడు ఎ. మోహనగాంధి.

యువ రైతు రిద్ధ రాముడు, తనపై ఆశలు పెంచుకున్న అందమైన మరదలు జానకిని, ఎప్పటికయినా తన చెంతకి చేరేదేక్కిలనే భావంలో ఆటపట్టించేవాడు. జాన, ఆ ఆపే ఆమె అనందానికి అడ్డుపడి, అతడి బ్రతుకు అంధకారం చేసే నిమిత్తమిచింది. అది అతడి కథ-

అట పాట నేర్చుకుని, తల్లి తండ్రి ఆశలు అయి పెంచిన తండ్రి తెచ్చిన సంబంధానికి సంబరపడి పెళ్ళి చేసుకున్న మరో జానకి బ్రతుకు-మొదటి రాత్రి మాడకుండానే మోడుబారిపోయింది. తత్ఫలితంగా తండ్రి జాగుబోతు అవుతాడు అది ఆమె కథ ;

నిత్యం హుషారుగా ఉండే చిరుద్యోగి శంకరానికి పద్మం వంటి పద్మతో ఓ రూపాయిబిళ్ళ పరిచయం చేస్తుంది. రూపాయి చిన్నదయినా పరిచయం పెద్దదవుతుంది. ఈ విషయం తెలుసుకున్న పద్మ అన్న అబ్బాయి శంకరాన్ని చితక బాదినా వరే వ్యవహారం ముదిరి పెళ్ళి దాకా వెడుతుంది. అదీ వారి కథ ;

ఆశించనది అందక బ్రతుకు భారంగా ఉంటికి ఉపకారిగా కాలం గడుపుతున్న రాముడు, చేతికి చిక్కిన అదృష్టం చేజారిపోయి మోడులా బ్రతుకుతున్న జానకి ఆ ఇద్దరికథని సుఖాంతంచేస్తాడు. ఎలా మరి ఇద్దరి కథ ఏమవుతుందో పెళ్ళి చేసుకుంటారనుకుంటున్నారా కాదు మరి

కథని కథాగమనం, ఉత్సుకత కలిగిస్తే పన్నివేశాలతో, అందమయిన ప్రకృతిదృశ్యాలతో, పన్నెన్స్‌తో నిండిన మంచి మనసులు చిత్ర నిర్మాత శ్రీనివాస్.

జ్ఞాని కో ద్రవ్వు మారుస్తూ, డ్యూయెట్లు పాడుతూ, పైలాగులు వదుల్తూ పోజులు కొట్టే పాత్రలో నటించడం మరో వైగ వసేమో కాని, తద్విరుద్ధమైన పాత్రంలో రామచందర్. భానుప్రియలు జీవించారు. హీరో, హీరోయిన్‌లు అని పించుకున్నారు.

రజని, అశ్వని, కపిల్‌దేవ్‌లు కూడా చక్కని నటన ప్రదర్శించారు. సూర్యకాంతం, అన్నపూర్ణ, శ్రీలక్ష్మి, సూరన్ ప్రసాద్, సుత్తివేలు ఎలాగూ నీనియర్లు కదా!

అచ్చయ్య సైకిలు షాపు అప్పుడప్పుడూ నవ్విస్తూ ఉంటుంది.

ఆత్రేయ, అప్పలాచార్య వ్రాసిన పాటలు ఇళయరాజా సంగీతంలో వినసొంపుగా ఉన్నాయి. ముఖ్యంగా "ధమిడతములాగ, హేమశిఖరమవుగా...." పాట, దానికి భానుప్రియ నాట్యం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ.

జానంతి సమర్పించిన ఈ "మంచి మనసులు" విడుదల శ్రీ లక్ష్మీపిక్చర్స్.

—కామవరపు



తేలప్రోలు వేమన గ్రంథాలయం కొత్త భవనం

తేలప్రోలు వేమనగ్రంథాలయం నాడు నేడు

ఆంధ్రప్రదేశ్‌లోని అతి పురాతన మయిన గ్రంథాలయాలలో కృష్ణా జిల్లా తేలప్రోలులోని వేమన గ్రంథాలయం ఒకటి. 1933లో స్థాపించబడిన ఈ గ్రంథాలయం స్వర్ణోత్సవాలు ఈనెల 15న జరుగుతున్నాయి.

1933లో శ్రీయుతులు పాటిబండ శేషయ్య, చింతా సరసారెడ్డి, చింతా వెంకటరెడ్డి ప్రోత్సాహంతో శ్రీ గుంటక కోటిరెడ్డి గ్రంథాలయ భవనాన్ని నిర్మించియిచ్చారు. శ్రీ గుంటక పుల్లారెడ్డి, శ్రీ అడుమల్ల రామసుబ్బారెడ్డి ప్రభృతులు గ్రంథాలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారు. దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు, డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్, టంగుటూరి ప్రకాశం పంతులు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, రజనీసామీదత్, పుచ్చలపల్లి సుందరయ్య ప్రభృతి ప్రముఖులు ఎందరో ఈ గ్రంథాలయాన్ని సందర్శించి ఇక్కడి కృషిని అవలోకించారు. 300 గ్రంథాలతో ప్రారంభించబడిన గ్రంథాలయంలో నేడు 7 వేల గ్రంథాలు వున్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 1948 జూన్ 23న పోలీసులు గ్రామంపై దాడులు జరిపినప్పుడు వేమన గ్రంథాలయం విపరీతమయిన నష్టానికి గురిఅయింది. పోలీసులు అనాడు 350 గ్రంథాలను, భారతీసంపుటాలను, విజ్ఞాన సర్వస్వాలను ధ్వంసంచేశారు. భవనదాత శ్రీ కోటిరెడ్డిని చేతులుకట్టివేసి హింసించారు.

గ్రంథాలయ యాజమాన్యం 1938 నుంచి 1940 వరకు వయోజన పాఠశాలను నెలకొల్పి వయోజనులకు, ముఖ్యంగా పాలేరువని చేస్తున్నవారికి విద్యాబోధన చేసింది.

చుట్టుపట్ల గ్రామాలవారి అదరాన్ని కూడా చూరగొన్న గ్రంథాలయానికి కొత్త భవనాన్ని నిర్మించాలని నిర్వాహకులు నిర్ణయించారు. కృష్ణాజిల్లాపరిషత్ వారు 75 వేల రూపాయలు గ్రాంటు యిచ్చారు. మిగిలిన 125 వేల రూపాయలను గ్రామ ప్రజల నుంచి, ఇతర ప్రాంతాలలో వుంటున్న ఈ గ్రామం వారి నుంచి సేకరించి కొత్త భవనాన్ని నిర్మించారు. ఈ భవనానికి ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు కీ. శే. పుచ్చలపల్లి సుందరయ్య పేరు పెట్టారు.

శ్రీ గుంటక పుల్లారెడ్డి అధ్యక్షుడుగా ఏర్పడిన స్వర్ణోత్సవ సంఘం ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేసింది. స్వర్ణోత్సవాలకు ముఖ్యఅతిథిగా డాక్టరు అడుద్ర పాల్గొంటున్నారు. (వి)

క్రీడాకారులకు భీమా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 : క్రీడాకారులకు ప్రాణం పోయినా తీవ్ర అంగవైకల్యం ఏర్పడినా ఆదరవుగా ఉండడానికి భారత్ ఒలింపిక్ సంఘం వారు భీమా పద్ధతిని రూపొందించారు. సంఘ అధ్యక్షుడు శ్రీ వి.వి. శుక్లా ఈ విషయం ప్రకటించారు.

ఈ పథకం 500 మందికి వర్తిస్తుంది. జనరల్ ఇన్సూరెన్సు కంపెనీతోడ్పాటుతో ఈ పథకాన్ని రూపొందించాడు.

మరణించే సందర్భాలలోను తీవ్రమైన అంగవైకల్యం ఏర్పడితే లక్ష రూపాయలు క్రీడాకారునికి యిస్తారు.

ఇంగ్లండుచే 7 వికెట్లకు 263

సెంట్‌జాన్ ఆంటిగువా, ఏప్రిల్ 14: వెస్టిండీస్ - ఇంగ్లండు జట్టులమధ్య జరుగుతున్న క్రికెట్ టెస్టులో ఇంగ్లండు జట్టు మూడవ రోజు ఆటముగిసే వేళకు తన మొదటి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు నష్టానికి 263 పరుగులుచేసింది.

గూచ్-51, గ్లాస్-52, పరుగులు చేశారు. గవర్ 70 పరుగులుచేసి ఔట్ కాలేదు.

గార్నర్ 3 వికెట్లు నష్టపరచారు. మార్షల్-1, పాటర్సన్-1, హోల్డింగ్-1 హార్వర్-1 వికెట్లు నష్టపరచారు. (వి)

రోడ్డుప్రమాదాల్లో ఇద్దరు మృతి

(ఆంధ్రపత్రిక విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 14 : పొత్తూరు నాయుడుపేట వద్ద రోడ్డు మార్జిన్‌మీద నడుస్తున్న గాజుల చినకృష్ణయ్య (40) అనేవ్యక్తిని 11రాత్రి లారీ ఢీ కొనగా అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రక్కపడున్న పలో ముగ్గురు ప్రమాదంనుండి తప్పించుకున్నట్లు తాలూకా ఇన్‌చార్జీ సి.ఐ. శ్రీ ఎ. సుందరయ్య చెప్పారు.

లారీప్రయాణీకులలో బిలకలూరిపేట వెడుతోంది. రూరల్ ఎ. ఎస్.ఐ. శ్రీ డి. భూపతిరావు వర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

కాగా సాతులూరువద్దరోడ్డుదాటుతున్న కృష్ణారెడ్డి (20)అనేవ్యక్తి నర్సరావుపేటవైపు వెళ్తున్న ఆయిల్ టాంకరు ఢీకొనగా అతను అక్కడికక్కడే మృతిచెందాడు. టాంకరు డ్రయివరును పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

తంబలపల్లిలో ప్రత్తిబేళ్ళు దగ్ధం

వరంగల్, ఏప్రిల్ 14 : ఇక్కడికి సమీపంలోని నరసంపేట రోడ్డుపైవున్న తంబలపల్లి గ్రామంలోని ఒక ప్రయివేటు ఫ్యాక్టరీలో గతరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో అనేక ప్రత్తిబేళ్ళు దగ్ధమయ్యాయి.

అగ్నిప్రమాదానికి కారణం తెలియరాలేదని వరంగల్, హనుమకొండ, నరసంపేటల నుంచి వచ్చి అగ్నిమాపక దళాలు 12గంటలుపైగా శ్రమపడి మంటలను అదుపుచేసినట్లు ఫైర్‌ఆఫీసర్ శ్రీ ఎన్. మోహన్‌రావు తెలియజేశారు.

పితృ హంతకునికి యావజ్జీవ శిక్ష

ఏలూరు, ఏప్రిల్ 14 : ఆస్తి కోసం తన కన్నతండ్రిని తలనరికి దారుణంగా హత్య చేయటమేకాక, ఆ హత్య తెలిపే సాక్ష్యాధారాలు రూపుమాపడానికి ప్రయత్నించిన కొడుక్కు ఏలూరు జిల్లా అండ్ సెషన్సు జడ్జి శ్రీ ఎ. వెంకటరెడ్డి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్‌వారి కథనంప్రకారం, కంతేరు సత్యం అనువృద్ధుణ్ణి ఆస్తి పంచలేదన్న కోపంతో అతని కుమారుడు సుబ్బారావు తండ్రి తల నరికి ఆ తలను శేషగిరిరావు డొంకల్లో పడవేశాడు. (వి)

"ఈ సమాజం మారాలంటే...." ఒకే షెడ్యూలులో నిర్మాణం

విజయవాడ, ఏప్రిల్ 14: కులంఅనేది పూర్తిగా రూపుమానిపోవాలని, మనిషిని మనిషిగా గౌరవించాలని బాటిచెప్పడానికి తాము "ఈ సమాజం మారాలంటే" చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు వి. ఎమ్. బాబు మూవీస్ అధినేత శ్రీ బండారు మృత్యుంజయ బాబు తెలియజేశారు.

శ్రీ జి.వి. ప్రసాద్ అధ్యక్షతన హోటల్ అనువమలో జరిగిన సభలో శ్రీ బాబు మాట్లాడుతూ మే మొదటివారం నుంచి కృష్ణాజిల్లా శ్రీకాకుళంలోను, వరంగల్ పట్టణంలోను ఒకేషెడ్యూలులో చిత్రనిర్మాణం చేయదలిచామని చెప్పాడు. శ్రీయుతులు వి పాంబశివరావు, వి ఎడ్ జెస్సీ ప్రకాశరావు ప్రభృతులు కూడా మాట్లాడారు.

ఈ చిత్రానికి టి కె దుర్గారావు మాటలు, వి నారాయణరెడ్డి, సందగిరి, డాక్టర్ వి. జయానందరావు పాటలు వ్రాస్తున్నారు. వి. శంకర్ సంగీతాన్ని, నెల్సన్ ఎస్. గిరి ఫోటోగ్రఫీని సమకూడుస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం బాధ్యతలనుకూడా శ్రీ మృత్యుంజయ బాబు నిర్వహిస్తున్నారు.

(సి.ప్ర)

యు. ఎన్. ఐ. రజతోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 14 : యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా (యు. ఎన్. ఐ.) రజతోత్సవం ఇక్కడ ఆ సంస్థ కార్యాలయంలో శనివారం నిరాడంబరంగా జరిగింది.

ఉత్సవానికి వివిధ పత్రికల సంపాదకులు, వలువురు పాత్రికేయులు, సమాచార శాఖ అధికార్లు హాజరయ్యారు.

బ్యూరో ఇన్‌చార్జి శ్రీ వై. బాల మురళికృష్ణ స్వాగతం పలికారు.

NEW
FIRST TIME IN INDIA
SOLID STATE ELECTRONIC
SAVE 30% POWER
ANCHOR ®
The only Stabilizer in India with an output of 230 ± 3% V.
LIGHT DIMMERS & FAN REGULATORS
Whatever be the brand of your fans you need only Anchor Fan Regulator
VOLTAGE STABILIZER
Fully Automatic Ideal for Refrigerator, TV, Video, Air Conditioners etc.

ప్రజాహితం ధన సంయుతం
పదికోట్ల సేకరణకు విన్నపం
ముఖ్యమంత్రి 'ముకుళిత ప్రదానం'
(అదృష్ట లక్ష్మి స్వయంవరం)

ప్రథమ వరదక్షణ: ముఖ్యమంత్రిగారి కారు
ద్వితీయ వరదక్షణలు: రెండు మారుతీకార్లు
తృతీయవరదక్షణలు: మూడు ఎన్‌ఫీల్డ్ 350సిసి మోటారుసైకిళ్లు
ప్రత్యేక వరదక్షణలు: స్కూటర్లు, టీ.వీలు, రిఫ్రిజిరేటర్లు ఎన్నో... ఇంకెన్నో... మరెన్నో!
వివరాలు త్వరలో

ఈ పదికోట్ల రూపాయలు ఏ శాశ్వత ప్రజాహిత, సంక్షేమ కార్యక్రమానికి వినియోగించాలో విజ్ఞులు, ప్రాజ్ఞులు, మేధావులు, సంఘ సేవా పరాయణులు- వారి అభ్యుదయ భావ ప్రయుక్తమైన అభిప్రాయాన్ని శ్రీ వె. సైదులు, కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 2వ అంతస్తు, గగన్‌విహార్, ముకరంజాహి రోడ్డు, హైదరాబాద్ -500 001' కు ఈ నెల 30వ తేదీ లోపుగా తెలియజేయవిజ్ఞప్తి.

సర్వోత్తమ సూచనకు కలర్ టి.వి. సెట్ బహుమానము

—మీ మనిషి
(నందమూరి తారకరామారావు)
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ సమాచారం
- తెలుగు సమాచారం